RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



12 ఫిబ్రవరి 2025 బుధవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:216

# ప్రపంచంలో21వ శతాబ్దం భారత్‌దే..

## వనరులు, మేధో సంపత్తి, ఆర్థిక బలం, రాజకీయ స్థిరత్వం, ప్రపంచ సుస్థిరతపై భారత్‌కు నిబద్ధత ప్రధాని నరేంద్ర మోడీ



న్యూ ఢిల్లీ ఫిబ్రవరి 11 శిలాజేతర ఇంధన శక్తి ఉపయోగించడంతో భారత దేశం మూడు రెట్లు పెరిగిందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. వివరించారు. సౌర ఉత్పత్తిని సామర్థ్యాన్ని డబుల్ చేసి మూడో అతిపెద్ద సౌరశక్తిని ఉత్పత్తి చేసే దేశంగా భారత్ నిలిచిందని మెచ్చుకున్నారు. భారత్ ఇంధన వార్షికోత్సవాలు 2025ను ఫ్రాన్స్ పర్యటనలో ఉన్న పిఎం మోడీ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇండియా తన వృద్ధిని సాధించడంతో పాటు ప్రపంచ వృద్ధి రేటును నడిపిస్తోందని ప్రశంసించారు. ఇంధన రంగంలో భారత్ ప్రధాన పాత్ర పోషిస్తుందని ప్రశంసించారు.21వ శతాబ్దం భారత్‌దేనని ప్రపంచంలోని నిపుణులు చెబుతున్నారని,వనరులు, మేధో సంపత్తి, ఆర్థిక బలం, రాజకీయ స్థిరత్వం, ప్రపంచ సుస్థిరతపై భారత్‌కు నిబద్ధత ఉందని మోడీ స్పష్టం చేశారు. 2030 సంవత్సరం నాటికి జీరో కర్బన ఉద్గార లక్ష్యాన్ని పెట్టుకున్నామని, ప్రతి సంవత్సరం ఐదు మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామన్నారు. పారిస్ జి20 ఒప్పంద లక్ష్యాలను చేరుకున్న తొలి దేశం భారతేనని, రానున్న రెండు దశాబ్దాలు భారత దేశానికి అత్యంత కీలకమని ఆయన తెలియజేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాక్షన్ కమిటీ సమావేశానికి ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్, పిఎం మోడీ అధ్యక్షత వహిస్తున్నారు. ఫ్రాన్స్ పర్యటన అనంతరం మోడీ అమెరికాలో పర్యటించనున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో మోడీ సమావేశం కానున్నారు.

## ఢిల్లీ సీఎం ఎవరు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11 2029 ఎన్నికలే లక్ష్యంగా బీజేపీ అడుగులు వేస్తోందా? హస్తిన పీఠంపై రోజుకో వార్త వెలుగులోకి వస్తోందా? ప్రధాని విదేశీ పర్యటన ముగించుకుని వచ్చే వరకు రకరకాలుగా ప్రచారం కంటిన్యూ అవుతోందా? ముఖ్యమంత్రి పీఠం ఈసారి మహిళలకు దక్కనుందా? డిప్యూటీ సీఎం పదవి దళితులకు ఇవ్వనున్నారా? అవుననే సంకేతాలు కమలనాథుల నుంచి బలంగా వినిపిస్తున్నాయి.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించింది. 70 సీట్లకు గాను 48 సీట్లను దక్కించుకుంది. ఈ క్రమంలో కొత్త సీఎం ఎవరనేదానిపై రకరకాలుగా వార్తలు వస్తున్నాయి. మొదట కీలక నేతల పేర్లు వినిపించినా, మహిళను ముఖ్యమంత్రి చేయాలని కమలనాథులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. డిప్యూటీ సీఎం పదవిని బలహీన వర్గాలకు ఇవ్వనున్నట్లు ఓ వార్త హంగామా చేస్తోంది. ప్రధాని నరేంద్రమోడీ విదేశీ పర్యటన తర్వాత కొత్త ముఖ్యమంత్రి ఎవరనేది తేలనుంది.గెలిచిన 48 మంది ఎమ్మెల్యేల్లో నలుగురు మహిళా ఎమ్మెల్యేలు ఉన్నారు. వారిలో షాలిమార్ బాగ్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు రేఖా గుప్తా. ముఖ్యమంత్రి రేసులో ఆమె ముందు వరుసలో ఉన్నారు. దీనికితోడు ఆమె బిజెపి మహిళా విభాగానికి జాతీయ ఉపాధ్యక్షురాలు కూడా.గ్రేటర్ కైలాష్ నియోజకవర్గం గెలుపొందిన శిఖా రాయ్ బలమైన పోటీదారుగా ఉన్నారు. ఆమె ఆప్‌కు చెందిన సౌరభ్ భరద్వాజ్‌ను ఓడించారు. వజీర్‌పూర్ నియోజకవర్గం నుంచి విజయం సాధించిన ఎమ్మెల్యే పూనమ్ శర్మ, నజాఫ్‌గఢ్ నియోజకవర్గం నుంచి గెలుపొందిన నీలం పెహల్వాన్ ముఖ్యమంత్రుల రేసులో ఉన్నారు.ఇదిలావుండగా మాజీ కేంద్రమంత్రి స్మృతి ఇరానీ, దివంగత సుష్మాస్వరాజ్ కూతురు బన్సూరీ స్వరాజ్ ముఖ్యమంత్రి రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. బన్సూరీ న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలిచి లోక్ సభలో అడుగుపెట్టిన విషయం తెల్సిందే.వీరు మాత్రమే కాకుండా ఢిల్లీ మాజీ సీఎం మదన్ లాల్ ఖురానీ, సాహెబ్ సింగ్ వర్మ కుమారులు తమతమ నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. ఫలితాలు వెల్లడికాగానే వీరిద్దరు హోంమంత్రి అమిత్ షాను కలిశారు. వారి నుంచి ఎలాంటి సంకేతాలు వచ్చాయో తెలీదుగానీ సైలెంట్ అయిపోయారు. ఈ లెక్కన ఢిల్లీ ముఖ్యమంత్రి ఎవరో తెలియాలంటే మరో వారం రోజులు వెయిట్ చేయక తప్పదన్నమాట.

## రైతులకు గుడ్ న్యూస్ రైతు భరోసా నిధులు విడుదల

హైదరాబాద్ రైతులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది పంట పెట్టుబడి సాయం కింద అందించే రైతు భరోసా స్కీమ్ నిధులను విడుదల చేసింది. విడతల వారీగా రైతు భరోసా నిధులు విడుదల చేస్తోన్న ప్రభుత్వం..తాజాగా రెండు ఎకరాల వరకు భూమి ఉన్న రైతులకు 2025, ఫిబ్రవరి 10న 2 వేల 223 కోట్ల నిధులు రిలీజ్ చేసింది. తొలి విడతలో ఎకరం లోపు భూమి ఉన్న రైతులకు నిధులు విడుదల చేసిన సంగతి తెలిసిందే.రెండు దశల్లో కలిపి ఇప్పటి వరకు మొత్తం 34 లక్షల 75వేల 994 మంది రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు జమ అయ్యాయి. రైతు భరోసా నిధులు విడుదల కావడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రైతు భరోసా కింద రాష్ట్రంలోని ప్రతి రైతుకు ఎకరాకు 15 వేల పంట పెట్టుబడి సాయం అందిస్తామని కాంగ్రెస్ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా. 15 వేలు కాకుండా 12 వేల ఆర్థిక సహాయం చేస్తోంది. ఈ క్రమంలోనే వచ్చే సీజన్?కు సంబంధించిన నిధులను ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేస్తోంది

## శివరాత్రి ఏర్పాట్లపై మంత్రి కొండా సురేఖ సమీక్ష



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:రాష్ట్రవ్యాప్తంగా శివాలయాల్లో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అవసరమైన ఏర్పాట్లపై దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, ఈఓలతో సచివాలయంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సమీక్షా సమావేశనీ నిర్వహించారు.

భక్తుల తాకిడి ఎక్కువగా ఉండే వేములవాడ, కాళేశ్వరం, భద్రకాళి తదితర దేవస్థానాల్లో అవసరమైన ఏర్పాట్లపై అధికారులు మంత్రికి వివరించారు. గత ఏడాది శివరాత్రి నిర్వహణా అనుభవాల ఆధారంగా ఈ ఏడాది చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. ప్రధాననీగా క్యూ మేనేజ్ మెంట్, మంచి నీటి వసతి, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, వాహనాల పార్కింగ్, ఆరుబయట ప్రదేశాల్లో విద్యుద్దీపాల ఏర్పాటు, చలువ పందిళ్ల(తడకలతో) ఏర్పాటు, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాట్లు తదితర అంశాలపై అధికారుల నుండి మంత్రి సురేఖ వివరాలు సేకరించారు. మహాశివరాత్రి నేపథ్యనీలో శివాలయ క్షేత్రాలకి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారని జిల్లా యంత్రాంగం సహాయ సహకారాలతో భక్తులకు ఎటువంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా పోలీస్ శాఖ సమన్వయంతో ట్రాఫిక్ నియంత్రణకు తగు చర్యలు చేపట్టాలని చెప్పారు. ఆయా దేవాలయాలున్న పట్టణాల్లోని ప్రధాన కూడళ్లలో స్థానిక, ఆంగ్ల భాషల్లో సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షా సమావేశంలో దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్, అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి, వరంగల్ డిసి సంధ్యారాణి, ఆర్జేసీ రామకృష్ణ, హైదరాబాద్ డీసీ కృష్ణ ప్రసాద్, జిల్లా అసిస్టెంట్ కమిషర్లు, అన్ని ప్రముఖ శివాలయాల ఈవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన మందక్రిష్ణ



కార్వాన్ ప్రజాబలం ప్రతినిధి: షెడ్యూల్డు కులాల (ఎస్‌సీ) వర్గీకరణపై జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ సిఫారసులను శాసనసభ ఆమోదించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పీసీ) వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ కలిశారు.కమిషన్ చేసిన సిఫారసుల్లో క్రీమీలేయర్ ప్రతిపాదనను తిరస్కరించి, మిగతా వర్గీకరణ ప్రతిపాదనలను శాసనసభ ఇటీవల ఆమోదించిన విషయం తెలిసిందే. ఈ భేటీ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు , సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, మాదిగ ఉపకులాల ప్రతినిధులు ఉన్నారు.



## నాగపూర్ రోడ్డు ప్రమాదంపై రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి



మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ సమీపంలో (నాగపూర్ – ప్రయాగ్‌రాజ్ జాతీయ రహదారిపై) జరిగిన రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో హైదరాబాద్ నాచారం ప్రాంతానికి చెందిన వారు చనిపోయినట్లు సమాచారం అందటంతో వెంటనే అధికారులను అప్రమత్తం చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సాయం అందించేలా ఏర్పాట్లు చేయాలని, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## అవసరమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది

**రెప్పపాటు కూడా అంతరాయం ఏర్పడవద్దు**

**1912 నెంబర్ వినియోగదారులందరికీ చేరాలి**

**ఉత్తమ సేవలు అందించే సిబ్బందికి పురస్కారాలు**

**విద్యుత్ అధికారుల సమీక్ష సమావేశంలో**



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:రానున్న వేసవిలో డిమాండ్ మేరకు విద్యుత్తును అందుబాటులోకి తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఎస్పిడిసిఎల్ పరిధిలోని విద్యుత్ అధికారులతో వేసవిలో విద్యుత్ సరఫరా ప్రణాళిక పై సమీక్ష సమావేశం నిర్వహించారు. గత వేసవిలో వచ్చిన విద్యుత్ డిమాండ్, రానున్న వేసవిలో ఏ మేరకు విద్యుత్తు డిమాండ్ ఉంటుంది.. అందుకు తగిన విధంగా అధికారులు చేసుకున్న ప్రణాళికల వివరాలను డిప్యూటీ సీఎం సమీక్షించారు. క్షేత్రస్థాయిలో అవసరాల మేరకు అధికారులు కోరిన అన్ని వసతులు కల్పించిన నేపథ్యంలో రానున్న వేసవిలో క్షణం కూడా విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరా అనేది సున్నితమైన అంశం, నిత్యవసరం కూడా ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకొని నిరంతరం అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి అన్నారు. వేసవి ప్రణాళికపై అన్ని స్థాయిల్లో అధికారులు వెనువెంటనే సమావేశం నిర్వహించుకుని క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు ఏ రీతిలో సన్నద్ధంగా ఉన్నారు, వినియోగదారులకు సైతం అవగాహన కల్పించాలి అన్నారు. విద్యుత్ శాఖలో లైన్మెన్ మొదలు విద్యుత్ శాఖ మంత్రి వరకు ఒక కుటుంబంలో పనిచేయాలని,క్షేత్రస్థాయిలో ఏ సమస్య వచ్చినా వెంటనే పై అధికారికి ఫోన్ చేయాలని వారు స్పందించని పక్షంలో ఆపై అధికారికి అలా నాకు కూడా ఫోన్ చేయవచ్చని సిబ్బందికి డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. మీకు క్షేత్రస్థాయిలోకావలసిన వసతులు, సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాం, ఏదైనా అడగవచ్చని అధికారులకు డిప్యూటీ సీఎం తెలిపారు. హైదరాబాద్ నగరంలో ఎమర్జెన్సీ వాహనాల ద్వారా కొనసాగుతున్న విద్యుత్ సేవలు గ్రామీణ ప్రాంతాలకు సైతం విస్తరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అధికారులు కోరిన అన్ని అనుమతులు ఇచ్చాం, మార్చి మొదటి తేదీ నాటికి సబ్ స్టేషన్ల నిర్మాణం ఇతర పనులు పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. గత మూడు సంవత్సరాలుగా సబ్ స్టేషన్ లపై పెరుగుతున్న లోడ్ భారం వివరాలను డిప్యూటీ సీఎం సమీక్షించారు.

బాగా పని చేసే వారికి ప్రోత్సాహకంగా అవార్డులు సైతం ఇచ్చే కార్యక్రమాన్ని విద్యుత్ శాఖలో ప్రారంభించాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. మొన్నటి భారీ వరదల సమయంలో అర్ధరాత్రి కూడా విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు సిబ్బంది తీవ్రంగా శ్రమించారని అటువంటివారిని గుర్తించాలని డిప్యూటీ సీఎం అన్నారు. విద్యుత్ రంగంలో వస్తున్న మార్పులపై అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించాలని డిప్యూటీ సీఎం కోరారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, ప్రత్యామ్నాయ విద్యుత్తు ఉత్పత్తి ఈ రంగంలో ప్రపంచంలో వస్తున్న మార్పులపై సిబ్బందికి అవగాహన అవసరమని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు.విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఏర్పాటుచేసిన డయల్ 1912 కు విస్తృతంగా ప్రచారం కల్పించాలని ఆదేశించారు. ఇలాంటి సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రతి వినియోగదారునికి తెలిసేలా వారి మొబైల్ నెంబర్ కు 1912 ఎస్ఎంఎస్ చేయాలని, కరెంటు బిల్లు పైన సైతం 1912 సేవల గురించి ప్రచురించాలని ఆదేశించారు. ఈ విభాగాన్ని పటిష్టం చేసేందుకు సిబ్బంది సంఖ్య పెంచడం, సాంకేతికంగా అదనపు హంగులు కల్పించేందుకు అవసరమైన నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. స్టోర్స్ లో అందుబాటులో ఉన్న సామాగ్రి, రాబోయే రోజుల్లో డిమాండ్కు తగిన విధంగా చేసుకుంటున్న ఏర్పాట్లపై వివిధ విభాగాల్లో ఉన్న సీఈలతో ప్రత్యేకంగా డిప్యూటీ సీఎం సమీక్ష చేశారు. గత ఏడాదికి వస్తున్న సమస్యల్లో తేడాలు, ఫిర్యాదులు తగ్గడానికి చేపట్టిన చర్యలను అధికారుల ద్వారా డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ అలీ, ఇంధన శాఖ ఓఎస్డి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాబలం

12 ఫిబ్రవరి 2025 బుధవారం

# పేదల్ని కొట్టే బడ్జెట్

ఈనెల 1న కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి 2025-26 సంవత్సరానికిగాను రూ.50,65,345 లక్షల కోట్లతో పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టారు.గంటా పదిహేను నిమిషాల సాగిన బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక శాఖా మంత్రి నాలుగుసార్లకు పైగా బీహార్ రాష్ట్రానికి సంబంధించిన కేటాయింపుల గురించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రానికి ఒక్క మాట లేకపోగా, కేటాయింపులూ అరకొరే. వివిధ శాఖలకు కేటాయింపులు రూ.లక్షల కోట్లల్లో ప్రవేశపెట్టబడినా, వాస్తవ ఖర్చులు 26శాతం నుండి 46 శాతం వరకే. అధిక ధరలతో ప్రజల జీవనవ్యయం పెరిగిపోతూ ఉండగా, వీటిని తగ్గించడానికి ఏ రకమైన చర్యలు లేవు. వ్యవసాయ రంగానికి సంబంధించిన కేటాయింపులు రైతుల అవసరాలకు తగ్గట్టుగా లేకపోగా, ఎరువుల ధరల సబ్సిడీలను తగ్గించారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరల గురించి రైతులు నిరంతరం పోరాటం చేస్తున్నప్పటికీ ఈ విషయంలో నిర్దిష్టమైన చర్యలు లేకపోవడం విచారకరం. ఇదిలా ఉంటే దేశ అప్పు రూ.181లక్షల కోట్లకు చేరింది. ఇంకా విదేశీ రుణాలు మరో రూ.6లక్షల కోట్ల వరకు ఉంటాయి. ఈ బడ్జెట్‌లో రూ.12,76,338 లక్షల కోట్లు తీసుకున్న అప్పులకు వడ్డీ చెల్లింపులకే కేటాయించారు. ఇది సుమారు మూడు,నాలుగు రాష్ట్రాల బడ్జెట్‌తో సమానంగా ఉంటుంది! అంటే, వడ్డీలకే ఇంత బడ్జెట్‌ను కేటాయిస్తే అసలు చెల్లించడానికి ఎన్ని దశాబ్దాలు కావాలి? ఇదంతా ఎక్కడినుంచి తెస్తారు? దేశ ప్రజలపై భారాలు వేసే కదా! ఇది పౌర సమాజం ఆలోచించాలి.ప్రజల కనీస అవసరాలైన ఇండ్లు, విద్య, వైద్యం విషయంలో ప్రయివేటు రంగానికి పెద్దపీట వేస్తూ తీసుకుంటున్న చర్యలు ప్రజల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయి. పన్నుల భారాలు ప్రజల జీవితాలకు గుదిబండలా మారాయి. జీఎస్టీ ప్రవేశపెట్టినప్పుడు నెలకు రూ. 60వేల కోట్లుగా ఉన్న పన్నులు, గత నెల రూ.1,92,000 కోట్లకు చేరుకున్నాయి. కనపడిన ప్రతి వస్తువుపై జీఎస్టీ పేరుతో పన్నులు విధించడం బ్రిటీష్ కాలంనాటి పన్నుల విధానాన్ని గుర్తుకు తెస్తున్నాయి. ఆనాడు మహిళలు రవికలు వేసుకోవాలన్నా పన్ను, అడవిలో కట్టెలు కొట్టుకోవాలన్నా పన్ను, ఉప్పుపై పన్ను, ఈ విధంగా కనపడిన ప్రతిదానిపై పన్నులు విధిస్తే, ఆ రోజు ప్రజలు పన్నుల భారాలకు వ్యతిరేకంగా సమైక్యంగా పోరాడి, విజయాలు సాధించుకుని బ్రిటీష్ ప్రభుత్వాన్ని దేశం నుండి వెళ్లగొట్టిన చరిత్ర భారతీయులది. నేడు పసి పిల్లలు తాగే పాల ప్యాకెట్లపై ప్రాథమిక దశలో పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల పెన్సిల్, రబ్బర్‌పై కూడా పన్నులు వేస్తూ అనాగరికంగా ప్రవర్తిస్తున్న పరిస్థితి నేడు ఉన్నది. లక్షలాదిగా ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసే విషయం ఆలోచించకుండా, నిరుద్యోగులు ఉద్యోగాలకై చేసే దరఖాస్తులపై కూడా పన్నులు విధించడం దారుణం. గత పదేండ్లలో ఐదు కోట్లకు పైగా పేదలకు గృహాలు నిర్మించి ఇచ్చినట్లుగా చెపుతున్న కేంద్రం రాబోయే రోజుల్లో మరో కోటికి పైగా గృహాలను నిర్మిస్తామని తెలియజేసింది. కానీ వాస్తవంలో పేద ప్రజల ఇండ్ల నిర్మాణానికి ప్రతి గృహానికి కేంద్రం తరపున పట్టణాల్లో రూ.లక్షా 50వేలు, గ్రామాల్లో రూ.75వేలు మాత్రమే కేటాయిస్తున్నది. మిగతా ఖర్చులు రాష్ట్ర ప్రభుత్వాలే భరిస్తున్నాయి. కానీ మధ్య తరగతి స్వంతంగా ఇల్లు నిర్మించుకోవాలంటే సిమెంట్‌పై 28 శాతం, ఇనుముపై 18 శాతం, ఇంటికి సంబంధించిన పింగాళి సామాగ్రి, ఇతర వస్తువులపై 18 శాతం జీఎస్టీ రూపేణా వసూలు చేస్తున్నది. అపార్ట్ మెంట్లల్లో ఫ్లాట్ కొనుక్కోవాలన్నా రిజిస్ట్రేషన్ సందర్భంగా జీఎస్టీ వసూళ్లు చేస్తున్నది. ఇది మధ్య తరగతి స్వంత ఇండ్ల కలను నీరుగార్చేదిగా ఉన్నది.సినిమా హాల్లో చిన్నపిల్లలు, పెద్దలు విరామ సమయంలో ఇష్టంగా తినే పాప్‌కార్న్‌పై మూడు రకాల జీఎస్టీలను విధించడం ఈ మధ్యనే చూసాము. కార్మికులు తమ నిజ వేతనాలు కోల్పోతూ, పిల్లల విద్య, వైద్యం, ఇతర ఖర్చులు ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోతూ జీవితాలు దుర్భరంగా గడుపుతున్న పరిస్థితులు నేడు నెలకొన్నాయి. వారు తమ వేతనాలు నెలకు కనీసంగా రూ.26వేలు చేయాలని చేస్తున్న డిమాండ్లు పరిష్క రించడానికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. పట్టణ ప్రాంతాల అభివృద్ధి పేరుతో 500లకు పైగా స్మార్ట్ సిటీలు, 100కు పైగా అమృత్ సిటీలను ప్రకటించి వాటి అభివృద్ధి కోసం బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు ఏమీ చేయలేదు. గతేడాది పట్టణాభివృద్ధికి రూ.82,577 కోట్లు ప్రక టించగా, ఈ ఏడాది అతి కొద్ది మొత్తం పెంచి రూ.96,777 కోట్లు కేటాయించారు. పట్టణాల్లో ప్రజల ప్రాథమిక అవసరాలైనా నీరు, డ్రెయినేజీ, విద్యుత్, రోడ్లు, గృహ అవసరాలకు కేటాయించిన మొత్తాలు చాలా తక్కువగా ఉన్నాయి. ప్రజా రవాణా విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనపర్చకపోగా విమానాశ్రయాల నిర్మాణాలపై కేంద్రీకరిస్తున్నట్లుగా తెలియజేశారు. పట్టణాభివృద్ధికి కేటాయించిన మొత్తాలు జీడీపీలో 0.3 శాతం మాత్రంగానే ఉన్నాయి. ఈ బడ్జెట్ అంతా కూడా పేదల్ని కొట్టి, పెద్దలకు పెట్టే బడ్జెట్‌లాగే ఉంది. ఇది ఏమాత్రం ప్రజల బతుకుల్ని మార్చదు, కొనుగోలుశక్తిని అంతకన్నా పెంచదు. అందుకే బడ్జెట్‌ను వెంటనే సవరించాలి. ప్రజోపయోగ కార్యక్రమాలపై కేంద్రీకరణ జరగాలి. కార్పొరేట్ రంగానికి ఇస్తున్న రాయితీలను తగ్గించి, వారి ఆదాయాలపై నాలుగు శాతం పన్నును విధించాలి. ఈ అసంబద్ధ బడ్జెట్‌కు వ్యతిరేకంగా ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 10న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద తలపెట్టిన మహా ధర్నాలో కార్మికులు, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు, పెన్షనర్లు, వృత్తిదారులు, ఇతర కార్మిక సంఘాలు పాల్గొని జయప్రదం చేయాలి.

## స్మార్ట్ సిటి ప్రాజెక్టుల పనులన్నీటిని మార్చి ఎండింగ్ వరకు పూర్తి చేయాలి

### మున్సిపల్ కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్

**కరీంనగర్ ప్రజాబలం ప్రతినిధి:** స్మార్ట్ సిటి ప్రాజెక్టుల పనులన్నీటిని మార్చి ఎండింగ్ వరకు పూర్తి చేసేలా పీఎంసి, ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీస్కోవాలని కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్ ఆదేశించారు. కరీంనగర్ స్మార్ట్ సిటి కార్పోరేషన్ లిమిటెడ్ అభివృద్ధి లో భాగంగా మంగళవారం రోజు నగరపాలక సంస్థ లో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో స్మార్ట్ సిటి లో చేపట్టిన వివిధ రకాల ప్రాజెక్టు పనుల పై కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్, పీఎంసి అధికారులు, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులతో ప్రాజెక్టుల వారిగా సుదీర్ఘంగా చర్చించారు. చేపట్టిన ప్రాజెక్టులలో పూర్తైన ప్రాజెక్టుల వివరాలతో పాటు ప్రస్తుతం అభివృద్ధి దశలో ఉన్న ప్రాజెక్టులు, పెండింగ్ ప్రాజెక్టుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పూర్తైన ప్రాజెక్టులకు చెల్లించిన బిల్లుల వివరాలను కూడ అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం అభివృద్ధి దశలో ఉన్న డిజిటల్ లైబ్రరీ, కార్ఖానగడ్డ బాలసదభవనం, కాశ్మీర్ గడ్డ సమీకృత మార్కెట్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ భవనం, పద్మానగర్ జంక్షన్, టవర్ సర్కిల్ ఆధునీకరణ, పాఠశాలలో స్మార్ట్ ఈ క్లాస్ రూమ్స్, ఆధునీకరణ, సైనేజస్ తదితర ప్రాజెక్టుల పనుల పురోగతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి ప్రాజెక్టుల వేగవంతం పై అధికారులకు సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ ప్రభుత్వం పొడగించిన గడువు లోగా స్మార్ట్ సిటిలో డిజైన్ చేసిన ప్రాజెక్టులన్నీటిని పూర్తి చేసేలా పీఎంసి అధికారులు, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీస్కోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి కేటాయించిన నిధులు లాప్స్ కాకుండా ప్రాజెక్టులను పూర్తి చేయాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న రెండు ప్రాజెక్టుల పనులు కూడ త్వరగా ప్రారంభం చేయాలని కోరారు. ఇప్పటి వరకు పూర్తైన ప్రాజెక్టులకు వర్క్ స్లిప్ ఆర్డర్ పెట్టి బిల్లులు చెల్లింపు చేసేలా చర్యలు తీస్కోవాలని కోరారు. స్మార్ట్ సిటి ప్రారంభం నుండి మార్చి వరకు ప్రతి ప్రాజెక్టుకు సంబంధించిన డీటేల్డ్ రిపోర్ట్ అందించాలని ఆదేశించారు. వచ్చే బోర్డు మీటింగ్ వరకు ప్రాజెక్టులకు సంబంధించిన పూర్తి స్థాయి వివరాలను సిద్దం చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం పురోగతిలో ఉన్న డిజిటల్ లైబ్రరీ, బాలసదభవనం, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ భవనం, కాశ్మీర్ గడ్డ సమీకృత మార్కెట్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్ కు సంబంధించిన పనులను ప్రజారోగ్య శాఖ సమన్వయం తో ప్రారంభం చేసి హౌజ్ సర్వే కనక్షన్స్ చేస్తూ ఎస్టీపికి అనుసంధానం చేసేలా చర్యలు తీస్కోవాలన్నారు. రేయిన్ వాటర్ హార్వేస్టింగ్ పనులను కూడ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. నగరంలోని పద్మానగర్ జంక్షన్ సుందరీకరణ పనులను వెంటనే ప్రారంభం చేసి... వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు తీస్కోవాలని కోరారు. ఆర్‌డబి అధికారులతో కలిసి సర్కిల్ ఫాంచేసి హెలాండ్ జంక్షన్ కోసం మార్కింగ్ చేయించాలన్నారు. నగరంలో కొనసాగుతున్న ప్రభుత్వ పాఠశాలల ఈ క్లాస్ రూమ్స్ పాఠశాలల ఆధునీకరణ పనులను కూడ త్వరగా పూర్తి చేసి బిల్ రికార్డు చేయాలని ఆదేశించారు. చివరి బోర్డు మీటింగ్ వరకు ప్రాజెక్టుల సంబంధించి ఇచ్చిన ఆదేశాల ప్రకారం పనులన్ని పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్ఈ రాజ్ కుమార్, ఈఈ యాదగిరి, డీఈ ఓం ప్రకాష్, లచ్చిరెడ్డి, అయూభ్

## నాణ్యమైన విద్యకోసం ఎస్సారార్ ప్రభుత్వ అటనామస్ కళాశాలలో చేరండి.

### -- జూనియర్ కళాశాలల్లో అధ్యాపకుల ప్రచారం

చొప్పదండిఅత్యుత్తమమైన, నాణ్యమైన విద్యా, ఉపాధి నైపుణ్యాల కోసం కరీంనగర్ లోని శ్రీ రాజ రాజేశ్వర ప్రభుత్వ అటనామస్ (స్వయం ప్రతిపత్తి) కళాశాలలో చేరండని అడ్మిషన్ల బృందం బాధ్యులు మరియు అదనపు పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఎం మల్లారెడ్డి కరీంనగర్ జిల్లా గంగాధర మండల కేంద్రంలోని వివిధ జూనియర్ కళాశాలల్లోని ఇంటర్ విద్యార్థులను మంగళవారం కోరారు. ఎస్సారార్ కళాశాల అడ్మిషన్ల బృందం డా. ఎం. మల్లారెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు డా. చిలువేరి ప్రవీణ, ఏ స్వరూప రాణి, సిహెచ్ మృదుల, జి వెంకటేష్ లు గంగాధరలోని మండలంలోని ఆదర్శ పాఠశాల, గంగాధర ప్రభుత్వ జూనియర్ కళాశాలలను సందర్శించి విద్యార్థులకు కర పత్రాలను పంపిణీ చేశారు. రెండు కళాశాలల ప్రిన్సిపాల్స్ , అధ్యాపక బృందంతో కలిసి గోడ పత్రికను, అడ్మిషన్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సారార్ కళాశాల 68 సంవత్సరాల సుదీర్ఘ, ఘన చరిత్ర గలదని, 'న్యాక్ ఏ గ్రేడుతో పాటు అటనానుస్ హోదా కలిగిన అతిపెద్ద కళాశాలని తెలిపారు. కళాశాల 36 డిగ్రీ కోర్సులను, 11 పీజీ కోర్సులతో పాటు విద్యార్థుల ఆసక్తికి అనుగుణంగా వివిధ సర్టిఫికెట్ కోర్సులనందిస్తుందన్నారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలను అందించే ఆధునిక డిగ్రీ కోర్సులైన బీఎస్సీ డాటా సైన్స్, బీఎస్సీ హానర్స్ బీసీఏ, బీకాం సీఏ, బిజినెస్ అనలిటిక్స్, బీకాం- ఫైనాన్స్, బీబీఏ రిటైల్ ఆపరేషన్స్,బయోటెక్నాలజీ, మైక్రో-బయాలజీ, క్రాప్ ప్రొడక్షన్, ఫిషరీస్, ఫుడ్ సైన్స్, బీఏ లను అందిస్తుందని పేర్కొన్నారు. విశాలమైన, డిజిటల్ తరగతి గదులు, అత్యాధునిక కంప్యూటర్, సైన్స్ ప్రయోగశాలలు, వర్చువల్, స్మార్ట్ బోర్డులు, సుదీర్ఘ బోధన మరియు పరిశోధన అనుభవం, డాక్టరేట్, నెట్, సెట్ అర్హత కలిగిన అధ్యాపకులు, డిజిటల్ లైబ్రరీ, విశాలమైన ఆటమైదానం, మహిళలకు హాస్టల్ వసతి, ఇండోర్ స్టేడియం మొదలైనవి ఈ కళాశాల ప్రత్యేకతలని పేర్కొన్నారు. విద్యార్థులలో పుణ్యం పెంటూందించే టీఎస్కేనీ సేవా భావం పెంపొందించే ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్, పరిశోధన వైపు ప్రోత్సహించే జిజ్ఞాస వంటి అనేక కార్యక్రమాలు చేపడతామని విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల డోస్ట్" వెబ్సైట్ ద్వారా ఆన్లైన్ లో కళాశాలలో ది అడ్మిషన్ పొందవచ్చని తెలిపారు. అడ్మిషన్ల ప్రచారాన్ని నిర్వహించిన అద్యాపక బృందాన్ని ఎస్సారింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.కలువకుంట రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ శ్రీ నితిన్ పాఠక్, టి రాజయ్యలు, దోస్త్ సమన్వయకర్త డాక్టర్ ఆర్ రామకృష్ణలు అభినందించారు. ఈ కార్యక్రమంలో బృందం సమన్వయకర్త డా. ఎం.మల్లారెడ్డి, డాక్టర్ సీహెచ్ ప్రవీణ, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ పద్మ, గంగాధర జూనియర్ కళాశాలి ఇంచార్జీ పిన్సిపాల్ గోపాల్, ఏ స్వరూప రాణి, సిహెచ్ మృదుల, జి వెంకటేష్, అధ్యాపకులు మురళి కృష్ణ, మహేందర్ రెడ్డి, రవి, ఇందురా, ఇందిరా,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పక నెరవేర్చాలి

### రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఎక్కడ... ?

### విపరీతంగా పెరిగిన నిత్యవసర సరుకులు ధరలు.

### ప్రభుత్వంపై విరుచుకుపడ్డ మండల వైసిపి నాయకులు

తుగ్గలి: గత ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పక నెరవేర్చాలని మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి కుమారుడు శ్రీనివాస రెడ్డి, జడ్పిటిసి పులికొండ నాయక్,మాజీ జెడ్పిటిసి నారాయణ నాయక్,వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్ యాదవ్,మండల కన్వీనర్ అట్లా గోపాల్ రెడ్డి,నియోజకవర్గ వైసిపి ఐటి సెల్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, నియోజకవర్గ వైసిపి ఎస్టి సెల్ అధ్యక్షులు భీమా నాయక్,వైసిపి సోషల్ మీడియా ప్రతినిధి బొందిమడుగుల ఈశ్వర్ రెడ్డి లు అన్నారు.మంగళవారం తుగ్గలిలోని మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి నివాస గృహంలో మండల వైసిపి ముఖ్య నాయకులతో సమావేశం జరిగింది.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ త్వరలో వైసిపి మండల కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు.

ఇప్పటికే పలువురు నాయకులకు పార్టీలో వివిధ పదవుల ను అధిష్టానం ఇవ్వడం జరిగిందన్నారు. త్వరలో మరి కొంతమంది నాయకులకు, పార్టీ కార్యకర్తలకు పార్టీ పదవులు ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు.వైసిపి పార్టీ అధికారంలో లేకపోయినప్పటికీ ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చినా వైసీపీ పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు.ప్రస్తుతం గత ఎన్నికలలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని త్వరలో వైసిపి నాయకులు,కార్యకర్తలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధం అవుతామని తెలిపారు.నారా చంద్రబాబు నాయుడు సీఎం అయ్యాక పింఛన్లు మాత్రమే అందిస్తున్నారని, అందులోనూ కోతలకు సిద్ధమవుతున్నారని అన్నారు.ఆర్థిక సమస్యలు అంటూ సూపర్ సిక్స్ హామీలను ఎగ్గొట్టడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. చంద్రబాబు ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ హామీలు ఇచ్చినప్పుడే అప్పటి సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆర్థిక పరిస్థితులను బేరీజు వేసుకుని తాను ఇస్తున్న పథకాల కంటే ఎక్కువగా చంద్రబాబు సంక్షేమ పథకాలను ఇవ్వలేరని చెప్పారని తెలిపారు.కానీ 14 ఏళ్లు సీఎంగా,ఎన్టీఆర్ క్యాబినెట్‌లో ఆర్థికమంత్రిగా పని చేసిన చంద్రబాబు తో పాటు బీజేపీ నేతలు,పవన్ కళ్యాణ్ లు మేమున్నాం సూపర్ సిక్స్ అమలు చేస్తాం అంటూ ఎన్నికల ప్రచారంలో ఊదరగొట్టారని తెలిపారు.ఆనాడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అప్పులు చేశారని చెబుతూనే సంపద సృష్టించి సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తామంటూ చంద్రబాబు అన్నారన్నారు.

ఎంతో అనుభవం ఉందని చెప్పుకునే చంద్రబాబు తీరా ఇప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీల అమలు చేయడంలేదని అన్నారు.

అందువల్ల ఈ పథకాల అమలు చేసే విధంగా తాము ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని వచ్చి పోరాటాలకు సిద్ధమవుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప్పర్లపల్లి వైస్ సర్పంచ్ రామాంజనేయులు, వైఎస్ఆర్సిపి నాయకులు రత్న నాయక్,రాతన సురేష్,కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి..,ప్రార్లమెంటు ప్రగతి కోసం శ్రమిస్తున్నా...

### ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా..,

### జవాబుదారీగా పనిచేస్తున్నా...

### కేంద్ర మంత్రులను కలిసి విన్నపాలు చేస్తున్నా.....

### చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

ఢిల్లీఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన ప్రోత్సాహంతో ఏం.పి అభివృద్ధి, చిత్తూరు పార్లమెంటు ప్రగతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నా అన్నారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా.., జవాబుదారీగా పనిచేస్తున్నానన్నారు.

ఢిల్లీ పార్లమెంటు సమావేశాలకు హాజరైన ఆయన..., ఓవైపు తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూనే..,మరో వైపు రాష్ట్ర హక్కులు, ప్రయోజనాలను సాధించడం పై దృష్టి సారించారు. విభజన చట్టం హామీలను అమలు చేయాలని కోరుతూ...

కేంద్ర ప్రభుత్వానికి విన్నపాలు చేస్తున్నారు. ఇదే అంశాలకు సంబంధించి..,తన వాణిని పార్లమెంటులో కూడా

వినిపించే ప్రయత్నం చేస్తున్నారు.

మంగళవారం ఢిల్లీలో తన కర్తవ్య నిర్వహణకు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ పై గురుతర బాధ్యతను

పెట్టారని తెలిపారు. అందుకు అనుగుణంగా కూటమి ఎంపీలమైన తామంతా ఐక్యంగా పనిచేస్తున్నామన్నారు. చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ అభివృద్ధి కూడా తనకు ముఖ్యమని చెప్పిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు..,మరీ ముఖ్యంగా ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నేతలు, కార్యకర్తలు, అధికారుల సమన్వయంతో పార్లమెంటు ప్రగతికి పాటు పడుతున్నట్లు ఆయన తెలియజేశారు. వారు అందిస్తున్న తోడ్పాటు తనకు నూతనోత్సాహాన్ని ఇస్తుందన్నారు. ఏపి అభ్యున్నతికి ఎన్డీఏ సర్కార్ కట్టుబడి ఉందన్నీ.., పార్లమెంటు సమావేశాల సందర్భంగా 2025-26 ఆర్థిక బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ పునరుజ్జీవనానికి చేసిన కెటాయింపులే దీనికి నిదర్శనం అన్నారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వానికి తాను ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.

## ప్రతి రైతుకూ 11 అంకెల గుర్తింపు సంఖ్య తప్పని సరి... ఏవో రవి

మద్దికేర: ప్రతి రైతుకు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరిగా మద్దికేర మండల వ్యవసాయ అధికారి రవి తెలియజేశారు.మంగళవారం రోజున మద్దికేరలోని రైతు సేవ కేంద్రాలలో ఆయన మాట్లాడుతూ ఆధార్ తో దేశంలోని ప్రతి పౌరునికీ గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతీ రైతుకు 11 నెంబర్లతో యూనిక్ కోడ్ (యూసీ) ని కేటాయించాలని కేంద్రం నిర్ణయించిందని ఆయన తెలియజేశారు.వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజేషన్ చేయాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా మద్దికేర మండలంలోని ప్రతి రైతుసేవ కేంద్రం నందు గల వ్యవసాయ సహాయకులు ద్వారా నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి రవి తెలియచేసారు.రైతు సేవా కేంద్రం-2 ను సందర్శించి రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు జాకీర్ హుస్సేన్ మరియు రైతు సహోదరులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన జాతరకు తరగని ఆదరణ

దేశ మాతృగౌరవాన్ని కాపాడే సమున్నత ఆశయ సాధనకోసం జీవితాలను త్యాగం చేసిన సమ్మ క్క, సారలమ్మలను దైవాంశ సంభూ తులుగా ఎంచి, ఉత్తర తెలంగాణ జానపదులు తమ ఆరాధ్య దైవాలుగా కొలవడం సదాచారంగా మారింది. దాదాపు 900 సంవత్సరాల చారిత్రక నేపథ్యం కలిగిన వన దేవతల జాతర పూర్తిగా గిరిజన సాంప్రదాయంలోనే సాగుతుంది. అయితే గిరిజనులే కాక, గిరిజనే తరులు సైతం గద్దెలెక్కిన దేవతల ను కొలవడం వంశపారం పర్య ఆచరణగా కొనసాగుతున్నది. జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన సమ్మక్క- సారలమ్మ మేడారం జాతర ప్రతి రెండేళ్ల కోసారి వైభవంగా జరుగుతుంది. అయితే జయశంకర్ భూపాలపల్లి జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క –సారలమ్మల సంబంధిత జాతర వేడుకలు వరుసగా ఒక ఏడు పెద్ద, మరో ఏడు చిన్న జాతర ల కార్యక్రమాలు ప్రతిఏటా జరుగుతాయి. దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం సమ్మక్క సారలమ్మ చిన్న జాతరలో అధిక సంఖ్యాకులయిన సాంప్రదాయ భక్తులు పాల్గొనడం వంశ పారంపర్య, సనాతన సంప్రదాయ ఆచరణ.లక్షలాది మందిని ఆకర్షించే మేడారంలో గురువులు లేదా స్వామీజీల లాంటి వారు, మహిమా న్వితులుగా భావించబడేవారు ఎవరూ ఉండరు. సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద కేవలం ఒకనాడు నిరక్షరాస్యులుగా, నేడు ప్రాపంచిక విషయాలపై అవగాహన ఉన్నట్లు కనిపించే గిరిజన పూజారు లు మాత్రమే ఉంటారు. పరాధీనులు కావడానికి అంగీకరించక, తల ఒగ్గక, లక్ష్యం కోసం ఆత్మార్పణం గావించిన సమ్మక్క, సారలమ్మలను దైవాలకు ప్రతిరూపాలుగా భావించే గిరిజనులు, సంప్రదాయ అచారణాసక్తులు వన దేవతల జాతరకు శతాబ్దాలుగా శ్రమ కోర్చి పిల్లా పాపలతో తరలి వెళ్ళడం వెనక కోట్లాది మంది భక్తుల మొక్కవోని విశ్వాసం ఉంది. మొదటి సారి మేడారంలో సమ్మక్క, సారలమ్మను దర్శించుకునే వారు తప్పని సరిగా మరుసటి జాతరకు వస్తారని, దీనికి కారణం ఒక సారి దర్శనం చేసుకున్న వారికి కోరిన కోర్కెలు తీరడం, అటుంచి మానసి క ప్రశాంతత, తమలో ఏదో తెలియ ని కొత్త చైతన్యం రావడమేనని అనుభవజ్ఞులైన భక్తుల భావన. మేడారం జాతర గిరిజన సాంప్రదా యాలకు ప్రతీక. సంస్కృతి ప్రియు లకు నిజమైన పండుగ. సామూ హిక భాగస్వామ్యానికి వేదిక. పూన కాలతో ఊగి పోయే శివసత్తులు, సంప్రదాయ వంశపారంపర్య ఆచరణలో భాగంగా, జాతరకు ముందు నుండే ఏర్పాట్లలో నిమగ్నమై ఉండడం, ముందుగానే ఎన్ని అసౌకర్యాలున్నా గుడారాలు వేసుకొని వేచి ఉండడం, నిలువెత్తు బంగారం (బెల్లం)తో రావడం, జంపన్న వాగులో స్నానాలు, వాయిద్యాల విన్యాసాలు, నిరంతర జంతు బలులు, అమ్మవార్లకు మొక్కులు, కలగలిపి మేడారం జాతర గిరిజన సంస్కృతీ సంప్రదాయాలకు నిలువుటద్దమై నిలుస్తున్నది. దేశ విదేశీ సందర్శకు లను, భక్తులను, యాత్రికులను, చారిత్రక పరిశోధకులను, ఫొటో గ్రాఫర్లను, జర్నలిస్టులను ఈ జాతర ఎంతగానో ఆకర్షిస్తున్నది. రుజువుకు అందనంత ప్రాచీన కాలం నుండి మేడారం జాతరకు ఎడ్లబండ్లపై రాకపోకలు ప్రధానంగా జరిగేవి. ఎడ్ల బండ్ల ద్వారా జంపన్న వాగులో నుండి మేడారం చేరుకోవా లనేది స్థానిక గిరిజనుల సాంప్రదా య ఆచరణ. అయితే, 1996 నుండి జంపన్న వాగుపై భక్తుల స్నానాలకు అనువుగా స్నాన ఘట్టాలు వాగు పొడవునా నిర్మించడంతో జంపన్న వాగు దాటడానికి అనువుగా లేకపోవడం, కారణంగా ఎడ్ల బండ్ల సంఖ్య 90 శాతం తగ్గింది. అయినా కొందరు పాత పద్ధతిలోనే, ప్రస్తుతం వందల సంఖ్యలో మాత్రమే ఎడ్ల బండ్లపై జాతరకు వస్తున్నారు. మొట్ట మొదటి సారిగా 1998లో నాటి అవిభక్త రాష్ట్ర ప్రభుత్వం మేడారంతో పాటు పరిసర గ్రామాలలో కూడా అంతర్గత బిటి, సిసి రోడ్ల నిర్మాణాలను చేపట్టడంతో దుమ్ములేసే అవకాశం గణనీయంగా తగ్గింది. ఇటీవలి కాలంలో కోట్లాది నిధులతో సౌకర్యాల మెరుగుదలకు ప్రభుత్వ కృషి జరిగిన క్రమంలో, రెండేళ్ల కోసారి జరిగే జాతర సమయంలో వచ్చే భక్తులు మేడారానికి రవాణా మార్గాలు కూడా మెరుగవడంతో తాము అనుకున్నపుడు, ఎప్పుడంటే అప్పుడు వెళ్లి సమ్మక్క సారలమ్మ తల్లుల దర్శనాలు చేసుకుంటున్నారు. గోదావరిపై వంతెనల నిర్మాణంతో పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, చత్తీస్ గఢ్, మహారాష్ట్ర, ఒడిసాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వస్తున్నారు. విస్తృతమైన సోషల్ మీడియా ద్వారా మేడారం జాతర ప్రపంచ వ్యాపితం అయింది. గిరిజన జాతరగా మేడారం సమ్మక్క సారలమ్మ మినీ జాతరను ఫిబ్రవరి 12 నుంచి 15 వరకు నిర్వహించేందుకు కోసం అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క – సారలమ్మ జాతర ఘనంగా జరగనుంది. జాతరలో భాగంగా నాలుగు రోజులపాటు వివిధ కార్యక్రమాలను అర్చకులు నిర్వహించ నున్నారు.నాలుగు రోజులలో ఏరోజు ప్రత్యేకత ఆ రోజుకు ఉంది. ఉత్తర తెలంగాణ నుండి అధిక సంఖ్యాకులైన భక్తులు ఈ జాతరకు సనాతన సంప్రదాయ వారసత్వ ఆచారంలో భాగంగా క్రమం తప్పకుండా వెళ్లడం పరిపాటి. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేవిధంగా ప్రత్యేక ఏర్పాట్లను చేస్తున్నారు. ఈసారి ఫిబ్రవరి 12, 13, 14, 15వ తేదీలలో సమ్మక్క సారక్క మినీ మేడారం జాతర నిర్వహించేందుకు ఆదివాసి పూజారులు వారం రోజుల ముందే ఆదివాసీల ఆచారాల ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ కుంభమేళ మేడారం మహా జాతర రెండేళ్లకోసారి జరుగుతుంది. ఐతే మహా జాతర జరిగిన మరుసటి యేట ఆదివాసీలు పండుగ నిర్వహించుకోవడం ఆనవాయితీగా కొనసాగుతుంది. ఆదివాసీల పండుగ మినీ జాతరగా ప్రాశస్త్యంలోకి వచ్చింది.బుధవారం రోజున మేడారంతో పాటు అనుబంధ గ్రామాలు, ఆలయాలతో ఊరుకట్టు నిర్వహించి, ఆలయాలను శుద్ధి చేసి సంప్రదాయ బద్ధంగా పూజలు చేయడం ఆనావాయితీ. ఫిబ్రవరి 12న మండ మెలిగే పండుగ, 13వ తేదీన సారలమ్మ అమ్మవారి గద్దె, 14వ తేదీన సమ్మక్క గద్దె శుద్ధి చేసి సమ్మక్క – సారలమ్మలకు భక్తులు మొక్కులు సమర్పించుకునేందుకు అనుమతిస్తామని చెప్పారు. మినీ మేడారం జాతరలో అమ్మవార్లను గద్దెలపైకి తీసుకురారు. కానీ, గద్దెల వద్ద పూజారులు ప్రత్యేక పూజలు చేస్తారు.దీంతో మహా జాతర సమాప్తమవుతుంది.

## కొనసాగుతున్న విశాఖ ఉద్యమం

విశాఖ ఉక్కు – ఆంధ్రుల హక్కు నినాదంతో పెద్ద ఎత్తున ఉద్యమించి సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు సిద్దమైన నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వ వైఖరికి, ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా మరో ఉద్యమానికి తెర లేచి నాలుగేళ్లు అయింది. విశాఖ పట్టణంలో ఉక్కు పరిశ్రమ కోసం జరిగిన ఉద్యమం.... ఈ ఉద్యమాన్ని తెన్నేటి విశ్వనాథం నాయకుడై ముందుండి నడిపించారు. తాటికొండ ఎమ్మెల్యే టి. అమృత రావు, ప్రత్తి శేషయ్య లాంటి నాయకులు ఈ ఉద్యమంలో పాల్గొ న్నారు. ఈ ఉద్యమంలో భాగంగా 32 మంది ప్రాణాలర్పించారు. విశాఖ ఉక్కు – ఆంధ్రుల హక్కు అంటూ తెన్నేటి విశ్వనాథం నడిపిన ఉద్యమ ఫలితంగా, నాటి దేశ ప్రధాని ఇందిరా గాంధీ 1970 ఏప్రిల్ 10 విశాఖ పట్నంలో ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్ప నున్నట్లు పార్లమెంటు లో ప్రకటించింది. కర్మాగారం కోసం కురుపాం జమీందారులు 6000 ఎకరాలను 1970లో దానం చేసారు. 1970 జూన్ లో ఏర్పాటు చేసిన స్థల పరిశీలన కమిటీతో కర్మాగారపు ప్రణాళికలు మొదల య్యాయి. 1971 జనవరి 20న ఇందిరా గాంధీ చేత కర్మాగారం యొక్క శంకు స్థాపన కార్యక్రమం జరిగింది. 26 వేల ఎకరాల విస్తీర్ణంలో ఈ కర్మాగారం ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి 10వేల కోట్ల రూపాయలతో 20 ఎకరాల భూమి నిచ్చి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకరించింది. 1977 లో నిర్మాణం మొదలైంది. 1979లో రష్యాతో ఒప్పందం కుదుర్చు కున్నారు. రూ.3897.28 కోట్ల అంచనా తో 3.4 మిలియన్ టన్నుల సామర్థ్యం గల కర్మాగార నిర్మాణం ప్రారంభించారు. కానీ నిర్మాణంలో ఎన్నో అడ్డంకులు ఎదురు కావడం, ప్రభుత్వాలు మారడం వలన ఇది పూర్తవ డానికి 20 ఏళ్లు పట్టింది. పూర్వ సంయుక్త రష్యా సహకారంతో నివేదికలో అనేక మార్పులు చేర్పులు జరిగాయి. నాటి సీఎం బ్రహ్మానంద రెడ్డి కృషికి 1980లో ఇందిరా గాంధీ చొరవ తోడై, ఫలితంగా 80 నుండి 1983 వరకు విశాఖ ఉక్కు కర్మాగారం వేగం పుంజుకుంది. రష్యాతో సాంకేతిక ఒప్పందం చేశారు. వైజాగ్ స్టీల్ గా ప్రసిద్ధమైన విశాఖ ఉక్కు కర్మాగారం భారతదేశం లోని అత్యాధునిక మైన ప్రభుత్వరంగ ఉక్కు తయారీ దారు. ఇది, విశాఖ పట్టణం నగరానికి దాదాపు 26 కిలోమీటర్ల దూరంలో, జర్మనీ, సోవియ ట్ రష్యాల సాంకేతిక సహకారంతో నిర్మించ బడింది. 1987 డిసెంబరు నాటికి కర్మాగారం నిర్మాణం పూర్తయ్యింది. 1990 సెప్టెంబరులో ఉత్పత్తి ప్రారంభ మైంది. అప్పటికి నిర్మాణ వ్యయం రూ.9 వేల కోట్లకు చేరుకుంది. 1992 ఆగస్టు 8న అప్పటి ప్రధాని పి.వి. నరసింహా రావు విశాఖ ఉక్కు కర్మాగారాన్ని జాతికి అంకితం చేశారు. మొదట్లో ఉక్కు ఉత్పత్తిలో దేశంలోనే మొదటగా నిలిచింది. 1994లో మొదటి సారిగా రూ.50 కోట్ల నికర లాభాలను ఆర్జించింది. కానీ కర్మాగారం నిర్మాణం కోసం నిధులు లేక పోవడంతో ఇతర సంస్థలపై ఆధార పడటంతో 1998–2000 సంవత్సరంలో ఖాయిలా పరిశ్రమగా మిగిలింది. ఈ సందర్భంగా ఉక్కు కార్మిక సంఘాలు అనేక ఉద్యమాలు చేపట్టడంతో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి ఉక్కు వడ్డీలను ఈక్విటీగా మార్చడం జరిగింది. ఆ తర్వాత ఉక్కు ఉత్పత్తిలో అగ్రగామిగా ఉంటూ ప్రపంచ శ్రేణి ఉక్కు కర్మాగారంగా నిలబడింది. కర్మాగారం యొక్క ఉత్పత్తులు మన్నిక కలిగినవిగా దేశ విదేశాలలో పేరుగన్నవి. సంస్థ రాబడిలో 80% జపాన్, జర్మనీ, అమెరికా సంయుక్త రాష్ట్రాలు, దుబాయ్, సింగపూర్, ఆస్ట్రేలియా, దక్షిణ అమెరికా దేశాలకు చేయ బడుతున్న ఎగుమతుల ద్వారానే వస్తున్నది. 33వేల ఎకరాలలో విస్తరించి ఉన్న వైజాగ్ స్టీల్, భారత దేశంలో తీర ప్రాంతంలో ఉన్న ఏకైక ఉక్కు కర్మాగారం. 3.6 ఎం. టి గా ఉన్న ఉత్పత్తి సామర్థ్యాన్ని 6.3ఎం. టి కి పెంచే రూ. 8,692 కోట్ల విస్తరణ ప్రాజెక్టును నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ 2009 మే 29న ప్రారంభించారు. మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రి పాలనలో దాని ఉత్పత్తి సామర్థ్యం పెంచారు. 2010 నవంబరు 10న నవరత్న హెూదా పొందినది. కర్మాగారం విస్తరించి ఉన్న ప్రాంతం, భారత దేశం, ఆసియా మైనర్ లలోనే అతి పెద్దది. సంవత్సరానికి 21 మిలియన్ టన్నుల సామర్థ్యం ఉన్నప్పటికీ, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ముడి పదార్థాల కొరత, కొవిడ్ 19 మహమ్మారి, మార్కెట్ తిరోగ మన కారణాల వల్ల 7.3 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంకు తగ్గింది. విశాఖ స్టీల్ ప్లాంట్ కు స్వంత ఇనుప ఖనిజం గనులు లేక పోవడం వల్ల ఏటా విశాఖ స్టీల్ సుమారు మూడు వేల కోట్లు ఇనుప ఖనిజం కోసం అదనంగా ఖర్చు చేస్తున్నది. టాటా స్టీల్, స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా, జిందాల్ స్టీల్, ఇతర ప్లాంట్లకు... స్వీయ ముడి సరుకు సమకూర్చు లేకుండా, నేషనల్ మినరల్ కార్పొరేషన్ నిర్వహణ లో బైలాదిలా గనులు, ఆస్ట్రియా నుండి ముడి బొగ్గు సరఫరాపై విశాఖ ప్లాంట్ ఆధార పడి ఉండడం వల్ల సమస్యలు ఎదురవు తున్నాయి. ఇలా మరో రెండేళ్ల పాటు నష్టాలు రావడం తథ్యమనే భావనతో, కేంద్రం ప్రైవేటీకరణ నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సీమాంధ్ర, తెలంగాణకు చెందిన నేతలు పోరాటాలు, కొందరి ప్రాణ త్యాగంతో పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు సంస్థ నేడు ప్రైవేటు పరం కావడాన్ని ప్రజలు జీర్ణించు కోలేక పోతున్నారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం విషయంలో అన్ని రాజకీయ పార్టీలు ఏకతాటిపైకి వచ్చాయి. “విశాఖ ఉక్కు ఆంధ్ర ప్రదేశ్ ప్రజల హక్కు” అనే నినాదం రాష్ట్ర వ్యాప్తంగా వినిపిస్తోంది. వైజాగ్ స్టీల్ ను ప్రైవేటీకరణ చేయవద్దంటూ అధికార వైఎస్ఆర్సీపీ తో పాటు టీడీపీ, వామపక్షాలు గళమెత్తాయి. సెంటర్ ఫర్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు), ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఎఐటియుసి), ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్‌టియుసి) లతో కూడిన ఉమ్మడి కార్యాచరణ కమిటీ (జెఎసి) పేరిట ఉద్యోగులు ప్రైవేటీకరణ చర్యకు వ్యతిరేకంగా ఆందోళనను ఉధృతం చేసే కార్యాచరణ చేపట్టారు. విశాఖ స్టీలు కర్మాగారాన్ని అమ్మాలనే కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలను మూడేళ్ల కాలంగా ఎదిరిస్తునే ఉన్నారు.. నిరసన గళాలు ప్రకటిస్తూనే ఉన్నారు. ఆంధ్రుల ఆత్మ గౌరవం పేరిట అన్ని ప్రాంతాలలో అఖిల పక్ష సమావేశాలు, కోటి సంతకాల సేకరణ ఉద్యమాల లాంటివి నానాటికీ ఉద్ధృతం అవుతున్నాయి. విశాఖ ఉక్కు కర్మాగారం పైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమం పురుడు పోసుకుని, ఫిబ్రవరి 12వ తేదీ నాటికి నాలుగేళ్ళు పూర్తి అయింది. కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ నిర్ణయం వాపసు తీసుకో వాలని, తీసుకునే వరకూ దీర్ఘకాలిక పోరాటం కొనసాగు తుందని ఆందోళన కారులు స్పష్టం చేస్తూ, ధృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నారు.

## చిరంజీవి 2.0...



కాకినాడ, ఫిబ్రవరి 11,చిరు పొలిటికల్ రీఎంట్రీ ఖాయమన్న వార్తలు ఊపందుకున్నాయి. సరిగ్గా ఇదే టైమ్‌లో బాస్ మరో బాంబ్ పేల్చేశారు. ఏకంగా ఓ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్‌లో జై జనసేన అనేశారు. ఫస్ట్ టైమ్ చిరంజీవి నోటీ నుంచి జనసేన ప్రస్తావన రావడం హాట్ టాపిక్ అవుతోంది. ఫ్యాన్స్‌తో కలిపి చిరు వాయిస్ వినిపించారా లేక ఫ్లోలో మాట్లాడేశారో తెలియదు కానీ..చిరు నోట జనసేన మాట రావడం మాత్రం..అటు సినీ, ఇటు పొలిటికల్ సర్కిల్స్‌లో ఇంట్రెస్టింగ్ టాపిక్‌గా మారింది.ప్రజారాజ్యం, జనసేనపై కీలక వ్యాఖ్యలు చేశారు చిరు. జై జనసేన అని అన్నారు. ప్రజారాజ్యం పార్టీనే జనసేనగా మారిపోయిందన్న మెగాస్టార్..ఐయామ్ వెరీ హ్యాపీ అంటూ చెప్పుకొచ్చారు. చిరంజీవి వ్యాఖ్యలతో అటు మెగా, ఇటు జనసేన అభిమానులు ఫుల్ ఖుష్ అవుతున్నారు. మెగాస్టార్ కామెంట్స్ మాత్రం పొలిటికల్‌గా చర్చనీయాంశం అయ్యాయి. 26 ఆగస్ట్, 2008లో ప్రజారాజ్యం పార్టీని పెట్టారు చిరంజీవి.అప్పుడు ప్రజారాజ్యంలో యువరాజ్యం విభాగానికి పవన్ కల్యాణ్ నాయకత్వం వహించారు. 2011లో కాంగ్రెస్‌లో పార్టీని విలీనం చేశారు చిరంజీవి. అయితే ప్రజారాజ్యం పార్టీని కాంగ్రెస్‌లో మెర్జ్ చేయడం పవన్ కల్యాణ్‌కు ఇష్టం లేదని అప్పట్లో పెద్దఎత్తున ప్రచారం జరిగింది. ఆ విషయంలోనే చిరుతో పవన్ విభేధించారని..కొన్నాళ్లు వాళ్లిద్దరి మధ్య గ్యాప్ కంటిన్యూ అయిందని కూడా టాక్ ఉంది. అదంతా అలా ఉండగానే 2014లో జనసేన పార్టీని పెట్టారు పవన్.మెగాస్టార్ ప్రజారాజ్యం పెట్టినప్పుడు అన్నయ్యకు అన్నివిధాలుగా అండగా ఉండి కుడిభుజంగా నిలబడ్డారు పవర్ స్టార్. కానీ జనసేన పెట్టాక చిరంజీవి ఇప్పటివరకు ఓపెన్‌గా పవన్‌కు సపోర్ట్ చేయలేదంటున్నారు ఫ్యాన్స్. మొన్నటి ఎన్నికల్లో పవన్ ప్రభంజనం సృష్టించి..మెగాస్టార్ ఇంటికి వెళ్లి మరీ బ్లెస్సింగ్స్ తీసుకున్నారు. ప్రమాణ స్వీకార వేదికపై చిరుకు పాదాభివందనం చేసి అన్నయ్యపట్ల తనకున్న మక్కువను చూపించారు. అయితే ఇప్పుడు చిరు జనసేనపై ఓపెన్‌గా స్టేట్‌మెంట్ ఇవ్వడం మాత్రం పవన్ విజయానికి దక్కిన గౌరవమేనని అంటున్నారు సేనాని ఫ్యాన్స్.ప్రజారాజ్యం పార్టీతోనే పవన్ పొలిటికల్ ఎంట్రీ స్టార్ట్ అయింది కాబట్టి.. ప్రజారాజ్యమే జనసేనగా మారిందని చిరు కామెంట్ చేసి ఉండొచ్చు. అటు పవన్ పరంగ చూస్తే తన అన్నయ్య పొలిటికల్‌గా సక్సెస్ కాకపోవడాన్ని డైజెస్ట్ చేసుకోలేకే..రిస్క్ చేసి మరీ జనసేనతో తిరిగి రాజకీయ అరంగేట్రం చేశారు పవన్. ఇప్పుడు ఆయనకంటూ ప్రత్యేక గుర్తింపు వచ్చింది. ఫ్యూచర్‌లో పవన్ సీఎం అవుతారని అని కూడా ఆయన అభిమానులు చెప్తుంటారు. అయితే పవన్ రాజకీయాల్లో కసిగా పనిచేయడానికి ప్రజారాజ్యం తర్వాత చిరంజీవికి జరిగిన అన్యాయమేనన్న చర్చ జరుగుతోంది.కొంతకాలంగా మెగాస్టార్ చిరంజీవిని.. మళ్లీ పొలిటికల్ స్క్రీన్ మీదకు తీసుకొచ్చే ప్రయత్నం జరుగుతోందట. చిరు సేవలను వాడుకోవాలని బీజేపీ చూస్తుంటే..ఇదే అదునుగా అన్నయ్య పొలిటికల్ స్క్రీన్ మీద చూడాలని తమ్ముడు ఆశ పడుతున్నారట. ఈ మధ్యే ఢిల్లీలో జరిగిన సంక్రాంతి వేడుకల్లో ప్రధాని మోదీతో కలిసి పాల్గొన్నారు చిరు. అయితే అందరిలో ఒకడిలా కాకుండా..చిరుకు ప్రత్యేక గౌరవం దక్కడంపైనే ఇంట్రెస్టింగ్ చర్చ జరిగింది. ఈ మధ్య ఢిల్లీ వేదికగా చాలా డెవలప్‌మెంట్స్ జరిగాయని అంటున్నారు. అందులో భాగంగానే చిరంజీవిని బీజేపీ రాజ్యసభకు పంపబోతుందన్న టాక్ వినిపించింది. అయితే విజయసాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన రాజ్యసభ సీటును తమకు కేటాయించాలని కోరుతున్నారట పవన్. జనసేన కోటాలో అన్నయ్యను పెద్దల సభకు పంపాలని..పరిస్థితులు కలిసి వస్తే రాబోయే ఎన్నికల వరకు పార్టీలో చిరును యాక్టీవ్ చేయాలని పవన్ ప్లాన్ చేస్తున్నాడట. బీజేపీతో కలిసి..సత్తా చాటితే తాను అనుకున్నట్లుగా చిరును ఉన్నతమైన స్థానంలో చూడొచ్చనేది పవన్ ఆలోచనట.ఏదైమైనా చిరు నోట జై జనసేన స్లోగన్ వినిపించడం వెనుక ఏదో వ్యూహం ఉందన్న టాక్ అయితే వినిపిస్తోంది. ఏదో కాకతాళీయంగా మాట్లాడారని అనుకోవడానికి లేదని.. లేటెస్ట్ డెవలప్‌మెంట్స్‌కు లింకు పెడుతున్నారు. జనసేన నుంచి చిరు రాజ్యసభకు వెళ్తారా..? పొలిటికల్ స్క్రీన్‌పై మెగా బ్రదర్స్ ఒకే ఫ్రేమ్‌లో కనిపించబోతున్నారా అన్నది వేచి చూడాలి మరి.

## పవన్ కల్యాణ్ మిషన్ దక్షిణాది స్టార్ట్



విజయవాడ, ఫిబ్రవరి 11, జనసేన అధినేత పవన్ కల్యాణ్ దక్షిణాది పర్యటనలు ప్రారంభిస్తున్నారు. ఈ నెల 12వ తేది నుంచి కేరళ, తమిళనాడులో పర్యటించనున్నట్లుగా జనసేన వర్గాలు ప్రకటించాయి. మొత్తం నాలుగు రోజుల పర్యటన ఉంటుంది. అనంతపద్మనాభ స్వామి, మధుర మీనాక్షి, శ్రీ పరుసరామస్వామి, అగస్థ్యజీవసమాధి కుంభేశ్వర దేవాలయం, స్వామిమలైయ్, తిరుత్తై సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయాలను దర్శించుకుంటారు. సనాతనధర్మ పరిరక్షణలో భాగంగా పవన్ పర్యటన ఉంటుంది. జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ గతంలో సనాతన ధర్మంపై మాట్లాడినప్పుడు.. ఆయన దక్షిణాదిలో హిందూత్వ లీడర్ గా ఆవిర్భవించేందుకు అవసరమైన కార్యాచరణ ఖరారు చేసుకుంటున్నారని రాజకీయవర్గాలు అంచనా వేశాయి. కానీ పవన్ ఎప్పుడూ అలాంటి రాజకీయ టార్గెట్లు తనకు ఉన్నాయని చెప్పలేదు. కానీ ఇప్పుడు మెల్లగా తన కార్యాచరణ ప్రారంభిస్తున్నారు. దక్షిణాది రాష్ట్రాల్లోని అన్ని ప్రముఖ ఆలయాలను సందర్శించబోతున్నారు. మొదటగా ఆయన కేరళ వెళ్తున్నారు. ఆయన పర్యటన ఖచ్చితంగా రాజకీయం అవుతుంది. పవన్ కల్యాణ్ రాజకీయం లేదని.. చెప్పవచ్చు. కానీ జరుగుతున్న రాజకీయంలో భాగంగానే పర్యటనలు అని మీడియా ఖచ్చితంగా ప్రచారం చేస్తుంది.కేరళ తర్వాత పవన్ తమిళనాడు వెళ్లేలా షెడ్యూల్ ఖరారు అయింది. తమిళనాడులో అధికారం అందుకోవడం బీజేపీ దీర్ఘకాలిక లక్ష్యాల్లో ఒకటి. అసెంబ్లీ ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ తనదైన ప్రభావం చూపాలని పట్టుదలతో ఉంది. అన్నామలై తమిళనాడు బీజేపీ అధ్యక్షుడిగా హిందూత్వవాదం, దేశభక్తి నినాదంతో తన ప్రయత్నాలు తాను చేస్తున్నారు. అయితే అనుకున్నంతగా ప్రయత్నాలు సక్సెస్ కావడం లేదు. గతంలో ఉదయనిధి చేసిన సనాతన ధర్మ వ్యతిరేకత వ్యాఖ్యలను కూడా సరిగ్గా ఉపయోగించుకోలేకయారన్న అభిప్రాయం ఉంది. హిందూ వర్గాల్లో కదలిక తీసుకువచ్చి అందర్నీ ఏకతాటిపైకి తీసుకురావాలనుకుంటున్నారు. ఇప్పుడు ఆ బాధ్యతను పవన్ తీసుకునే అవకాశాలు ఉన్నాయని అంచనా వేస్తున్నారు. ఉదయనిధి చేసిన వ్యాఖ్యలపై ఇప్పటికే పవన్ విమర్శలు చేశారు. తమిళనాడులో పవన్ చేసే పర్యటన అక్కడి రాజకీయాల్లో మార్పులు తెచ్చే అవకాశాలు ఉన్నాయన్న అంచనాలు ఇప్పటికే ఉన్నాయి. కర్ణాటక. తెలంగాణలోనూ పవన్ ఆలయాల సందర్శన ఉంటుంది. ఇదంతా ఓ ప్రణాళిక ప్రకారం జరుగుతుందని.. ఈ వర్యటనలతో పవన్ కల్యాణ్.. దక్షిణాదిన పూర్తి స్థాయి హిందూత్వ లీడర్ గా అవతారం ఎత్తుతారని జనసేన వర్గాలు చెబుతున్నాయి.

## బాయ్స్ ప్రైవేట్ పార్ట్స్ టచ్ చేస్తు విద్యార్థులను వేధిస్తున్న ప్రిన్సిపల్

**మేడ్చల్ ప్రజాబలం ప్రతినిధి:**మేడ్చల్ జిల్లా మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధి బోడుప్పల్ శ్రీ బ్రీలియంట్ టెక్నో హై స్కూల్ లో ప్రిన్సిపల్ రవీందర్ రావు తొమ్మిది, పదవ తరగతి విద్యార్థుల ప్రైవేట్ పార్ట్స్ టచ్ చేస్తున్నాడని విద్యార్థుల ఆరోపణ. దాంతో స్కూల్ ముందు విద్యార్థులు, విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగారు. ప్రిన్సిపల్ రవీంద్రరావు మాట్లాడుతూ పిల్లలను సక్రమమైన మార్గంలో ఉంచాలని పిల్లల తల్లిదండ్రులు కోరినట్లు చెప్పారు

# రోజాకు చెక్ పెట్టడానికి పెద్దిరెడ్డి స్కెచ్

తిరుపతి, ఫిబ్రవరి 11, వైఎస్ఆర్‌సీపీ పరిస్థితిని మళ్లీ గాడిన పెట్టేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా చేరికల్ని ప్రోత్సహిస్తున్నారు. ఇటీవలే శైలజానాథ్ ను చేర్చుకున్న ఆయన ఉండవల్లి అరుణ్ కుమార్ తో పాటు పలువురు కాంగ్రెస్ సీనియర్లను ఆహ్వానించినట్లుగా ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో ఖాళీగా ఉన్న ఇతర నేతల్ని కూడా చేర్చుకునే ఆలోచనలు చేస్తున్నారు. నగరి నియోజకవర్గంలో తాజాగా మాజీ మంత్రి గాలి ముద్దుకృష్ణమనాయుడు కుమారుడు గాలి జగదీష్ ను పార్టీలో చేర్చుకోవాలని నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది. రెండు రోజుల్లో ఆయనకు పార్టీ కండువా కప్పే అవకాశం ఉంది. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న గాలి భాను ప్రకాష్ .. ముద్దుకృష్ణమనాయుడు మొదటి కుమారుడు. ఆయన రెండో కుమారుడు జగదీష్. ఆయన కూడా నగరి నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని అనుకుని చాలా కాలంగా ప్రయత్నిస్తున్నారు. గాలి జగదీష్ కు.. ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న ఆయన సోదరుడు గాలి భానుప్రకాష్ కు సరిపడటం లేదు. తండ్రి చనిపోయాక ఎవరి దారి వారిదయింది. ఓ సందర్భంలో ఇద్దరూ టీడీపీ టిక్కెట్ కోసం పోటీ పడ్డారు. కానీ చంద్రబాబు భాను ప్రకాష్ వైపే మొగ్గారు. తల్లి మద్దతు జగదీష్ కే ఉంది. అయితే జగదీష్ మామ కర్ణాటకకు చెందిన ఓ రాజకీయ నేత. ఆయన సాయంతో ఇప్పుడు వైసీపీలో టిక్కెట్ హామీతో చేరేందుకు సిద్ధమయ్యారన్న ప్రచారం నగరిలో జరుగుతోంది. అయితే నగరి నియోజకవర్గంలో కీలక నేతగా రోజా ఉన్నారు. అక్కడ్నుంచి రెండు సార్లు గెలిచారు. మంత్రిగా చేశారు. గత ఎన్నికల్లో ఓడిపోయారు. ఇటీవల మళ్లీ తన నియోజకవర్గంలో యాక్టివ్ గా తిరుగుతున్నారు. ఇలాంటి సమయంలో ఆమెకు పోటీగా మరో నేతను చేర్చుకుంటే రోజా మనస్తాపానికి గురయ్యే అవకాశం ఉంది. గాలి జగదీష్ చేరిక అంశంపై రోజాకు సమాచారం ఇవ్వలేదు కానీ.. విషయం మాత్రం ఆమెకు తెలిసిందని అంటున్నారు. జగదీష్ ను చేర్చుకోవద్దని పార్టీ హైకమాండ్ కు ఆమె చెప్పినట్లుగా వైసీపీ వర్గాలు ప్రచారం చేస్తున్నాయి. జగన్ మాత్రం ఇప్పుడు నియోజకవర్గాల్లో సామ్రాజ్యాలేమీ లేవని.. పార్టీ బలోపేతం కోసం కలసి వచ్చే నేతలందర్నీ చేర్చుకుంటామని చెబుతున్నారు. అందరూ కలిసి పార్టీని బలోపేతం చేస్తే ఎన్నికలప్పుడు టిక్కెట్ల గురించి ఆలోచిద్దామని అంటున్నట్లుగా చెబుతున్నారు. గాలి జగదీష్ ను చేర్చుకోవడం వెనుక మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఉన్నారని అనుకుంటున్నారు. పెద్దిరెడ్డిని జిల్లా అధ్యక్షుడిగా నియమించిన తర్వాత ఆయనను తప్పించారు. పెద్దిరెడ్డి అనుచరులుగా ఉన్న నగరి కీలక నేతల్ని సస్పెండ్ చేశారు. నగరి నియోజకవర్గంలో గాలి ముద్దుకృష్ణమనాయుడు తెలుగు దేశం పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్నారు. 2014 ఎన్నికల్లో ఆయన ఓడిపోగా.. ఎమ్మెల్సీ పదవి దక్కింది. అయితే ఆయన అకాల మరణం తర్వాత అక్కడ పరిస్థితులు మారిపోయాయి.. ఎమ్మెల్సీ సీటు కోసం ఇద్దరు కుమారులు (భాను ప్రకాష్, జగదీష్ ప్రకాష్)లు పోటీపడ్డారు. రాజకీయవారసత్వంపై ఇద్దరి మధ్య కొద్దిరోజులు వార్ నడిచింది.. చివరికి ముద్దుకృష్ణమనాయుడు సతీమణి సరస్వతికి ఎమ్మెల్సీగా అవకాశం దక్కింది. ఆ తర్వాత ఇద్దరు కుమారుల మధ్య విభేదాలు అలాగే కొనసాగాయి.. ఇద్దరు నగరి టీడీపీ ఇంఛార్జ్ పదవిని ఆశించారు. కానీ భాను ప్రకాష్‌కు ఇంఛార్జ్ పదవి దక్కడంతో జగదీష్ సొంతంగా నియోజకవర్గంలో కార్యక్రమాలు చేపట్టారు. ఈ క్రమంలో 2019 ఎన్నికల్లోల భాను ప్రకాష్‌కు టీడీపీ టికెట్ కేటాయించింది.. ఆయన ఎన్నికల్లో ఓడిపోయారు. దీంతో జగదీష్ తనకు మళ్లీ అవకాశం వస్తుందని భావించారు.. నియోజకవర్గంలో యాక్టివ్ అయ్యారు. భాను ప్రకాష్, జగదీష్‌లు టికెట్ కోసం పోటీపడ్డారు.. 2024 ఎన్నికల సమయంలో కూడా టీడీపీ భాను ప్రకాష్‌కు సీటు కేటాయించగా రోజాపై విజయం సాధించారు. జగదీష్ నగరిలో ఆయన పని ఆయన చేసుకుంటున్నారు. అయితే ఇప్పుడు జగదీష్ వైఎస్సార్‌సీపీలో చేరబోతున్నారని ప్రచారం జరుగుతోంది. అదే జరిగితే నగరిలో అన్నదమ్ముల సవాల్ అన్న రేంజ్‌లో రాజకీయాలు నడుస్తాయి.. అలాగే మాజీ మంత్రి రోజా జగదీష్‌తో కలిసి రాజకీయాలు చేస్తారా అన్నది చూడాలి. అయితే జగదీష్ మామకు కూడా రాజకీయ నేపథ్యం ఉందంట.. ఆయన కర్ణాటకలో మంత్రి కూడా పనిచేసినట్లు తెలుస్తోంది. దాంతో నగరిలో అంతా సద్దుమణిగిపోయిందని అనుకున్నారు కానీ.. అలాంటి పరిస్థితి లేదని.. తాజా పరిణామాలు నిరూపిస్తున్నాయి. గాలి జగదీష్ ను వైసీపీలో చేర్చుకుంటే రోజా ఎలా స్పందిస్తారన్నది ఇప్పుడు ఆ పార్టీలో హాట్ టాపిక్ గా మారింది.

# కల్తీ నెయ్యి వ్యవహారంలో విస్తుపోయే వాస్తవాలు

తిరుమల, ఫిబ్రవరి 11,తిరుమల లడ్డూ వ్యవహారంపై సీబీఐ ఆధ్వర్యంలో సిట్ బృందం విచారణ వేగం చేసింది. ఇప్పటికే ఈ కేసులో నలుగురిని అరెస్టు చేశారు. నిందితుల రిమాండ్ రిపోర్టులో సిట్ కీలక అంశాలను ప్రస్తావించింది. నిన్న అరెస్టైన నలుగురిని ఈ కేసులో ఏ-2 నుంచి ఏ-5గా చేర్చారు. అలాగే నెయ్యి సరఫరాదారుల్లో ఒకరిగా ఉన్న వైష్ణవి డెయిరీ సీఈవోను ఏ-8గా పేర్కొన్నారు.కల్తీ నెయ్యి వ్యవహారం వెలుగులోకి రావడంతో నిందితులు ఆధారాలను చెరిపివేసేందుకు ఫోన్లు ధ్వంసం చేసి కొత్తవి కొన్నారని సిట్ వెల్లడించింది. విచారణలో ఫోన్లు పోయాయని తప్పుడు సమాచారం ఇచ్చారని రిమాండ్ రిపోర్టులో పేర్కొంది.ఏఆర్ డెయిరీ, వైష్ణవి డెయిరీలు అక్రమాలకు పాల్పడినట్లు సిట్ తేల్చింది. బోలేబాబా డెయిరీ తమ ఉద్యోగులను అజ్ఞాతంలోకి పంపిందని గుర్తించింది. నెయ్యి ఉత్పత్తి సామర్థ్యం లేకపోయినా ఏఆర్, వైష్ణవి డెయిరీలు టెండర్లలో పాల్గొన్నాయని రిమాండ్ రిపోర్టులో తెలిపింది. బోలేబాబా డెయిరీ నెయ్యిని తమ పేరిట టీటీడీ సరఫరా చేశారని గుర్తించింది.కమిషన్ తీసుకొని బోలేబాబా డెయిరీ నెయ్యిని టీటీడీకి సరఫరా చేశారని పేర్కొంది. కల్తీ నెయ్యి కేసులో నిందితులు విచారణకు సహకరించలేదని సిట్ తెలిపింది. ఈ కేసులో మిగతా వారి ప్రమేయంపై ఆరా తీస్తున్నామని సిట్ బృందం పేర్కొంది. మరిన్ని కీలక ఆధారాలతో త్వరలో మరికొందరిని అరెస్టు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.తిరుమలలో లడ్డూ తయారీల కోసం వినియోగించే నెయ్యిలో కల్తీకి పాల్పడిన ఘటనలో నలుగురిని సిట్ అరెస్ట్ చేసింది. గత ఏడాది దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ వ్యవహారంలో సుప్రీం కోర్టు సిట్‌ను ఏర్పాటు చేసింది. సీబీఐ జేడీ పర్యవేక్షణలో సిట్ కొద్దినెలలుగా దర్యాప్తు చేస్తోంది. ఆదివారం లడ్డూ ప్రసాదానికి వాడే నెయ్యి కల్తీ వ్యవహారంలో 4గురిని సీబీఐ దర్యాప్తు బృందం అరెస్ట్ చేసింది.భోలే బాబా డైరీకి (రూర్కీ, ఉత్తరాఖండ్) డైరెక్టర్లుగా పనిచేసిన విపిన్ జైన్, పోమిల్ జైన్, వైష్ణవి డైరీ(పూనంబాక) సీఈవో అపూర్వ వినయ్ కాంత్ చావ్డా, ఎఆర్ డైరీ(దుండిగల్) ఎండి రాజు రాజశేఖరన్ లను అరెస్టు చేశారు. క్రైం నెంబర్ 470/24లో అరెస్టు చేసి నిందితులను తిరుపతి కోర్టులో హాజరు పరిచారు. ఎఆర్ డైరీ పేరుతో నెయ్యి సరఫరా టెండర్లు దక్కించుకున్న వైష్ణవి డైరీ ప్రతినిధులు ఆ తర్వాత అక్రమాలకు పాల్పడ్డారు.ఏఆర్ డెయిరీ పేరు ముందు పెట్టి తప్పుడు డాక్యుమెంట్లు, సీళ్లు ఉపయోగించి వైష్ణవి డైరీ టెండర్ కథ నడిపించినట్టు గుర్తించారు. రూర్కీలోని భోలే బాబా దగ్గర నుంచి నెయ్యి తెప్పించినట్లు వైష్ణవి డెయిరీ దొంగ రికార్డులు సృష్టించింది. భోలే బాబా డైరీకి ఇంత మొత్తంలో నెయ్యి సరఫరా సామర్థం లేదని విచారణలో గుర్తించారు. మూడు డెయిరీలకు చెందిన నలుగురు అరెస్టు చేశారు.రూర్కీలో ఉన్న బోలేబాబా ఆర్గానిక్ డెయిరీ డైరెక్టర్లు విపిన్ జైన్(45), పోమిల్ జైన్(47).. తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం పెనుమాకలో ఉన్న వైష్ణవి డెయిరీ స్పెషాలిటీస్ లిమిటెడ్ సీఈవో అపూర్వ వినయ్‌కాంత్ చావ్డా (47), తమిళనాడులోని దిండిగల్‌లో ఉన్న ఏఆర్ డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ రాజు రాజశేఖరన్(69)లను అరెస్టు చేశారు.

# మరి కేకే లైన్ సంగతేంటీ

విశాఖపట్టణం, ఫిబ్రవరి 11, విశాఖపట్నంలో దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటైన సంగతి తెలిసిందే. కేంద్రం నుంచి ఉత్తర్వులు కూడా రాగా.. కేంద్ర కేబినెట్ కూడా ఆమోదం తెలిపింది. అయితే కొత్త రైల్వే జోన్ ప్రకటన తర్వాత ఓ అంశం ఇప్పుడు తెరపైకి వచ్చింది. కేంద్రం ఆంధ్రప్రదేశ్ మొత్తం జోన్ పరిధిలోకి తీసుకురాగా.. అదే క్రమంలో రాష్ట్రంలోనే కీలకమైన కేకే లైన్‌ను తూర్పు కోస్తా పరిధిలో నూతనంగా ఏర్పాటైన రాయగడ డివిజన్ పరిధిలోకి మార్చేసింది. అయితే ఇప్పుడు ఈ నిర్ణయం చర్చనీయాంశం అయ్యింది. కేకే లైన్‌ను రాయగడ డివిజన్‌లో కలిపితే ఏపీ ఆదాయం కోల్పోతుందంటున్నారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందరేశ్వరి కీలక వ్యాఖ్యలు చేశారు. మీడియా ప్రతినిధులు 'కొత్తవలస-కిరండూల్ (కె.కె.)లైన్‌ను రాయగడ డివిజన్‌కు అప్పగించడంతో విశాఖ డివిజన్‌కు నష్టం జరుగుతుంది' అని ప్రశ్నించారు. ఈ అంశంపై స్పందించిన పురందేశ్వరి ఈ విషయాన్ని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ దృష్టికి తీసుకెళ్లామని.. విశాఖపట్నం డివిజన్‌లో కె.కె.లైన్ ఉండేలా కృషి చేస్తామని చెప్పారు. అలాగే దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యాలయానికి నిధులు కేటాయించడంతోపాటు విశాఖ డివిజన్‌ను కూడా కొనసాగించడం మంచి నిర్ణయం అన్నారు. కేంద్రం రాష్ట్రానికి భారీగా నిధులు కూడా కేటాయిస్తోందన్నారు.మరోవైపు విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటు చేసిన దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లో కేకే లైన్‌ను రాయగడ డివిజన్‌లోకి మార్చడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కేకే లైన్ తూర్పు కోస్తా రైల్వే జోన్‌కి అత్యధిక ఆదాయం వస్తుందంటున్నారు. ఈ లైన్‌ను వదులుకుంటే విశాఖపట్నం రైల్వే డివిజన్‌కు ఆర్థికంగా నష్టం అంటున్నారు. ఈ రైల్వే లైన్ ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలను కలుపుతూ 446 కిలోమీటర్ల మేర ఉంటుంది. అయితే ఈ లైన్‌లో గనుల నుంచి విశాఖపట్నం పోర్టు వరకు ఐరన్ ఓర్ రవాణ చేస్తారు.. ఇలా ప్రతి ఏటా రవాణాతో రూ,10 వేల కోట్లు ఆదాయం లభిస్తుందని అంచనాలు ఉన్నాయంటున్నారు. అందుకే కేకే లైన్‌లో విశాఖపట్నం డివిజన్‌లోనే డిమాండ్ వినిపిస్తోందిఇప్పటికే కేకే లైన్‌ను విశాఖపట్నం డివిజన్‌లోనే కొనసాగించాలని అరకు ఎంపీ డాక్టర్ గుమ్మా తనూజరాణి రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి వినతిపత్రం కూడా అందజేశారు. కేకే లైన్‌ను రాయగడ డివిజన్‌లో విలీనం చేసే చర్యలను పునఃపరిశీలించాలన్నారు. మరోవైపు వామపక్షలు, ప్రజా సంఘాలు కూడా ఈ కేకే లైన్‌ను విశాఖపట్నం డివిజన్‌లో కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నారు. కేకే లైన్‌తో కూడిన డివిజన్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. మరి ఈ అంశంపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది ఓకే చెబుతుందా లేదా అన్నది చూడాలి.

# సీఐడీతో ఆర్జీవీ గేమ్స్

ఒంగోలు, ఫిబ్రవరి 11, ఏపీసీఐడీ పోలీసుల విచారణకు ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ దుమ్మా కొట్టారు. ఆయన కమ్మ రాజ్యంలో కడప రెడ్లు అనే సినిమా తీశారు. ఆ సినిమా న్యాయపరమైన చిక్కుల్లో ఇరుక్కోవడంతో ఆయన ఆ సినిమా పేరు మార్చారు. అమ్మ రాజ్యంలో కడప బిడ్డలు అని మార్చారు. అయితే ఈ సినిమా ఆడలేదు. తర్వాత యూట్యూబ్ లో విడుదల చేశారు. అయితే కోర్టు అభ్యంతరం తెలిపిన టైటిల్ ను అలాగే వాడారు. అది తమ మనోభావాలను దెబ్బతీసిందని టీడీపీ యు?త్ వింగ్ కు చెందిన వారు సీఐడీకి ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసిన సీఐడీ పోలీసులు ఇటీవల ఒంగోలు పోలీస్ స్టేషన్ లో విచారణకు హాజరైనప్పుడు నోటీసులు ఇచ్చారు. పదో తేదీన హాజరు కావాలన్నారు. అయితే హాజరు కాలేదు. రామ్ గోపాల్ వర్మ విచిత్రమైన కారణాన్ని పోలీసులకు పంపారు. తాను తీసిన శారీ అనే సినిమా ప్రమోషన్లలో చాలా బిజీగా ఉంటానని చెప్పుకొచ్చారు. అయితే ఆ సినిమా గురించి ఆయన చాలా కాలంగా చెబుతున్నారు. ఎప్పుడు ఎలాంటి ప్రమోషన్లు చేస్తారో కానీ.. ఎనిమిది వారాల తర్వాత మాత్రం అందుబాటులో ఉంటానని చెప్పుకొచ్చారు. నిజానికి ఆర్జీవీ సాక్షి కాదు. తన చాయిస్ ప్రకారం డేట్స్ ఇవ్వడానికి. ఆయన నిందితుడు. పోలీసులు చెప్పినప్పుడు విచారణకు రాకపోతే అరెస్టు చేసే అవకాశాలు ఉంటాయి. పోలీసుల విచారణకు సహకరించకపోతే ఏం జరుగుతుందో ఆయనకు తెలిసేలా చేయడానికి సీఐడీ పోలీసులు సిద్ధంగానే ఉన్నారన్న ప్రాచారం జరుగుతోంది. ప్రొసీజర్ ప్రకారం మరోసారి నోటీసులు జారీ చేయనున్నట్లుగా చెబుతున్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఆయన కూటమి నేతలపై అసభ్య పోస్టులు పెట్టారు. ఎన్నో మాటలన్నారు. అదే సమయంలో తాను తీసిన వ్యూహం, శపథం అనే సినిమాలను ఏపీ ఫైబర్ నెట్ కు అమ్మారు. గట్టిగా రెండు వేల వ్యూస్ రాకపోయినా రూ. రెండు కోట్ల వరకూ వసూలు చేశారు. దీనిపై ఏపీ ఫైబర్ నెట్ ఇప్పటికే ఆయనకు నోటీసులు జారీ చేసింది. తన వద్ద డబ్బు లేదని ఆయన సమాచారం ఇచ్చారు. చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏపీ ఫైబర్ నెట్ ప్రకటించింది. ఇలాంటి సమయంలో విచారణకు సహకరించకుండా ఆర్జీవీ వారాలకు వారాలు గడువు కావాలని కోరుతున్నారు. సోషల్ మీడియా కేసుల్లో మాత్రమే ఆర్జీవీకి ముందస్తు బెయిల్ ఇచ్చారు. దర్యాప్తునకు సహకరించాలని హైకోర్టు ఆదేశిచింది. ఇతర కేసుల్లో మాత్రం ఆయనకు ముందస్తు బెయిల్ రాలేదు. ఇటీవల ఓ చెక్ బౌన్స్ కేసులో ఆయనకు ముంబై కోర్టు మూడు నెలల జైలు శిక్ష విధించింది. ఏపీలో రాజకీయాల్లో ఆయన జోక్యం చేసుకోవడం పెను సమస్యగా మారింది. పాత సినిమాలన్నీ వదిలేస్తానని కొత్తగా సిండికేట్ అనే సినిమా తీస్తానని ఆయన అంటున్నారు. ఈ కేసుల వల్ల ఆయన సినిమా తీసే అవకాశాలు కూడా తగ్గిపోయే సూచనలు కనిపిస్తున్నాయి.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో వలంటీర్లు

విజయవాడ, ఫిబ్రవరి 11, ఏపీలో ఈ నెల 27న రెండు గ్రాడ్యుయేట్, ఒక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ఎన్నికల సంధర్భంగా కూటమికి పెద్ద షాకిచ్చేందుకు రెడీ అయ్యారు వారు. వైసీపీ వేసిన ప్లాన్ లో భాగమో ఏమో కానీ, ఏకంగా నామినేషన్లు వేసి తమ సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు.

వారే వాలంటీర్లు.. తమను కూటమి మోసం చేసిందని, అందుకే తమ వాణి వినిపించేందుకు ఈ మార్గం ఎంచుకున్నట్లు వారు అంటున్నారు. ఇంతకు ఇది వైసీపీ ప్లానా.. వాలంటీర్ల రివేంజా అనే రీతిలో ఉందని ప్రచారం సాగుతోంది.గత ప్రభుత్వ హయాంలో అంతా తానై నడిపించారు వాలంటీర్లు. అయితే వీరి నియామకం విషయంలో పలు మార్లు వైసీపీ నేతలే.. తమ కార్యకర్తలకే వాలంటీర్ పోస్టులు ఇవ్వాలని బహిరంగంగానే వ్యాఖ్యానించారు. ఇప్పుడు ప్రభుత్వం మారింది. అదే ఇప్పుడు వారికి తలనొప్పులు తెచ్చిపెట్టిందని టాక్. కూటమి అధికారంలోకి రాకముందు.. కూటమి నేతలు బహిరంగ సభల్లో వాలంటీర్లకు రూ. 10 వేలు వేతనం అందిస్తామని హామీ ఇచ్చారు. అధికారం వచ్చింది.. కానీ వాలంటీర్ల వ్యవస్థకు చట్టబద్ధత గత ప్రభుత్వం కల్పించలేదని, అందుకే వారిని కొనసాగించలేమని ప్రభుత్వం తెగేసి చెప్పింది. ఈ తరుణంలో వాలంటీర్లు రోడ్డెక్కారు. నిరసనలు తెలిపి తమకిచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కానీ ప్రభుత్వం మాత్రం వాలంటీర్లు పంచే పింఛన్ లను ప్రతి నెలా సచివాలయ సిబ్బంది చేత పంపిణీ ఏ ఆటంకం లేకుండా సాగిస్తోంది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడ గత ప్రభుత్వం వాలంటీర్లకు అన్యాయం చేసిందని, వారు ప్రభుత్వంలో భాగస్వామ్యం కాలేదంటూ తెగేసి చెప్పారు. ఇది ఇలా ఉంటే మన పార్టీ కార్యకర్తలే వాలంటీర్లుగా ఉండాలని వైసీపీ నేతలు చేసిన మాటలే ఇప్పుడు వాలంటీర్లకు ఉద్యోగాలు లేకుండా చేశాయని రాజకీయ విశ్లేషకుల అంచనా.ఇది ఇలా ఉంటే ఎన్నికల సమయంలో కొందరు వాలంటీర్లు, వైసీపీకి మద్దతుగా నిలిచేందుకు రాజీనామా చేశారు. ఆ రాజీనామాలు కూడ అప్పట్లో ఆమోదించబడ్డాయి. ఏదిఏమైనా తమకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని వాలంటీర్లు మాత్రం పట్టుబడుతున్నారు, ఇలాంటి సమయంలో ఏపీలో ఎమ్మెల్సీ ఎన్నికలు వచ్చాయి. వైసీపీ మాత్రం పోటీలో నిలుస్తుందా లేదా అన్నది ఇంకా క్లారిటీ లేదు. అయితే కూటమికి వాలంటీర్లు మాత్రం బిగ్ షాక్ ఇచ్చారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగే ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణా ? గుంటూరు జిల్లాల లో వాలంటీర్లు నామినేషన్ దాఖలు చేశారు.విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా నామినేషన్ వేసిన మమత మాట్లాడుతూ.. వాలంటీర్లకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం తుంగలో తొక్కిందని, అందుకే చట్టసభల్లో వాలంటీర్ల వాణి వినిపించేందుకు నామినేషన్ వేసినట్లు చెప్పారు. తనను గెలిపిస్తే వాలంటీర్ల సమస్యలపై శాసనమండలిలో పోరాటం చేస్తానంటూ ప్రకటించారు. అలాగే ఉభయ గోదావరి జిల్లాలలో శివ గణేష్ నామినేషన్ దాఖలు చేశారు. మొత్తం మీద ఇదంతా వైసీపీ వేసిన ప్లాన్ గా కొందరు కూటమి నేతలు విమర్శిస్తుండగా, మరికొందరు వాలంటీర్లు చేస్తున్న పోరాటానికి సూపర్ రివేంజ్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

# బ్యాంకుల్లో అన్ క్లెయిమ్డ్ మనీ 78 వేల కోట్లు

ముంబై, ఫిబ్రవరి 11, (న్యూస్ పల్స్) దేశంలోని వివిధ బ్యాంకుల వద్ద వేల కోట్ల రూపాయలు నిరుపయోగంగా ఉంది. అంటే ఈ డబ్బుకు హక్కుదారుడు లేడు. దేశంలోని ఎనిమిది రాష్ట్రాల్లో అత్యధికంగా క్లెయిమ్ చేయని డబ్బు నిల్వలు పేరుకుపోయాయి. దీంతో తాజాగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ విషయంలో ఒక ప్రచారాన్ని ప్రారంభిస్తోంది, తద్వారా ఖాతాదారులను గుర్తించి, క్లైమ్ చేసుకునే అవకాశాన్ని కల్పిస్తోంది. భారత ప్రజలకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒక బంపర్ ఆఫర్ ఇచ్చింది. ఎవరు తీసుకుని చేయని ఒకవేళ కోట్ల డబ్బును క్లైమ్ చేసుకోమంటూ పిలుపునిచ్చింది. భారత పౌరులు ఈ డబ్బును తిరిగి పొందే అవకాశం ఉంటుంది.అసలు ఏంటి ఈ అన్ క్లెయిమ్డ్ మనీ చాలామంది ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసి ఆది క్లైమ్ చేయకుండానే చనిపోతారు. కుటుంబ సభ్యులకు కూడా ఆ ఫిక్స్‌డ్ డిపాజిట్ల విషయం కొన్నిసార్లు తెలియకుండా ఉంటుంది. ఇక కొంతమంది రకరకాలుగా బ్యాంకుల్లో స్కీముల రూపంలో డబ్బులు కట్టి మధ్యలో వదిలేస్తారు. ఇంకా కొంతమంది బ్యాంక్ అకౌంట్లు క్లోజ్ చేయకుండా అలాగే వదిలేస్తారు. కానీ అందులో ఎంతో కొంత నగదు ఉండి ఉంటుంది. ఉద్యోగాలు చేసేవారైతే కంపెనీ మారినప్పుడల్లా కొత్త బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయాల్సి ఉంటుంది. పాత బ్యాంక్ అకౌంట్ కి ఎంతో కొంత డిపాజిట్ చెల్లించి ఉంటారు. కానీ సరైన పద్ధతిలో బ్యాంక్ అకౌంట్ క్లోజ్ చేయని కారణంగా ఆ డిపాజిట్ అక్కడే ఉండిపోతుంది. ఇంకొంతమంది బ్యాంకులో లాకర్లు తీసుకొని దానికి ఫిక్స్ డిపాజిట్ చేసి అలాగే మర్చిపోతారు. ఇలా చాలా రకాలుగా ప్రజల డబ్బు బ్యాంకుల్లో 78 వేల కోట్ల రూపాయలు ఉండిపోయాయి. తాజాగా ఈ సొమ్మునంత లెక్కకట్టిన రిజర్వ్ బ్యాంక్ ఆ డబ్బుకు సంబంధించిన యజమానుల వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచింది.వివిధ బ్యాంకుల్లో జమ చేసిన ఈ అన్‌క్లెయిమ్ చేయని మొత్తం సంవత్సరం తర్వాత సంవత్సరం పెరుగుతోంది. 2021 ఆర్థిక సంవత్సరంలో ఈ సంఖ్య రూ.39,264 కోట్లు ఉంటే 2022 ఆర్థిక సంవత్సరంలో ఇది రూ.48,262 కోట్లకు పెరిగింది. ప్రస్తుతం ఇది కాస్తా 78 వేల కోట్ల రూపాయలు చేరింది. తన ప్రచారం కింద, బ్యాంకుల్లో గరిష్ట మొత్తంలో డబ్బు జమ అయ్యే ఎనిమిది రాష్ట్రాలపై రిజర్వ్ బ్యాంక్ ఫోకస్ పెట్టింది. కేంద్ర బ్యాంకు వార్షిక నివేదిక ప్రకారం, క్లెయిమ్ చేయని డబ్బులో ఎక్కువ భాగం తెలంగాణ తోపాటు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పంజాబ్, గుజరాత్, మహారాష్ట్ర, బెంగాల్, కర్ణాటక, బీహార్‌లోని బ్యాంకుల్లో ఉంది. ఈ నేపథ్యంలోనే క్లైయిమ్ చేయని డిపాజిట్లకు సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక మార్గదర్శకాలు జారీ చేసింది.సింపుల్‌గా కింద ఉన్న ఆర్‌బీఐ వెబ్‌సైట్ లింక్‌ను క్లిక్ చేస్తే మీకు విషయం సగం అర్థమవుతుంది. వెబ్‌సైట్ లో మీ మొబైల్ నెంబర్ ఓటిపి ద్వారా ముందుగా రిజిస్టర్ చేసుకోవాలి. ఆ తర్వాత మీ పూర్తి పేరు, పాన్ నెంబర్ ఇచ్చి మీకు సంబంధించిన డబ్బులేమైనా బ్యాంకుల్లో ఉండిపోయాయని చెక్ చేసుకునే అవకాశం ఉంది. మీ డబ్బులు మాత్రమే కాదు మీ తాతలు, ముత్తాతలు ఎవరైనా ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసి మీకు తెలియకుండా అలాగే బ్యాంకుల్లో మీ డబ్బు ములుగుతుందేమో కూడా చూసుకోవచ్చు.అప్పట్లో తాతలకు, ముత్తాతలకు పాన్ కార్డు లేదు కదా అనే అనుమానం మీకు రావచ్చు. అందుకే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాన్ కార్డుతో పాటు, ఓటర్ ఐడి కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్ట్ నెంబర్ ఇలా ఏదో ఒక ఆధారం ద్వారా ఆ వ్యక్తి డిపాజిట్లకు సంబంధించిన వివరాలను ఇస్తుంది. అయితే ఇది కేవలం బ్యాంకుల్లో బ్లాక్ అయిన అన్ క్లెయిమ్డ్ మనీ గురించి మాత్రమే వర్తిస్తుంది.

# బీరు బాటిల్‌పై రూ.10 వడ్డన..

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 11,** ఫిబ్రవరిలోనే ఎండలు మండుతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 35 డిగ్రీలకుపైగా నమోదువుతున్నాయి. విద్యుత్ వినియోగంపెరిగింది. ఇలాంటి తరుణంలో మందు బాబులు చల్లటి బీర్లు కోరుకుంటున్నారు. ఈ క్రమంలోనె రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు షాక్ ఇచ్చాయి. మద్యం ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నాయి.వాతావరణంలో మార్పులతో ఈసారి ఫిబ్రవరిలోనే భానుడు భగ్గుమంటున్నాడు. వేడి, ఉక్కపోత పెరుగుతోంది. దీంతో ఫ్యాన్లు, కూలర్ల వినియోగం పెరిగింది. ఈ తరుణంలో శీతల పానీయాల అమ్మకాలూ ఊపందుకున్నాయి. ఇక మందుబాబులు చల్లని బీర్లు కోరుకుంటున్నారు. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలుమందు బాబులకు షాక్ ఇచ్చాయి. ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నాయి. ఏపీలో రూ.99 అమ్మే బ్రాండ్, బీరు మినహా మిగతా అన్ని రకాల మద్యం బ్రాండ్ల ధరలను పెంచింది ఎక్సైజ్ శాఖ, విదేశీ తయారీ మద్యం, విదేశీ మద్యంపై అదనపు రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ విధించనుంది. రిటైల్ విక్రాయాల మార్జిన్‌ను ఇటీవల 14.5 శాతం నుంచి 20 శాతానికి పెంచిన ప్రభుత్వం తాజాగా మళ్లీ పెంచింది.తాజాగా ఏపీలో మద్యం ధరలు ప్రతీ బాటిల్‌పై రూ.10 పెంచినట్లు ఎక్సైజ్ శాఖమిషనర్ నిశాంత్‌కుమార్‌తెలిపారు. ధర రూ.15 నుంచి రూ.20 వరకు పెరిగినట్లు జరుగుతున్న అసత్య ప్రచారం నమ్మొద్దని కోరారు.బాండ్, సైజ్‌తో సంబంధం లేకుండా ప్రతీ బాటిల్‌పై రూ.10 పెంచినట్లు పేర్కొన్నారు. రూ.99 లిక్కర్, బీర్ల ధరల్లో మాత్రం ఎలాంటి మార్పు లేదని వెల్లడించారు. కొత్త ధరలను మద్యం షాపులన్నీ ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ పెంపు నుంచి అమలులోకి వస్తాయని తెలిపారు.ఇక తెలంగాణలో బీర్ల ధరలు పెంచుతూ ఎక్సైజ్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ధరలు పెంచాలని తయారీ కంపెనీలు ఎప్పటి నుంచో కోరుతున్నాయి. అయితే గత ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రస్తుత ప్రభుత్వం కూడా ఏడాదిగా వాయిదా వేస్తూ వచ్చాయి. చివరకు ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. బీర్లపై 15 శాతం ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. పెరిగిన ధరలు మంగళవారం(ఫిబ్రవరి 11)నుంచే అమలులోకి వస్తాయి. జస్టిస్ జైస్వాల్ కమిటీ సిఫారసుల మేరకు ధరలు పెంచారు. దీంతో రేపటి నుంచి అన్ని బ్రాండ్ల బీర్ల ధరలు 15 శాతం పెరగనున్నాయి.

# కుక్కల దాడిలో జింక పిల్ల మృతి

పల్నాడు దాచేపల్లి మండలం తంగెడ గ్రామ సచివాలయం వద్ద మంగళవారం కుక్కల దాడిలో జింక పిల్ల మృతి చెందింది. తంగెడ అటవీ ప్రాంతం నుంచి జింక పిల్ల గ్రామంలోనికి వచ్చింది. ఈ నేపథ్యంలో మంగళవారం తెల్లవారుజామున గ్రామంలోని కుక్కలు జింక పిల్లపై దాడి చేయడంతో మృతి చెందింది. ఈ మేరకు గ్రామస్థులు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు.

# జగన్, విజయసాయి ... డైరక్ట్ ఫైట్...



విజయవాడ, ఫిబ్రవరి 11, లండన్ ట్రిప్ నుంచి రాగానే ఎన్నికల్లో విజయంపై బోల్డు ధీమా వ్యక్తం చేస్తున్నారు మాజీ ముఖ్యమంత్రి జగన్.. వచ్చే ఎన్నికల్లో గెలిచి ఏకంగా 30 ఏళ్లు అధికారంలో కొనసాగుతానని తన జోస్యం తానే చెప్పేసుకుంటున్నారు. పవర్ పోయి 8 నెలలు కాకుండానే మళ్లీ గెలుస్తాం.. 30 ఏళ్లు నేనే ముఖ్యమంత్రిగా ఉంటానని పాత పాట అందుకున్నారు. వైసీపీ రాష్ట్రాన్ని ఏలుతుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. అక్కడితో ఆగితే బాగుండేదేమో.. కాని ఆ సెల్ఫ్ జాతకం చెప్పుకుంటున్న క్రమంలో ఆయన పార్టీని వీడిన కీలక నేతలు, రాజీనామా చేసిన మాజీ రాజ్యసభ సభ్యుల విశ్వసనీయత గురించి మాట్లాడారు.జగన్ ఆ ప్రెస్‌మీట్లో ముందు తాను చెప్పాలనుకుంది చెప్పేశారు. తర్వాత ఎవరో రిపోర్టర్ అడిగిన ప్రశ్నకు రియాక్ట్ అయిన ఆయన క్రెడిబిలిటీ గురించి లెక్చర్ ఇచ్చారు. అది ఆయన ఉద్దేశపూర్వకంగా మాట్లాడారో? లేకపోతే ఆ ఫ్లోలో అనాలోచితంగా నోరు జారారో కాని అది ఇప్పుడు ఆయనకు బూమరాంగ్ అవుతుంది. జగన్ వ్యాఖ్యలపై అక్రమ ఆస్తుల కేసుల్లో జగన్ సహ నిందితులు, మాజీ ఎంపీలు విజయసాయిరెడ్డి, మోపిదేవి వెంకటరమణలు వెంటనే రియాక్ట్ అయి కౌంటర్ ఇవ్వడంతో.. జగన్ క్రెడిబిలిటీ గురించి మాట్లాడి సెల్ఫ్‌గోల్ చేసుకున్నారన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది.ముఖ్యంగా విజయసాయిరెడ్డి వైసీపీ స్థాపన దగ్గర నుంచి జగన్ వెన్నంటే ఉన్నారు.. అంతకు ముందు జగన్ తండ్రి, తాతల హయాం నుంచి ఆడిటర్ అయిన సాయిరెడ్డికి ఆ కుటుంబంతో అనుబంధం ఉంది. జగన్ లోటుపాట్లు, ఆర్థిక మూలాలు, లావాదేవీల లెక్కలు ఒక ఆడిటర్‌గా సాయిరెడ్డి వేళ్ల మీద ఉంటాయి. వైఎస్ ఫ్యామిలీతో ఉన్న అనుబంధంతో ఆయన మొదటి నుంచి జగన్‌కు వీరవిధేయుడిగానే వ్యవహరిస్తూ వచ్చారు. అక్రమాస్తుల కేసులో జగన్‌తో కలిసి 16 నెలలు రిమాండ్ ఖైదీగా గడిపారు . పార్టీ పదవికి, రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసినప్పుడు కూడా సాయి రెడ్డి ఆయన్ని పల్లెత్తు మాట అనలేదు.రాజకీయాల నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించి, రాజ్యసభ పదవికి రాజీనామా చేసిన సాయిరెడ్డి లోటస్‌పాండ్‌లోని పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఇంటికి వెళ్లడం, దాదాపు 3 గంటల పాటు భేటీ అవ్వడం రాజకీయవర్గాల్లో సంచలనం సృష్టించింది. జగన్, షర్మిలల మధ్య కుటుంబ, రాజకీయ విభేదాలు తీవ్రస్థాయిలో ఉన్న నేపథ్యంలో విజయసాయిరెడ్డి స్వయంగా వెళ్లి షర్మిలను కలవడం రకరకాల చర్చలకు తావిచ్చింది. విజయసాయిరెడ్డిపై అనేక సందర్భాల్లో షర్మిల ఘాటైన విమర్శలు చేశారు. వివేకానందరెడ్డి గుండెపోటుతో మృతి చెందారని విజయసాయి ప్రకటించడంపైనా ఆమె అభ్యంతరం తెలిపారు.అలాంటి షర్మిలతో భేటీ సందర్భంగా విజయసాయి ఏం మాట్లాడి ఉంటారా అన్న ఉత్కంఠ కొనసాగుతున్న సమయంలో షర్మిలే ఆ సస్పెన్స్‌కు తెర దించారు .. విశ్వసనీయత గురించి మాట్లాడిన జగన్‌కు సాయిరెడ్డి కౌంటర్ ఇచ్చిన తర్వాత షర్మిల మీడియా ముందుకొచ్చి ఆయనతో భేటీ సందర్భంగా చర్చకు వచ్చిన అంశాలను ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల వెల్లడించారు. ఈ సందర్భంగా జగన్‌పై ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్‌కు అత్యంత సన్నిహితుడిగా ఫోకస్ అయిన విజయసాయి.. వాస్తవానికి జగన్‌తో ఎన్నో ఇబ్బందులు పడ్డారంట.క్యారెక్టర్ అంటే ఏంటో జగన్ మరిచిపోయారని.. అలాంటి జగన్ క్యారెక్టర్ గురించి పెద్ద పెద్ద డైలాగులు చెబుతున్నారని షర్మిల యద్దేవా చేశారు.. వైఎస్ కోరికకు భిన్నంగా అబద్ధం చెప్పాలని విజయసాయిపై ఒత్తిడి తెచ్చినప్పుడు జగన్ క్యారెక్టర్ అర్థమైందని దెప్పిపొడిచారు. సొంత మేనకోడలు, మేనల్లుడు ఆస్తులు కాజేయాలని జగన్ ఎన్నో కుట్రలు చేస్తున్నారని? తన పిల్లలకు ముఖం చూపించే ధైర్యం జగన్‌కి ఉందా అని ప్రశ్నించారు.అధికారంలో ఉన్నంత కాలం జగన్ అపాయింట్‌మెంట్ దొరకడమే గగనంగా ఉండేది. మంత్రులు, ఎమ్మెల్యేలనే తన ప్యాలెస్ బయట నిలబెట్టేసిన ఆయన.. పరదాల మాటున పనిపాలన సాగించి.. కార్యకర్తలను ఎప్పుడూ పట్టించుకోలేదు. అలా రాచరిక పాలన సాగించిన జగన్ ఓటమి తర్వాత ఇంత కాలానికి వాస్తవ లోకంలోకి వస్తున్నారు. పార్టీ నుంచి పెరిగిపోతున్న వలసలతో బెంబేలెత్తిపోతూ.. వారికి నేనున్నానని భరోసా ఇచ్చేప్రయత్నం చేస్తున్నారు. దానిపై షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.జగన్, షర్మిల లెక్కలు ఎలా ఉన్నా.. ప్రస్తుతం విజయసాయిరెడ్డి ఎపిసోడ్ పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. జగన్ లెక్కలు, బొక్కలు అన్నీ తెలిసిన విజయసాయిరెడ్డి ట్వీట్‌తో జగన్‌కు కౌంటర్ ఇచ్చినప్పుడే అందరూ ఆశ్చర్యపోవాల్సి వచ్చింది. అంతకు ముందే ఆయన షర్మిల నివాసానికి వెళ్లి జగన్ నిర్వాకాలపై ఓపెన్ అయ్యారని తెలిసి ఇప్పుడు వైసీపీ వర్గాలు ఉలిక్కిపడుతున్నాయి. సాయిరెడ్డి రాజీనామా తర్వాత ఒకటొకటిగా వెలుగు చూస్తున్న ఉదంతాలతో ఆయన ఎప్పటి నుంచో జగన్‌పై అసంతృప్తితో ఉన్నారని స్పష్టమవుతుంది. ఇక జగన్‌తో అమీతుమీ తేల్చుకోవడానికి ఆడిటర్ రెడీ అయ్యారన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

# కుంభమేళలో 300 కిలోమీటర్ల ట్రాఫిక్ జామ్

లక్నో, ఫిబ్రవరి 11, (న్యూస్ పల్స్) సంక్రాంతి పండుగ రోజు నుంచి మహా కుంభమేళా మొదలైంది. త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించేందుకు భక్తులు తండోపతండాలుగా తరలి వస్తున్నారు. దీంతో ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే మార్గాల్లో వందల కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జాం ఏర్పడింది. భారీ ట్రాఫిక్ జామ్‌ల కారణంగా మహా కుంభమేళాకు వెళ్లే వేలాది మంది భక్తులు రహదారులపై తిండి నీళ్లు లేక నానాయాతన పడుతున్నారు. మీడియా నివేదికల ప్రకారం, నిలిచిపోయిన వాహనాల క్యూ 300 కిలోమీటర్ల వరకు విస్తరించి ఉన్నట్లు తెలుస్తోంది. వసంత పంచమి నాడు అమృత స్నాన సమయంలో జరిగిన తొక్కిసలాటలో మరణాల తరువాత ఇప్పుడు కుంభమేళాలో జనసమూహం తగ్గవచ్చని ఊహాగానాలు వచ్చాయి. కానీ ఇప్పుడు పరిస్థితి దీనికి విరుద్ధంగా కనిపిస్తోందిజ ఎందుకంటే ప్రతిరోజూ లక్షలాది మంది పవిత్ర స్నానం కోసం ప్రయాగ్‌రాజ్ వైపు వెళుతున్నారు.ట్రాఫిక్‌ను నియంత్రించడం కష్టమని భావించిన పోలీసులు, యుపి, పొరుగున ఉన్న మధ్యప్రదేశ్‌లోని అనేక జిల్లాల్లో ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే రహదారిపై వాహనాల రాకపోకలను నిలిపివేశారు. సమాచారం ప్రకారం.. "ఈ రోజు ప్రయాగ్‌రాజ్ వైపు వెళ్లడం అసాధ్యం ఎందుకంటే 200–300 కిలోమీటర్ల పొడవునా ట్రాఫిక్ జామ్ ఉంది" అని పోలీసులు తెలిపారు. శని, ఆదివారాలు సెలవు దినాలు కావడంతో రద్దీ కారణంగా ఈ జామ్ ఏర్పడిందని ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (రేవా జోన్) సాకేత్ ప్రకాష్ పాండే తెలిపారు. కొన్ని రోజుల్లో పరిస్థితి మెరుగుపడే అవకాశం ఉందని, ప్రయాగ్‌రాజ్ పరిపాలన సమన్వయంతో మాత్రమే వాహనాలను అనుమతిస్తున్నట్లు ఆయన అన్నారు. "వాహనాలు 48 గంటలుగా నిలిచిపోయాయని చెబుతున్నారు. 50 కిలోమీటర్ల దూరాన్ని కవర్ చేయడానికి దాదాపు 10 నుండి 12 గంటలు పడుతోంది." అని ట్రాఫిక్‌లో చిక్కుకున్న ఒక వ్యక్తి తెలిపారువారణాసి, లక్నో, కాన్పూర్ నుండి ప్రయాగ్‌రాజ్ వెళ్లే మార్గాల్లో 25 కిలోమీటర్ల పొడవునా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కుంభమేళా జరుగుతున్న నగరం లోపల కూడా దాదాపు ఏడు కిలోమీటర్ల పొడవునా జనసందోహం నెలకొంది. ఢిల్లీ, ముంబై, రాజస్థాన్, గుజరాత్ మొదలైన రాష్ట్రాల నుండి వచ్చే భక్తులు రద్దీలో చిక్కుకున్నారు. అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) కుల్దీప్ సింగ్ మాట్లాడుతూ.. జాతర స్థలానికి పెద్ద సంఖ్యలో వాహనాలు చేరుకోవడమే ఈ జామ్‌కు కారణమని అన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండటానికి, ప్రయాగ్‌రాజ్ సంగం రైల్వే స్టేషన్‌ను మూసివేశారు. ఇక్కడ గమనించవలసిన విషయం ఏమిటంటే ప్రయాగ్‌రాజ్ జంక్షన్ మూసివేశారని ప్రచారం జరుగుతుంది. ప్రయాగ్‌రాజ్ సంగం స్టేషన్ వెలుపల భారీ రద్దీ కారణంగా, ప్రయాణీకులు స్టేషన్ నుండి బయటకు రావడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందువల్ల భక్తుల భారీ రద్దీని దృష్టిలో ఉంచుకుని దానిని మూసివేయాలని నిర్ణయించినట్లు రైల్వే అధికారి కుల్దీప్ తివారీ తెలిపారు.ఇతర రాష్ట్రాల నుండి ప్రయాగ్‌రాజ్‌కు వచ్చే ప్రయాణికులు భయపడవద్దని రైల్వేలు స్పష్టం చేశాయి. మహా కుంభమేళా దృష్ట్యా, సాధారణ , ప్రత్యేక రైళ్లు నడుస్తున్నాయి. ప్రయాగ్‌రాజ్ నగరంలో సంగం స్టేషన్‌తో సహా మొత్తం 9 రైల్వే స్టేషన్లు ఉన్నాయి. దీనితో పాటు ప్రయాగ్‌రాజ్ సంగం స్టేషన్ మినహా మిగిలిన ఎనిమిది స్టేషన్ల నుండి రైళ్ల రాకపోకలు కొనసాగుతున్నట్లు రైల్వే స్పష్టం చేసింది

# సమ్మర్ లో నీటి కష్టాలు తప్పవా

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 11,** సమ్మర్ వచ్చిందంటే చాలు హైదరాబాద్ నగరవాసులను నీటి కష్టాలు వెంటాడుతాయి. భూగర్భ జలాలు అడుగంటి పోతుండటంతో ప్రతి ఏడాది ఇదే పరిస్థితి ఉంటుంది. ఆసారి కూడా సమ్మర్‌లో నేటి కష్టాలు తప్పేలా లేవు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అత్యధిక ప్రాంతాల్లో గత ఏడాదికంటే భూగర్భ జలాలు గణనీయంగా తగ్గాయి. గ్రేటర్ పరిధిలో అవుటర్ రింగ్ రోడ్డు వరకు 53 ప్రదేశాల్లో భూగర్భ జలాల వివరాలను తెలంగాణ ప్రభుత్వ భూగర్భజల వనరులశాఖ విశ్లేషించింది. ఈ విశ్లేషణలో గతేడాది జనవరి కంటే ఈ ఏడాది జనవరిలో భూగర్భ జల మట్టాలు 1.33 మీటర్లు తక్కువగా ఉన్నట్లు తేలింది. నగర వ్యాప్తంగా 53 ప్రాంతాల్లో విశ్లేషించగా.. 33 ప్రాంతాల్లో భూగర్భజలాలు తగ్గాయి. 2024 జనవరి కంటే జలాలు అడుగంటిపోగా.. మరో 20 ప్రాంతాల్లో మెరుగ్గా ఉన్నట్లు వెల్లడించారు. జనవరి చివరి నాటికి నగరంలో సగటున 9.46 మీటర్ల లోతున భూగర్భ జలాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. శివారు ప్రాంతాల్లో మాత్రం భూగర్భ జలాలు పెరిగాయి. మెయిన్ సిటీలో మాత్రం గణనీయంగా తగ్గాయి. 2024 డిసెంబరు, ఈ ఏడాది జనవరి చివరి నాటికి హైదరాబాద్ నగరంలో 0.58 మీటర్ల మేర భూగర్భ జలాలు తగ్గినట్లు గుర్తించారు. రికార్డు స్థాయిలో కూకట్‌పల్లి ప్రాంతంలో 25.9 మీటర్ల లోతుకు భూగర్భ జలాలు పడిపోయాయి. ఆ తర్వాత స్థానంలో 24.71 మీటర్ల లోతుతో మల్కాజిగిరి రెండో స్థానంలో ఉంది. 20.08 మీటర్లతో ఎస్సార్ నగర్ మూడో స్థానంలో ఉంది.ఈ ప్రాంతాలతో పాటుగా.. ఎర్రగడ్డ, యాప్రాల్, ఫతేనగర్, దూలపల్లి, శంబీపూర్, చెంగిచెర్ల, చాంద్రాయణగుట్ట, మేడిపల్లి, హస్మత్‌పేట, గుండ్ల పోచంపల్లి, ఉప్పల్, పటాన్‌చెరు, రామచంద్రాపురం, మేడిపల్లి, జీడిమెట్ల, కుత్బుల్లాపూర్‌లలో పదిమీటర్లు కంటే ఎక్కువ లోతున భూగర్భ జలాలు పడిపోయినట్లు తెలిపారు. ఫిబ్రవరి నెలలోనే ఇంత లోతున భూగర్భ జలాలు ఉంటే.. ఎండలు ముదిరితే మరింత లోతుకు వెళ్లే ప్రమాదం ఉందని నిపుణలు అంటున్నారు. వీటిని బట్టి ఈసారి నగరవాసులకు నీటి కష్టాలు తప్పేలా కనిపించటం లేదని చెబుతున్నారు.

# బీసీ కార్డుతో వస్తున్న గులాబీ నేత

**మెదక్‌ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 11,**బీసీ కులగణన అంశాన్ని అస్త్రంగా మల్చుకునే ప్రయత్నం చేస్తోందట బీఆర్ఎస్.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ..చట్టపరంగా కుదరకపోతే..పార్టీ పరంగా ఇస్తామంటూ చెప్తోంది. అయితే కులగణన ప్రక్రియనే సరిగ్గా జరలేదని..రీసర్వే చేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. బీసీ జనాభాను ఐదున్నరశాతం తగ్గించారని, దాదాపు 22 లక్షల మంది ఉన్నవారిని లేనట్లుగా చూపించారని ఆరోపిస్తున్నారు బీఆర్ఎస్ నేతలు.ఇదే అంశాన్ని హైలెట్ చేయాలని ఫిక్స్ అయిందట గులాబీ పార్టీ. అందుకే ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బీసీ నేతలతో వరుసగా భేటీ అవుతూ..కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన మాటను తప్పిందని ఎక్స్‌పోజ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు.

అందులో భాగంగా కామారెడ్డి వేదికగా బీసీ సభ నిర్వహించి..సమరం శంఖం పూరించబోతుందట. ఈ సభకు గులాబీ దళపతి కేసీఆర్ హాజరు కాబోతున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.కులగణనతో తమకు ఎంతో మైలేజ్ వస్తుందని హస్తం పార్టీ నేతలు భావిస్తే.. అంతా తప్పుల తడక అని ప్రతిపక్షాలతో పాటు బీసీ సంఘాలు గళమెత్తుతున్నాయి. దీంతో రాజకీయమంతా బీసీ జనాభా చుట్టే తిరుగుతోంది. కులగణన, బీసీ రిజర్వేషన్ల అంశాలు ప్రతిపక్షాలకు అస్త్రంగా మారాయి. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ బీసీ కులగణను పొలిటికల్ ఎజెండాగా మార్చుకుంటుంది.

కులగణన సర్వే రిపోర్ట్ ఓ చిత్తు కాగితంతో సమానమని, ఈ మాట కాంగ్రెస్ ఎమ్మెల్సీనే స్వయంగా చెప్పారని రేవంత్ సర్కార్‌ను కార్నర్ చేస్తున్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపిస్తున్నారు.

ఈ క్రమంలోనే పార్టీ బీసీ నేతలతో సమావేశమై చర్చించారు. కులగణనపై సాకులు చెప్పొద్దని..రీ సర్వే చేయించాలని డిమాండ్ చేశారు.అయితే ఇన్నాళ్లు సైలెంట్‌గా ఉండి, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను గమనిస్తున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్..బీసీ కులగణన అంశంతోనే మళ్లీ ప్రజాక్షేత్రంలోకి వచ్చేందుకు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్నికలకు ముందు కామారెడ్డి వేదికగానే బీసీ డిక్లరేషన్‌ను ప్రకటించింది కాంగ్రెస్ పార్టీ. అదే కామారెడ్డి వేదికగా బీసీ రిజర్వేషన్లు, కులగణన అంశంపై పోరు మొదలు పెట్టేందుకు బీఆర్ఎస్ ప్లాన్ చేస్తోంది. ఈ నెలాఖరులో కామారెడ్డిలో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు కసరత్తు చేస్తోంది కారు పార్టీ.కామారెడ్డి బీసీ ఆందోళన సభకు అధినేత కేసీఆర్ హాజరవ్వనున్నారని, అక్కడి నుంచే ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై సమర శంఖం పూరిస్తారని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి.

అన్నీ గంభీరంగా గమనిస్తున్నానని, తాను కొడితే మామూలుగా ఉండదని చెప్పిన కేసీఆర్..కామారెడ్డి నుంచి సింహగర్జన స్టార్ చేయనున్నారట.సభ పెడితే బీసీ కులగణనపై నిరసన తెలపడంతో పాటు..కేసీఆర్ రంగంలోకి దిగితే స్థానిక సంస్థల్లో పార్టీకి లాభం చేకూరుతుందని కేటీఆర్ సహా ముఖ్యనేతలంతా భావిస్తున్నారట. అందుకే సార్ రంగంలోకి దిగబోతున్నారని చెబుతున్నారు గులాబీ పార్టీ లీడర్లు.

బీసీ సభతో కేసీఆర్ పొలిటికల్‌గా యాక్టీవ్ అయితే..ఇప్పుడున్న పరిస్థితుల్లో బీఆర్ఎస్‌కు చాలా ప్లస్ అవుతుందంటున్నారు పార్టీ నేతలు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని..గులాబీ దళపతి పొలిటికల్ పిచ్‌లోకి దిగడానికి ఇదే సరైన టైమ్ అని భావిస్తున్నారు. బీసీ సభ తర్వాత కేసీఆర్ పోరు ఎలా

# ఉపఎన్నికలకు సిద్ధమౌతున్న పార్టీలు

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి:** ఫిబ్రవరి 11 తెలంగాణలో ఫిరాయింపు ఎమ్మెల్యేల స్టోరీ క్లైమాక్స్‌కు చేరినట్లే కనిపిస్తోంది. బీఆర్ఎస్ పార్టీలో గెలిచి..కాంగ్రెస్ గూటికి చేరిన జంపింగ్ ఎమ్మెల్యేలపై న్యాయపోరాటం చేస్తోంది కారు పార్టీ. అందులో భాగంగానే సుప్రీంకోర్టులో వరుస విచారణలు జరుగుతున్నాయి. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ టైమ్ కావాలంటూ గడువు కోరడంతో ఇప్పటికే ఓసారి సీరియస్ అయింది. రీజనబుల్ టైమ్‌పై మరోసారి అసెంబ్లీ స్పీకర్‌పై ప్రశ్నలు కురిపించింది.బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారి ఇప్పటికే పది నెలలు పూర్తయ్యింది. అయినా స్పీకర్ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో..పది నెలల సమయం రీజనబుల్ టైమ్ కాదా అని క్వశ్చన్ చేసింది సుప్రీంకోర్టు. ఆ తర్వాత మిగతా విచారణను ఈ నెల 18కి వాయిదా వేసింది. ఈ క్రమంలో 18న జరగబోయే వాదనలపై ఉత్కంఠ నెలకొంది. బీఆర్ఎస్ మాత్రం నెక్స్ట్ హియరింగ్‌లో సుప్రీంకోర్టు ఫైనల్ జడ్జిమెంట్ ఇస్తుందని భావిస్తోంది. ఆ పది మంది ఎమ్మెల్యేలపై వేటు పక్కా..ఉప ఎన్నికలు కూడా ఖాయం అంటూ ధీమాతో ఉంది.చట్ట ప్రకారం స్పీకర్ నిర్ణయాధికారానికి కాల పరిమితి లేదు. అందుకే ఫిరాయించిన ఎమ్మెల్యేలపై ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా పెండింగ్‌లో పెడుతూ వస్తున్నారు స్పీకర్. అయితే గతంలో సుప్రీంకోర్టు జోక్యంతో చాలా రాష్ట్రాల్లో పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకున్నారు. ఇప్పుడు తెలంగాణలోనూ ఇదే రిపీట్ కాబోతోందా అన్న చర్చ సాగుతోంది.అటు ఫిరాయింపుదారులపై వేటు పడుతుందని..ఉప ఎన్నికలకు రెడీగా ఉండాలంటూ క్యాడర్‌కు ఇప్పటికే పిలుపునిచ్చారు. మాజీమంత్రి కడియం శ్రీహరి లేటెస్ట్ కామెంట్స్ చూస్తే..ఫిరాయింపు ఎమ్మెల్యేలు కూడా ఉప ఎన్నికలకు మానసికంగా సిద్ధమవుతున్నట్లే కనిపిస్తోంది. దీంతో పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేస్తారా..లేక సుప్రీంకోర్టు నిర్ణయం కోసం వేచి చూస్తారా అన్నది ఆసక్తి రేపుతోందిబీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌కు వెళ్లిన పది మంది ఎమ్మెల్యేలపైన అనర్హత వేటు వేయాలని గులాబీ పార్టీ వరుస పిటిషన్లు దాఖలు చేసింది. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డితో పాటు వివేకానంద గౌడ దాఖలు చేసిన రెండు పిటిషన్లతో పాటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ఒక పిటిషన్ దాఖలు చేశారు. గతంలో పాడి కౌశిక్ రెడ్డి, వివేకా కలిసి పార్టీ ఫిరాయించిన ముగ్గురు ఎమ్మెల్యేలపై పిటిషన్ వేయగా.. మరో ఏడుగురి పేర్లను జత చేసి కేటీఆర్ మరో పిటిషన్ దాఖలు చేశారు. ఆ రెండు పిటిషన్లను జత చేసి సుప్రీంకోర్టు విచారిస్తోంది.అయితే స్పీకర్‌ను సుప్రీంకోర్టు ఆదేశించే అవకాశం ఉందా..అందుకు రాజ్యాంగం నిబంధనలు ఒప్పుకుంటాయా అన్నదే చర్చనీయాంశం అవుతోంది. నిర్ణీత సమయంలో అనర్హత పిటిషన్లపై స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని న్యాయస్థానాలు ఆదేశించవచ్చా? లేదా? అన్న విషయంలో భిన్నాభిప్రాయాలున్నాయి.గతంలో మణిపూర్ ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించిన కేసులో 4 వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. మహారాష్ట్ర ఎమ్మెల్యేల కేసులో మాత్రం అనర్హత పిటిషన్లపై స్పీకర్ లిమిటెడ్ సమయంలో నిర్ణయం తీసుకోవాలని సూచించిందే తప్ప నిర్దిష్ట ఆదేశాలేమీ ఇవ్వలేదు.ఇక, మరో కేసులో అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకునే బాధ్యతలు స్పీకర్‌కు అప్పగించాలా? లేదా? అన్న విషయంపై పార్లమెంటే పునరాలోచించాలని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ఇలా వివిధ కేసుల్లో సుప్రీంకోర్టు వేర్వేరు అభిప్రాయాలు, తీర్పులు ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణ ఎమ్మెల్యేల కేసు విషయంలో ఎలాంటి ఆదేశాలు వెలువడుతాయోనన్న చర్చ సాగుతోంది.గులాబీ నేతలు అయితే పది స్థానాలకు ఉప ఎన్నికలు ఖాయమన్న భావనలో ఉన్నారు. కేసీఆర్ కూడా ఉపఎన్నికలు ఖాయమని డిసైడ్ అయ్యారట. అందుకే త్వరలో ప్రజాక్షేత్రంలోకి రావాలని భావిస్తున్నట్లు టాక్. ఈ నెలాఖరులోగా బహిరంగ సభకు కూడా ప్లాన్ చేస్తున్నారు. ఇదే విషయాన్ని జహీరాబాద్ కార్యకర్తల భేటీలో చెప్పారు గులాబీ బాస్. అంతేకాదు కామారెడ్డి వేదికగా బీసీ బహిరంగ సభ పెట్టి..ఆ తర్వాత వరుస సభలు, సమావేశాలు నిర్వహించాలని భావిస్తున్నారట.ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎన్నికలు వస్తే ఫలితాలు తమకే అనుకూలమని అంచనా వేస్తున్నారట గులాబీ నేతలు. అందుకే బైపోల్స్‌కు సై అంటున్నారు. గతంలో ఉప ఎన్నికల వచ్చినప్పుడు తాము గెలిచిన సందర్భాలను గుర్తు చేస్తున్నారు.రాజకీయ పరిస్థితులు, ప్రభుత్వ స్కీమ్‌ల అమలుపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత తమకు కలిసి వస్తుందని బీఆర్ఎస్ లెక్కలు వేసుకుంటోంది. కాంగ్రెస్ మాత్రం బైపోల్స్ ఎందుకు వస్తాయంటోంది. అయితే లీగల్ అంశాలతో పాటు స్పీకర్‌కు ఉన్న అధికారాలను బేస్ చేసుకుని ఉప ఎన్నికలు రావని రేవంత్ సర్కార్ ధీమాగా ఉన్నట్లు తెలుస్తోంది.ఫిరాయింపు ఎమ్మెల్యేలపై పలు సందర్భాల్లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను పరిశీలించిన కాంగ్రెస్ పెద్దలు.. బై ఎలక్షన్స్ అన్న ముచ్చటే ఉండదని భావిస్తున్నారట. చూడాలి మరి బీఆర్ఎస్ ఆశించినట్లు ఉపఎన్నికలు రాబోతున్నాయా? లేక కాంగ్రెస్ ధీమాకు తగ్గట్లు సుప్రీం ఆదేశాలు ఉండే

# టెస్టుల పేరుతో దోపిడీ...

**వరంగల్ ప్రజాబలం ప్రతినిధి:ఫిబ్రవరి 11,** తెలంగాణలోని పలు ఆస్పత్రుల తీరు రోజురోజుకూ వివాదాస్పదంగా మారుతోంది. కొందరు డాక్టర్లు పేదలను దోపిడీ చేస్తున్నారు. డయాగ్నస్టిక్ సెంటర్లు, ఆర్ఎంపీలతో కుమ్మక్కై కమీషన్లు దండుకుంటున్నారు. అవసరం టెస్టులు చేస్తున్నారు. మందులు అంటగడుతున్నారు.ఇన్నాళ్లు డాక్టర్ల దగ్గరకు వెళ్తే రోగం నయం అయ్యేది. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. వారు చేసే పనులు చూసి రోగులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ఆసుపత్రుల్లో అడుగు పెట్టగానే రకరకాల పరీక్షలు చేయడం, అవసరం లేకున్నా మందులు రాయడం, ఆపరేషన్లు చేస్తూ దోపిడీ చేస్తున్నారు. దీంతో హెల్త్ కార్డు ఉన్నవారు, డబ్బున్న వారు మాత్రమే ఆసుపత్రులకు వెళ్లే పరిస్థితులు ఎర్పడ్డాయి.పేదలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్తే.. ఉన్న ఆస్తులు, అవయవాలు అమ్ముకోవాల్సిన దుస్థితి నెలకొంది. కొందరు ప్రైవేట్ డాక్టర్లు కమీషన్లకు కక్కుర్తిపడి అవసరం లేకున్నా.. ప్రైవేటు డయాగ్నస్టిక్ సెంటర్లకు పరీక్షలకు సిఫార్సు చేస్తున్నారు. పక్కా ప్లాన్ ప్రకారం దోపిడీ చేస్తున్నారు. అటు పట్టించుకునే వారు లేక.. డయాగ్నస్టిక్ సెంటర్లు కూడా ఎక్కువ రేట్లు వసూలు చేస్తూ.. డబ్బులు లాగేస్తున్నారు.ఉదాహరణకు.. ఒక రోగి ఆర్ఎంపీ దగ్గరకు వెళ్తే.. అతను ఓ ప్రైవేట్ ఆస్పత్రికి రెఫర్ చేస్తారు. అందుకు సదరు ఆస్పత్రి వారు ఈ ఆర్ఎంపీకి కమీషన్ ఇస్తారు. అక్కడికి వెళ్లాక డాక్టర్ చూసి.. టెస్టులు రాస్తారు. సదరు డయాగ్నస్టిక్ సెంటర్‌కు వెళ్లాలని సూచిస్తారు. ఆ డయాగ్నస్టిక్ సెంటర్ నిర్వాహకులు ఈ డాక్టర్‌కు కమీషన్ ఇస్తారు. వచ్చాక మళ్లీ మందుల పేరుతో బాదేస్తారు. ఇలా ఆర్ఎంపీ దగ్గర్నుంచి మొదలుపెట్టి.. మెడికల్ షాపు వరకు నిలువు దోపిడీ చేస్తున్నారు.మెడికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం.. ప్రతి ఆస్పత్రిలో వైద్యుల ఫీజు, రోగ నిర్ధారణ పరీక్షల ఫీజుల వివరాలు రాసిన బోర్డులు పెట్టాలి. అవి రోగులకు కనిపించేలా ఉండాలి. అలా చేయని ఆసుపత్రులు, క్లినిక్‌లు, స్కానింగ్ కేంద్రాలపై వైద్యారోగ్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవచ్చు. కానీ అధిక చార్జీల వసూలు కట్టడి అంశం చట్టంలో లేదు. ఇది ప్రైవేట్ ఆస్పత్రులకు వరంగా మారింది.హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ ఆస్పత్రి డబ్బుల కోసం మరీ దిగజారిపోయింది. మృతదేహానికి ఏకంగా 2 రోజులు ట్రీట్‌మెంట్ చేశారు. దీనిపై మీడియాలో కథనాలు రావడంతో.. మంత్రి దామోదర రాజనర్సింహా ఆగ్రహం వ్యక్తం చేశారు. విచారణకు ఆదేశించారు. దీంతో మదీనాగూడ సిద్ధార్థ ఆస్పత్రిలో అధికారులు తనిఖీలు చేశారు. రంగారెడ్డి జిల్లా డీఎంహెచ్ఓ ఆధ్వర్యంలో తనిఖీలు జరిగాయి. ఇలా ఎన్నో ఆస్పత్రులు పేదలను దోచుకు తింటున్నాయి.

## చెరువులో వ్యక్తి గల్లంతు

**షాద్ నగర్ రంగారెడ్డి ప్రజాబలం ప్రతినిధి:** జిల్లా కొత్తూరు మండలం జేపీ దర్గా సమీపం లోని చెరువు లో పడి వ్యక్తి గల్లంతు అయ్యాడు. మెల్లగూడ గ్రామపంచాయతీ కి చెందిన రాజు సోమవారం సాయంత్రం చేపలు పట్టడానికి చెరువులోకి దిగి గల్లంతు అయ్యాడు. చెరువు ఒడ్డు న రాజు బట్టలు గుర్తించారు స్థానికులు. మృతదేహం వెలికి తియ్యడానికి ఫైర్ సిబ్బంది తో పాటు కొత్తూరు పోలీసులు మంగళవారం ఉదయం ప్రయత్నించారు.

# సౌత్ ను కూడగడుతున్న రేవంత్...



దేశవ్యాప్తంగా రాజకీయ పరిస్థితుల్లో మార్పులు వస్తున్నాయి. అంతర్జాతీయంగా భారత పరపతి పెరుగుతున్నప్పటికీ.. స్వదేశంలోనే వివక్ష రాజ్యమేలుతోంది. 'సొమ్మొకడిది సోకకడిది' అన్నట్లు.. దక్షిణాది రాష్ట్రాల నుండి అధికంగా లాభాలు పొందుతున్న కేంద్ర ప్రభుత్వం.. కేటాయింపుల్లో మాత్రం ఈ రాష్ట్రాలకు మొండి చేయి చూపిస్తోంది. అంతేకాదు, దేశం అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ఎంతో త్యాగం చేసిన దక్షిణ భారతదేశంలో ఇప్పుడు జనాభా క్షీణిస్తోంది. ఇది, రాజకీయ ప్రాతినిధ్యంలోనూ దక్షిణాదికి నష్టం తెచ్చేలా ఉంది. జనాభా ఆధారంగా పార్లమెంటరీ సీట్ల పునర్విభజన గురించి కూడా రేవంత్ ఆందోళన వ్యక్తం చేశారు. కుటుంబ నియంత్రణ విధానాలు, సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలు ఇప్పుడు ప్రతికూల స్థితిలో ఉన్నాయి. అలాంటిది, జనాభా ప్రాతిపదికన పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టి దక్షిణాదిని శిక్షించడానికి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందన్నది రేవంత్ వ్యాఖ్యల్లో తెలుస్తోంది.తెలంగాణ లాంటి ఆర్థికంగా బలంగా ఉన్న రాష్ట్రాలకు.. ముఖ్యంగా, దక్షిణాది రాష్ట్రాలకు.. బిజెపి పాలనలో లేని రాష్ట్రాలకు.. కేంద్ర బిజెపి ప్రభుత్వం మద్దతు ఇవ్వడం లేదని రేవంత్ రెడ్డి అడుగుతున్న పశ్న. తెలంగాణ వ1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థను సాధించడం కారణంగా.. మొత్తం దేశానికి ప్రయోజనం చేకూరుతుందనే వాదన మధ్య.. ఈ ప్రయత్నంలో తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం సహకరించకపోవడం కుట్రలో భాగంగానే చూడాల్సి వస్తుంది. ఇలా, కేంద్ర విధానాలకు సంబంధించి దక్షిణాదిలో పెరుగుతున్న ఆందోళనలపై ఇటీవల కాలంలో దక్షిణాది రాష్ట్రాలు చర్చిస్తూనే ఉన్నాయి. ఇప్పుడు, రేవంత్ వ్యాఖ్యల తర్వాత.. దక్షిణాది రాష్ట్రాల రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకోవడానికి.. వాటి మధ్య ఎక్కువ స్వయంప్రతిపత్తి, సహకారం ఉండాలనే పిలుపు వస్తోంది.నిజానికి, జనాభా ప్రకారం పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన జరిగితే.. దక్షిణాది రాష్ట్రాల్లో లోక్‌సభ స్థానాలు తగ్గుతాయి. దీని వల్ల, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో గెలిచే సీట్లతోనే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవచ్చు. కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి దక్షిణాది రాష్ట్రాలపై ఆధారపడాల్సిన అవసరమే పార్టీలకు ఉండదు. అందుకే, జనాభా లెక్కల ప్రకారం కాకుండా.. ప్రతి రాష్ట్రానికీ 50% సీట్లు పెంచాలని సీఎం రేవంత్ డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్, డైరెక్ట్‌గా ప్రధాని మోడీతోనే డిస్కస్ చేసినట్లు తెలుస్తోంది. నిజానికి, జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేయాలని కేంద్రం ఆలోచిస్తున్నట్లు ఎప్పటి నుండో నివేదికలు వెలువడుతున్నాయి దక్షిణాది రాష్ట్రాల్లో నియోజవర్గాలు తగ్గుతాయనే ఆందోళన పెరిగింది. నియోజకవర్గాల పునర్విభజన కారణంగా, దక్షిణాదితో పోలిస్తే ఎక్కువ లోక్‌సభ స్థానాలు, ఎక్కువ జనాభా ఉన్న ఉత్తర భారత రాష్ట్రాలకు వెళతాయి. అది ఉత్తరాదికి రాజకీయ ప్రయోజనాన్ని ఇస్తుంది. ఇక, కొత్త జన గణన తర్వాత జరగాల్సిన డీలిమిటేషన్ ప్రక్రియ, లోక్‌సభ నియోజకవర్గాలు తక్కువగా ఉండటం వల్ల జాతీయ నిర్ణయాధికారంలో దక్షిణాది రాష్ట్రాల ప్రభావం తగ్గిపోతుందనే భయం బలంగా ఉంది. అందుకే, దక్షిణాది రాష్ట్రాల సీఎంలైన ఏపీ సీఎం చంద్రబాబు, తమిళనాడు సీఎం స్టాలిన్ ఇటీవల కాలంలో పిల్లల్ని ఎక్కువగా కనాలని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ఇద్దరు సీఎంలు చేసిన విజ్ఞప్తులకు కర్ణాటక, తెలంగాణ, కేరళల నుండి కూడా మద్దతు లభించింది.దక్షిణాది రాష్ట్రాలు ఇప్పటికే పార్లమెంటులో? కేంద్ర నిధుల పంపిణీలో జనాభా సంఖ్యల ఆధారంగా ఇచ్చే పక్షపాత ధోరణిని విమర్శిస్తున్నాయి. అందుకే, జనాభాను పెంచే లక్ష్యంతో దక్షిణాది రాష్ట్రాలు సమర్థవంతంగా పనిచేయడానికి చర్యలు కూడా తీసుకుంటున్నాయి. భారతదేశంలో వృద్ధాప్య జనాభా పెరగరడం, సంతానోత్పత్తి రేటు తగ్గిపోవడాన్ని ఇటీవలి డేటా స్పష్టం చేస్తోంది. దీని ప్రకారం, 2050 నాటికి, ప్రతి ఐదుగురిలో ఒకరు 60 ఏళ్లు పైబడి ఉంటారని తెలుస్తోంది. దక్షిణాది రాష్ట్రాల్లో అయితే ఇది మరింత ఎక్కువగా జరుగుతున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి.సంవత్సరాలుగా, దక్షిణాది రాష్ట్రాలు వారి మొత్తం సంతానోత్పత్తి రేటు క్రమంగా తగ్గిపోతున్నట్లు గమనించాయి. ఇది సాధారణ స్థాయి కంటే మరింత దిగువకు పడిపోవడంతో ఆందోళనలు పెరుగుతున్నాయి. సంతానోత్పత్తి జాతీయ సగటు రేటు 2.0 కాగా, తెలంగాణలో అది 1.8 గా ఉంది. అదే ఆంధ్రప్రదేశ్‌లో అది 1.7గా ఉంది. ఇక, దక్షిణాది రాష్ట్రాల్లో సంతానోత్పత్తి రేటు 1.6 వద్ద జాతీయ సగటు 2 కంటే కొంచెం తక్కువగా ఉంది. సంతానోత్పత్తి రేటు 1.8 కంటే తక్కువగా ఉంటే సంబంధిత దేశ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల మీద ప్రభావం చూపుతుందని ముంబయ్‌లోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పాపులేషన్ సైన్సెస్ కూడా చెబుతోంది.15వ ఆర్థిక సంఘం సిఫార్సు చేసిన స్థాయిలతో పోల్చితే గత కొన్నేళ్లుగా రాష్ట్రాలకు ఇచ్చిన డెవల్యూషన్ చాలా తక్కువగా ఉందని దక్షిణాది రాష్ట్రాలు ఎప్పుడూ ఫిర్యాదు చేస్తూనే ఉన్నాయి. అలాగే, తక్కువ జనాభా, ఆర్థికంగా బలమైన దక్షిణాది రాష్ట్రాలకు అధికార వికేంద్రీకరణలో కూడా వాటా తక్కువగా ఉంది. అయితే, ఈ కొలమానాల్లో బలహీనంగా ఉన్న ఉత్తరాది రాష్ట్రాలు కేంద్ర పన్నుల్లో ఎక్కువ వాటాను పొందుతాయి. నిజానికి, దక్షిణాది రాష్ట్రాల్లో ఉన్న19.6% జనాభా నుండి దేశానికి 30% కంటే ఎక్కువ ఉఆఖతో గణనీయమైన సహకారం అందిస్తున్నారు.దక్షిణాది రాష్ట్రాలు 11వ ఆర్థిక సంఘం కింద 21% వాటా కేటాయిస్తే.. అది, 15వ ఆర్థిక సంఘం కింద కేవలం 15.8%కి పన్ను పంపిణీలో తమ వాటాను తగ్గించాయి. ఇది, 2011 జనాభా లెక్కల ఆధారంగా జరగడం వల్ల దక్షిణాది రాష్ట్రాలు సెంట్రల్ పూల్‌లో తమ ఆదాయ వాటాను కోల్పోయాయి. కాబట్టి, లోక్‌సభ స్థానాల విభజనపై ఉన్న సందేహాలను కేంద్రం పరిష్కరించాలనే డిమాండ్లు వస్తున్నాయి దక్షిణ భారత రాష్ట్రాలు కుటుంబ నియంత్రణ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నాయి. జనన నియంత్రణ చర్యల నుండి మహిళలకు విద్య అందించడం వరకు, జనాభా స్థిరీకరణలో దక్షిణ భారత రాష్ట్రాలు ముందంజలో ఉన్నాయి. పని చేసే వయస్సున్న జనాభా తగ్గిపోవడం వల్ల? ఆర్థిక వ్యవస్థలో సహకరించే వారి సంఖ్య తగ్గిపోతుంది. పెన్షనర్లు, ఆరోగ్య భద్రత అవసరమయ్యే వృద్ధుల నిష్పత్తి పెరుగుతూ? యువత తగ్గిపోతే ఇది కుటుంబాలపై, ప్రభుత్వాలపై ఆర్థిక ఒత్తిడిని కలిగిస్తుంది.ఉత్తర భారత రాష్ట్రాలు తమ జనాభాను నియంత్రించడానికి ఏమీ చేయట్లేదన్నది నివేదికలు చెబుతున్న మాట. కానీ, కుటుంబ నియంత్రణ చర్యలను అమలు చేసినందుకు దక్షిణాది రాష్ట్రాలకు ఇప్పుడు సమస్యలు వస్తున్నాయి. ఇక, మోడీ ప్రభుత్వం చెబుతున్నట్లు నియోజకవర్గాల పునర్విభజన జనాభా ప్రాతిపదికనే జరిగితే? దక్షిణాది రాష్ట్రాలు అటు ఆర్థికంగానూ.. ఇటు రాజకీయంగానూ.. తీవ్రమైన నష్టం ఎదుర్కోవాల్సి ఉంటుంది. అందుకే, కేరళ, తమిళనాడు, కర్నాటక, ఏపీ, తెలంగాణతో పాటు.. పుదుచ్చేరీ ప్రజలు కూడా ఏకం కావాలనే పిలుపునిచ్చారు సీఎం రేవంత్.కేరళలో రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగం దేశవ్యాప్తంగా సంచలనాత్మక చర్చను లేవనెత్తింది. దక్షిణాది ఐక్యత ఎంత ముఖ్యమో వివరిస్తూ, రేవంత్ చేసిన వ్యాఖ్యలు, ఈ రాష్ట్రాలు కలిసికట్టుగా ఉండాల్సిన అవసరాన్ని తెలియజేస్తున్నాయి. దక్షిణాది ఏకం అయినప్పుడే హక్కులను మరింత సాధించగలవని గుర్తించే విధంగా నేతల్లో బలమైన ముద్ర వేస్తున్నాయి. ఎందుకంటే, ఆర్థిక నిధుల పంపిణీ విషయంలోనూ మోడీ ప్రభుత్వం దక్షిణాదికి విపరీతంగా అన్యాయం చేస్తోంది జనవరి నెలలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఇవ్వాల్సిన వాటాలను పంపిణీ చేసింది. దీని ప్రకారం? దక్షిణాది రాష్ట్రాలను కేంద్రం దారుణంగా మోసం చేసింది. పబ్లిక్ ఇన్ఫర్మేషన్ బ్యూరో అందించిన వివరాల ప్రకారం.. ఉత్తరాదిలో బిజెపి పాలిత రాష్ట్రాలైన ఉత్తర్ ప్రదేశ్, మధ్య ప్రదేశ్, బీహార్‌ల మొత్తం కంటే ఐదు తెలుగు రాష్ట్రాలకు ఇచ్చిన మొత్తం సగం కంటే తక్కువగా ఉంది.ఉత్తరాదిలో ఉన్న ఈ మూడు రాష్ట్రాలకు కేటాయించింది రూ.62 వేల 24 కోట్లు కాగా.. ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటకలకు కలపి రూ.27 వేల 336 కోట్లు మాత్రమే కేటాయించింది. అంటే, ఒక్క ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రానికి ఇచ్చిన దాని కంటే.. దక్షిణాదిలోని ఐదు రాష్ట్రాలకు ఇచ్చింది తక్కువగానే ఉంది. ఇక, కేంద్రానికి ఈ రాష్ట్రాల నుండి వంద రూపాయలు వెళ్తుంటే.. కేంద్రం తిరిగి ఈ రాష్ట్రాలకు ఎంత ఇస్తుందో చూస్తే మైండ్ బ్లాక్ అవ్వాల్సిందే.ఆంధ్రప్రదేశ్ సంగతి చూసుకుంటే.. ఏపీ నుండి కేంద్రానికి రూ.100 వెళ్తుంటే.. వెనక్కి వస్తుంది కేవలం రూ.46 రూపాయలు మాత్రమే. ఇక, తెలంగాణ వంద రూపాయలిస్తే.. కేంద్రం రూ.49 వెనక్కిస్తోంది. ఇక, కర్నాటకకి రూ.13, తమిళనాడుకి రూ.29, కేరళకు రూ.63 రూపాయలు అందుతున్నాయి. అదే, బిజెపి పాలిత ఉత్తరాది రాష్ట్రాలను చూద్దాం. మధ్యప్రదేశ్ నుండి కేంద్రానికి రూ.100 వెళుంటే? తిరిగి కేంద్రం మధ్యప్రదేశ్‌కి రూ.279 రూపాయలు వెనక్కి ఇస్తుంది.ఉత్తర్‌ప్రదేశ్‌కి అయితే వంద రూపాయలకి రూ.333 రూపాయలు వెనక్కిస్తుంది. ఇక, మోడీ ప్రభుత్వాన్ని నిలబెట్టిన జేడీయు పాలించే బీహార్‌కి అయితే ఏకంగా రూ.100 రూపాయలకి.. రూ.9 వందల ఇరవై రెండున్నర రూపాయలు వెనక్కి ఇస్తోంది కేంద్ర ప్రభుత్వం. ఇలా ఎలా జరుగుతుందని ప్రశ్నించే వారు లేకపోవడం వల్లనే మోడీ ప్రభుత్వం ఇలా మోసం చేస్తుందని దక్షిణాది మేథావులు కూడా విమర్శిస్తున్నారు. దక్షిణాదిని అణగదొక్కడం కోసమే జనాభా ప్రాతిపదికన కేటాయింపులు చేస్తున్నామంటూ కల్లబొల్లి మాటలు చెబుతోంది కేంద్రం.మోడీ మూడో టర్మ్‌లోనే జమిలి ఎన్నికలను కంప్లీట్ చేయడానికి ఇప్పటికే రంగం సిద్ధమయ్యింది. ఇప్పటికే, దీనికి కేంద్ర కేబినేట్ ఆమోదం కూడా లభించింది. ఇది అమలైతే? అనుమానిస్తున్నట్లే దక్షిణాది రాష్ట్రాలు కష్టాలపాలవ్వడం ఖాయంగా కనిపిస్తుంది. ఇప్పుడు దీన్ని అడ్డుకోవడం కోసం విపక్ష పార్టీలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. ఈ క్రమంలో.. దక్షిణాది రాష్ట్రాలకు జరిగే అన్యాయం పైన కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సౌత్ స్టేట్స్‌ను ఒక తాటిపైకి తీసుకురావడానికి ఆయా రాష్ట్రాల ఎంపీలతో ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేస్తున్నారు.ఈ టీమ్‌తో కేంద్రంలోని మోడీ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చే కార్యచరణను సిద్ధం చేస్తుంది. ప్రస్తుతం, దక్షిణాదిలోని కర్నాటక, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా.. కేరళ, తమిళనాడులో అధికార పార్టీలు కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమిలో భాగస్వాములుగా ఉన్నారు. ఇక, ఒక్క ఆంధ్రప్రదేశ్ మాత్రమే ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని నడుపుతోంది. ఈ నేపధ్యంలో.. సాధ్యమైనంత వరకూ ఒక్కో రాష్ట్రం నుండి ఒకరు లేదా ఇద్దరు ఎంపీలను ఎంపిక చేసి, వారిని ఈ ప్రత్యేక కమిటీలో చేర్చుకునే విధంగా ప్లాన్ చేస్తున్నారు. ఇక, దక్షిణాది అంతా ఐక్యంగా కేంద్రంపై పోరాడితే తప్ప ఈ ఐదు రాష్ట్రాలు సుభిక్షంగా మనగలుగుతాయి. లేదంటే, కష్టాలు, కడగండ్లు తప్పని పరిస్థితి వస్తుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

# 1000 ఎకరాలు... 20 వేల కోట్లు..

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:ఫిబ్రవరి 11,**హైదరాబాద్ నగరం, శివారు ప్రాంతాల్లోని ప్లాట్లను విక్రయించేందుకు హెచ్‌ఎండియే మరోసారి సిద్ధమవుతోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో కోకాపేట, మోకిలా, తొర్రూర్, బహదూర్‌పల్లి తదితర ప్రాంతాల్లో హెచ్‌ఎండీఏ భూములను ఆన్‌లైన్‌లో వేలం వేసింది. కోకారపేటలో రికార్డు స్థాయిలో ఎకరం రూ.100 కోట్లు ధర పలికింది. అయితే అప్పట్లో తొర్రూర్‌లో 117 ఎకరాల్లో 1000 ప్లాట్లతో హెచ్‌ఎండీఏ వెంచర్ వేసింది. అందులోని కొన్ని పాట్లు అమ్ముడుపోయాయి. బహదూర్‌పల్లిలో 40 ఎకరాల్లో 101 ప్లాట్లు, మోకిలలో 165 ఎకరాల్లో 1321 ప్లాట్లు వేలంలో అమ్ముడు పోయాయి. అవన్నీ కూడా భారీగా ధర పలికింది. అయితే తొలి వాయిదా చెల్లింపు విషయంలో చాలామంది చేతులు ఎత్తేశారు. ప్రస్తుతం ఈ లేఅవుట్లలో 80 శాతం ప్లాట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిని గుర్తించి మరోసారి వేలం వేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.అయితే కోకాపేట తదితర ప్రాంతాల్లో భూములు రికార్డు ధర పలకటం వెనకు కుట్ర ఉందనే ఆరోపణలు వచ్చాయి. ప్రైవేటు భూములు ఉన్న కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఉద్దేశపూర్వకంగా అక్కడ ధరలు పెంచేందుకు ఆన్‌లైన్‌లో అధిక ధరకు కోట్ చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే.. ఆయా ప్రాంతాల్లోని భూములు, ప్లాట్ల ఆన్‌లైన్ వేలానికి సంబంధించి ప్రస్తుతం నిర్ణయం తీసుకోవడానికి హెచ్‌ఎండీఏ మల్లగుల్లాలు పడుతున్నట్లు తెలుస్తోంది. రియల్ ఎస్టేట్‌పై మార్కెట్‌లో నెలకొన్న కొంత స్తబ్దత ప్రభావం వేలంపై పడే ఛాన్స్ ఉందని భావిస్తున్నారు.ప్రస్తుతం హెచ్‌ఎండీఏ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు రూ.20 వేల కోట్ల వరకు అవసరమని అంచనా. హెచ్‌ఎండీఏ పరిధిలో దాదాపు 1000 ఎకరాలకు పైనే ప్రభుత్వ భూములు అందుబాటులో ఉన్నాయి. కొన్ని లేఅవుట్లలో ప్లాట్లు విక్రయించగా.. అందులో కొన్నింటికి డబ్బులు చెల్లించకపోవడంతో కేటాయింపులు క్యాన్సిల్ అయ్యాయి. ఇలాంటి ప్లాట్లను ఇప్పటివరకు 500 వరకు గుర్తించగా.. వీటిని విక్రయించి రూ.1000 కోట్లు ఆర్జించాలని ప్లాన్ చేస్తోంది. ఇప్పుడిప్పుడే రియల్ ఎస్టేట్ మార్కెట్ పుంజుకుంటుండగా.. పూర్తిస్థాయిలో ఊపు వచ్చిన తర్వాత వేలం వేస్తే మంచి డిమాండ్ ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. త్వరలోనే వేలంపై నిర్ణయం తీసుకుంటామని

# బీసీ రిజర్వేషన్ ఆధారంగా పంచాయితీలు

**నల్గొండ ప్రజాబలం ప్రతినిధి:**ఫిబ్రవరి 11, తెలంగాణ సర్కార్ కు డెడికేటెడ్ బీసీ కమిషన్ నివేదకి పంపంది. బీసీ కమిషన్ చైర్మన్ 700 పేజీలతో నివేదిక అందజేశారు. సంబంధించిన రిపోర్టును బీసీ సంక్షేమ శాఖకు పంపనున్నారు. కమిషన్ నివేదిక ఆధారంగా రిజర్వేషన్లు ఖరారు కానున్నాయి. గ్రామం ఒక యూనిట్ గా వార్డు సభ్యుల రిజర్వేషన్లు అందుబాటులోకి రావాలని నివేదకలో పేర్కొంది. అలాగే మండలం ఒక యూనిట్ గా ఎంపీటీసీ రిజర్వేషన్లు అందుబాటులోకి రావాలని తెలిపింది. జిల్లాను ఒక యూనిట్ గా జెడ్పీటీసీల రిజర్వేషన్లు ఖరారు చేసినట్లుగా రిపోర్టులో పేర్కొంది. రాష్ట్రాన్ని ఒక యూనిట్ గా తీసుకుని.. జడ్పీ చైర్మన్ రిజర్వేషన్ ను పంచాయతీ రాజ్ శాఖ ఖరారు చేసింది. అసెంబ్లీ సెగ్మంట్లు వారిగా రిజర్వేషన్లు ఖరారు చేయాలని కమిషన్ సూచించినట్లు తెలుస్తోంది. మొత్తం ఆరు సెగ్మంట్లు రూపంలో డెడికేషన్ కమిషన్ ఇచ్చినట్లు సమాచారం. డెడికేటెడ్ కమిషన్ దాదాపు మూడు నెలలు బీసీ రిజర్వేషన్ల ఖరారుపై కసరత్తు చేసినట్లు తెలుస్తోంది.తెలంగాణలో కులగణన కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన డెడికేషన్ కమిషన్ తన రిపోర్టును గవర్నమెంట్ కు అందజేసింది. కమిషన్ చైర్మన్ మాజీ ఐఏఎస్ భూసాని వెంకటేశ్వరరావు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని కలిసి రిపోర్టును అందజేశారు. స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ ల కల్పన కోసం రాజకీయంగా వెనుకబడిన వర్గాల(బీసీ-బ్యాక్ వర్డ్ క్లాసెస్) జనాభా లెక్కల సేకరణకు ప్రత్యేకంగా గతేడాది నవంబర్ ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేసింది. మాజీ ఐఏఎస్ ఆఫీసర్ భూసాని వెంకటేశ్వర రావు నేతృత్వంలో ప్రభుత్వం డెడికేషన్ కమిషన్ ను నియమించింది.డెడికేషన్ కమిషన్ ఏడాది కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వెళ్లి ప్రజల అభిప్రాయాలను సేకరించింది. మరో వైపు రాష్ట్ర వ్యాప్తంగా ఎన్యూమరేటర్లు సేకరించిన సమాచారాన్ని ఆన్ లైన్ చేయడం పూర్తి కాగానే ఆ రిపోర్టును ప్లానింగ్ డిపార్ట్ మెంట్ బీసీ డెడికేటెడ్ కమిషన్ కు అందజేసింది. ఈ డేటా మొత్తాన్ని ఒక్క దగ్గరకు చేర్చి పూర్తి చేసిన డెడికేటెడ్ కమిషన్.. ఈ రోజు సచివాలయంలో సీఎస్ శాంతా కుమారికి కమిషన్ చైర్మన్ భూసాని వెంకటేశ్వర రావు సచివాలయంలో అందజేశారు. సంబంధించిన రిపోర్టును ప్రభుత్వానికి చేరడంతో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల అంశం ఓ కొలిక్కి వచ్చి ఎన్నికల దిశగా ప్రభుత్వం ముందడుగు వేసేందుకు కీలకం కాబోతున్నట్లు తెలుస్తోందిడెడికేటెడ్ కమిషన్ నివేదిక ఆధారంగా గ్రామ వార్డు నుంచి జడ్పీ చైర్మన్ దాకా తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ రిజర్వేషన్లను ఖరారు చేయనుంది.

# సరూర్ నగర్ లో ఉద్రిక్తత

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**సరూర్ నగర్ లో ఒక భవనం షాపుల లీజుదారులను అధికారులు ఖాళీ చేయిస్తున్నారు. హెచ్‌ఎండీఏ అధికారులు సదరు భవనం శిథిలావస్థకు చేరుకుందని అంటున్నారు. కేసు కోర్టులో ఉందని దుకాణదారులు వాగ్వాదానికి దిగారు. అధికారులు మాత్రం హైకోర్టు ఆదేశాలు ఉన్నాయన్ని అంటున్నారు. ఈ నేపథ్యంలో సరూర్నగర్లో పోలీసులు భారీగా మోహరించారు.

# ఎవరీ రాఘవ రెడ్డి....

**హైదరాబాద్ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 11,** తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధిగాంచి న రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలోని చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చ కుడు రంగరాజన్‌పై దాడి ఘటన తీవ్ర కలకలం రేపింది.

ఏపీలోని తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలంలోని కొప్పవరానికి చెందిన వీరరాఘవరెడ్డి తాను స్థాపించిన రామరాజ్యం సంస్థలో సభ్యులను చేర్పించాలని, తమకు ఆర్థిక సాయం చేయాలని రంగ రాజన్‌ను డిమాండ్ చేయగా, దానికి ఆయన నిరాకరించారు. దీంతో వీరరాఘవరెడ్డి తదితరులు రంగరాజన్‌పై దాడి చేశారు.ఈ ఘటనలో ప్రధాన నిందితుడు వీరరాఘవరెడ్డి, ఇద్దరు మహిళలు సహా మొత్తం ఆరుగురిని అరెస్ట్ చేసినట్లు రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. ఉదయం ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. ప్రధాన నిందితుడిని ఇప్పటికే అదుపులోకి తీసుకొన్నా మని, అరెస్ట్ అయిన వారిలో ఖమ్మం, నిజామాబాద్ జిల్లాలకు చెందిన వారిని గుర్తించా మన్నారు.తాము స్థాపించిన రామరాజ్యంలో సభ్యుల్ని చేర్పించడంతో పాటు తమకు ఆర్థిక సాయం అందించాలని పలుమార్లు వీరరాఘవరెడ్డి రంగరాజ న్‌ను సంప్రదించగా ఆయన నిరాకరించడంతో దాడికి పాల్పడినట్లు డీసీపీ పేర్కొన్నారు. దాడి ఘటనలో పోలీసులు మొత్తం 22 మందిని గుర్తించారు.17 మంది నిందితుల ఆచూకీ తెలిసినట్లు అందులో తెలంగాణకు చెందిన ఏడుగురు, ఏపీకి చెందిన 17 మంది ఉన్నారని చెప్పారు. మిగతా నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టామని త్వరలోనే వారిని అదుపులోకి తీసుకుంటామని పేర్కొన్నారు.ఏపీకి చెందిన వీరరాఘవరెడ్డి 2022లో రామరాజ్యం స్థాపించారు. తాను స్థాపించిన రామరాజ్యం సంస్థను బలోపేతం చేసేందుకు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. రామరాజ్యంలో చేరిన వారికి కొన్ని నియమ నిబంధనలు కూడా పెట్టారు. ఇందులో చేరిన వారికి నెలవారీగా రూ.20వేల జీతం ఇస్తానని సభ్యులకు వివరించి వారికి నియమనిబంధనల గురించి వివరించారు.ఇటీవల తణుకు, కోటప్పకొండలో వీరరాఘవరెడ్డి పర్యటించి రామ రాజ్యం విధివిధానాల గురించి సభ్యులకు హితబోధ చేశారు. ప్రత్యేకంగా రామరాజ్యంలో చేరిన వారికి డ్రెస్‌కోడ్ ఉండాలని ఈ నెల 6వ తేదీన యాప్రాల్ రామరాజ్యం సభ్యులంతా సమావేశమయ్యారు. రామరాజ్యం సభ్యులంతా బ్యానర్‌ను పెట్టుకొని ఫొటోలు, వీడియోలు దిగి సామాజిక మా ధ్యమాల్లో ప్రచారం చేసుకున్నారు.ఈ నెల 7వ తేదీన రామరాజ్యం సభ్యులంతా వీరరాఘవరెడ్డి నాయకత్వంలో 25 మంది బృందం ప్రత్యేకంగా నల్లదుస్తులు ధరించి చిలుకూరు ఆలయ సమీపంలో అర్చకుడు రంగరాజన్ నివాసానికి చేరుకొని ఆయనపై దాడికి పాల్పడ్డారు. గత కొంత కాలంగా వీరరాఘవరెడ్డి మణికొండలో నివాసం ఉంటున్నట్లు డీసీపీ శ్రీనివాస్ తెలిపారు.శు క్రవారం ఉదయం రంగరాజన్ ఇంటికి వెళ్లిన వీరరాఘవరెడ్డి తదితరులు ఆలయ బాధ్యతలు తమకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దానికి రంగరాజన్ నిరాకరించడంతో దాడికి దిగారు. దాడిని అడ్డుకో బోయిన రంగరాజన్ కుమారుడిని సైతం కొట్టారు. తాము ఇక్ష్వాకు వంశస్థులమని, ఆలయ పరిధిలో ఈ గోత్రం ఉన్నవారిని, శాస్త్రం నేర్చేవారిని ఎందుకు గుర్తించడం లేద ని రంగరాజన్‌ను ప్రశ్నించారు.ఊరికే కోర్టు లో కేసులు వేస్తే ఏం లాభమని, తాము చెప్పినట్లు వినాలన్నారు. ఉగాది వరకు టైం ఇస్తున్నామని, రామరాజ్య స్థాపనకు సహకరించకపోతే తాము రామని, వచ్చేవారు వచ్చి పనిచేసుకుని వెళ్తారని హెచ్చరించారు. 2040 నాటికి రామరాజ్యం ఏర్పాటు చేస్తానని వీరరాఘవరెడ్డి 'రామరాజ్యం' పేరి ట ఓ ప్రైవేట్ సైన్యం ఏర్పాటు చేశాడు. అదే పేరుతో వెబ్‌సైట్ సైతం ప్రారంభించాడు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఆలయాలు తిరుగుతూ రామరాజ్య స్థాపనపై ప్రచారం చేస్తున్నాడు. తనకు 5వేల మంది సైన్యం కావాలని ప్రకటన జారీ చేశాడు.భగవద్గీత వచ్చి ఉండాలని, ఐదు కిలోమీటర్లు నడవడం, రెండు కిలోమీటర్లు పరుగెత్తడం చేయ గలగాలని నియమాలు పెట్టాడు. అంతకుముందు తెలంగాణ ఉద్యమ సమయంలో ఆంధ్ర సెటిలర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అధ్యక్షుడిగా కూడా పనిచేశాడు. జైహిం ద్, జై విశ్వమానవ వేదిక పేరుతో 2016లో ఓ గ్రూపును సైతం ఏర్పాటు చేశాడు. తర్వాత దాన్ని మూసివేసి గోరక్షణ పేరుతో కార్యక్రమాలు ప్రారంభించాడు. అన్యాక్రాంతమైన భూములను స్వాధీనం చేసుకునేందుకు సైన్యాన్ని వాడుకున్నాడు. 2015లో అబిడ్స్ పోలీస్ స్టేషన్‌లో వీరరాఘవరెడ్డిపై ఓ కేసు కూడా నమోదైంది.

## రంగరాజన్ ను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

**రంగారెడ్డి ప్రజాబలం ప్రతినిధి:** చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్ ను జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వి హనుమంతరావు మంగళవారం పరామర్శించారు. అయన ఆరోగ్య పరిస్థితిని ఆరా తీసారు. దాడి ఘటనను అడిగి తెలుసుకున్నారు.

మహేందర్ రెడ్డి మాట్లాడెఉతూ దేవుని పేరు, రాముని పేరు మీద దాడులు చేయడం దురదృష్టకరం. దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని అన్నారు.

మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రంగరాజన్ పై దాడి అమానవీయ చర్య, తీవ్రంగా ఖండిస్తున్నాం. రాముని పేరు పై దాడులు చేస్తే సహించేది లేదు. నిందితుల్లో ఇప్పటికే కొందరిని పోలీసులు అరెస్టు చేశారు. రామరాజ్యం పేరా అరాచకాలు సాగిస్తే సహించేది లేదు. చిలుకూరు బాలాజీ దేవాలయం వద్ద భద్రత పెంచమని ఆదేశిస్తున్నామని అన్నారు.

# మంత్రి ఇలాకాలోనే భారీగా వసూలు.!


**మహబూబ్ నగర్‌ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 11**, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రాతినిధ్యం వహిస్తున్న నాగర్ కర్నూల్ జిల్లాలో ఎక్సైజ్ శాఖ అమ్యామ్యా లకు అలవాటు పడిందని ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. ఏ చిన్న పని జరగాలన్నా భారీ స్థాయిలో ముడుపులు ముట్ట చెప్ప నిదే పనులు జరిగే పరిస్థితి లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.గౌడ సామాజిక వర్గం కుటుంబీకులు తమ వృత్తిని కొనసాగిం చడం కోసం కల్లుగీత కార్మికులుగా గుర్తింపు కోసం కోపరేటివ్ సొసైటీ, టిఎఫ్ టి లైసె న్సులు పొందాలంటే లక్షలు ముట్ట చెప్పాల్సి న పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెట్టు ఎక్కగలిగే గీత కార్మికునికి సైతం లైసెన్స్ లు ఇచ్చేందుకు ఆప్కారి శాఖ అధికారులు అవినీతి సొమ్ముకు కక్కుర్తి పడు తున్నారు. ఆయా సర్కిల్ స్టేషన్ పరిధిలోని కిందిస్థాయి అధికారుల నుంచి ఉన్నతాధికా రుల వరకు ఒకే రకమైన దోపిడీకి అలవాటు పడ్డట్టు బాధితులు ఆరోపిస్తున్నారు.ఈ ముడుపులన్నీ మంత్రులకు వాటాల పేరుతో నే దబాయించి వసూలు చేస్తున్నట్లు ఆరోప ణలు వెల్లువెత్తుతున్నాయి. ఒక్కో టిఎఫ్టి లైసెన్స్ కోసం సుమారు లక్షల నుంచి రెండు లక్షల దాకా వసూళ్లు చేస్తున్నారు. దీంతోపా టు సందర్భాన్ని బట్టి దావత్ కూడా ఇవ్వా ల్సిందే నని బాధితులు వాపోతున్నారు. అరత ఉన్నప్పటికీ లైసెన్సులు పొందే పరి స్థితి లేకపోవడంతో నిరుపేద కల్లుగీత కార్మి కులు మనోవేదనకు గురవుతున్నారు.ము డుపులు ఇచ్చిన వారికి మాత్రం అధికారి ఫీల్డ్ లోకి వెళ్లకుండా వారి స్థానంలో అధికా రి హోదాలో ఓ ఫోటోగ్రాఫర్ ను పంపి స్వ యంగా చెట్టెక్కినట్లు సృష్టించి ఫోటోలు ఆధారంగా చూపి లైసెన్సులను ముట్ట చెబుతున్నట్లు ఆరోపణలు బాహాటంగా వినిపిస్తున్నాయి. దీంతో అరత లేని లైసెన్స్ దారులు విషపూరితమైన మత్తు పదార్థాలు వినియోగించి కృత్రిమంగా కల్తీ కళ్ళు తయా రుచేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడు తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వా త ఈ దోపిడీ మరింత పెరిగిందని ఆయా గ్రామాల గౌడ సామాజిక వర్గం ఆందోళన వ్యక్తం చేస్తోంది. జిల్లా వ్యాప్తంగా ఐదు సర్కిల్ ఎక్సుజ్ పోలీస్ స్టేషన్లో ఉండగా జిల్లావ్యాప్తంగా టిఎఫ్టి లైసెన్స్ పొందిన వారు 221, టిసిఎస్ కో–ఆపరేటివ్ సొసైటీలు 59 ఉన్నాయి. గౌడ సామాజిక వర్గంలోని నిరుద్యోగులు చెట్టు ఎక్కి కళ్ళు గీసే వృత్తిని ఎంచుకొని ఆ ప్రతిభ ఉన్నవారికి ప్రభుత్వం టిఎఫ్టి, టిసిఎస్ లైసెన్సులు సాధారణ డిడి రూపంలో మాత్ర మే తీసుకోవాల్సి ఉంది.కానీ ఆయా సర్కిల్ పరిధిలోని స్టేషన్ హౌస్ ఆఫీసర్లు అడ్డగో లుగా వారి నుంచి ముడుపులు ఆశిస్తున్నా రని తీవ్రస్థాయిలో విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మరి కొందరిలో అరత లేకపోయినా ముడుపు లందుకొని నిబంధనలకు విరుద్ధంగా వారికి లైసెన్సులు ఇస్తున్నట్లు అరత గల గౌడ సామాజిక వర్గం నేతలు ఆరోపిస్తు న్నారు. రాష్ట్ర ఎక్సుజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రాతినిధ్యం వహిస్తున్న నాగర్క ర్నూల్ జిల్లాలో ఏ స్టేషన్లో చూసిన ఆప్కారి శాఖ అధికారులు ముడుపులు ముట్ట చెప్పం డి పని చేయడం లేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ ముడుపులమ్మ వాటా లు ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులకు వెళ్తాయని బాహాటంగానే చెప్పుకుంటున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.ఈ వ్యవ హారం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే మరింత పెచ్చుమెరిపోయిందని తద్వారా కల్తీకల్లు మాఫియా మరింత పెరుగుతుందని



# గచ్చిబౌలి నానక్ రామ్ గూడ లో డ్రగ్స్ పట్టివేత

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**నానక్ రామ్ గూడలో పోలీసులు ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రెండు లక్షల రూపాయలు విలువచేసే 41 గ్రాముల బ్రౌన్ షుగర్(హీరయిన్) స్వాధీనం చేసుకున్నారు. వెస్ట్ బెంగాల్ నుండి బ్రౌన్ షుగర్(హీరయిన్) కొనుగోలు చేసి నానక్ రంగూడ లో ఉన్న ఓ నిర్మాణ సంస్థ లేబర్ అడ్డాలో విక్రయిస్తున్నట్లు గుర్తించారు. వెస్ట్ బెంగాల్ కు చెందిన ఎస్ కే అలీ నర్సింలు అడ్డ కూలీలు కోసం బ్రౌన్ షుగర్స్ నగరానికి తరలిస్తున్నారు. శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# సంఘ సంస్కర్త, ఆర్య సమాజ్ వ్యవస్థాపకుడు స్వామి దయానంద సరస్వతి -నేడు ఆయన జయంతి



19వ శతాబ్దపు ప్రముఖ భారతీయ సంఘసంస్కర్తలలో ఒకరైన దయానంద సరస్వతి ఫిబ్రవరి 12, 1824న గుజరాత్‌లోని టంకర గ్రామంలో జన్మించారు. ఈయన అసలుపేరు మూలశంకర్. వేద సంప్రదాయంలో హిందూసంస్కృతిని పరిరక్షించడంలో కృషిచేయడమే కాకుండా 1975లో అర్యసమాజ్ అనే సంస్థను స్థాపించి ప్రసిద్ధి చెందినాడు. ఈయన గురువు విరజానందస్వామి. భారతదేశం భారతీయులకే అనే స్వరాజ్ నినాదాన్ని మొదటిసారిగా ప్రవచించినది ఈయనే.ధర్మం పేరిట జరిగే మోసాలు మూఢనమ్మకాలు గ్రహించి 1846లో భగవంతుడిని వెతకడానికి ఇల్లు వదిలి వెళ్లాడు. ఈ ప్రయాణంలో ఎందరో యోగులు మునుల సాంగత్యంలో గడిపి దయానంద అన్న నామం పొందాడు. భగవంతుని తపనలో భ్రమిస్తూ మథురలోని స్వామి విరజానంద సరస్వతి వద్దకు చేరుకున్నాడు. అక్కడే వేదోపనిషత్తులను ఔపోసనం పట్టి గురువు ఆజ్ఞ మేరకు దేశమంతట ప్రబోధించుటకు బయలుదేరాడు. ప్రయాణ మార్గమున దేశ స్థితిగతులు, దీనమైన శోచనీయమైన హిందు సమాజమును అవగాహన చేసుకున్నాడు. భారతావని బ్రిటిష్ పాలనలో ఉంది, ఒకప్పుడు విశ్వమానవ సామ్రాజ్యానికి, ధర్మ సంస్కృతులకు కేంద్రమైన భారతదేశం ఆ స్మయంలో అపారమైన దరిద్రంలో స్వయం వినాశనానికి పరుగులెడుతుండడం చూసి శోకించాడు. హిందు సమాజం ఎటువైపు నుండి చూసినా కుల, మత వర్గ విభేదాలతో ఖండములగుచున్నది. అంధ విశ్వాసం, అంటరానితనం, సతి, బాల్య వివాహాలు ధర్మం పేరుతో జరుగుతున్న అవాంఛనీయమైన ఆచారాలు చూసిచలించి పోయాడు. భారత దేశాన్ని, హిందు సమాజాన్ని జాగృత పరచాలని సంకల్పించి ఎన్నో పురోగామి సంస్కరణలు చేపట్టాడు. అందులో భాగంగా సతి, బాల్య వివాహాలు, అంటరానితనం, వరకట్న దురాచారాన్ని బహిష్కరించాడు. స్త్రీ విద్య పరిచయం చేసాడు. మేడంకామా, గురుదత్ విద్యార్థి, వినాయక్ దామోదర్ సావర్కార్, లాలా హర్‌దయాళ్, మదన్‌లాల్ ధింగ్రా, రాంప్రసాద్ బిస్మల్, మాహాదేవ గోవిందరనడే, స్వామి శ్రద్ధానంద, మహాత్మా హంసరాజ్, లాలా లజపతిరాయ్ తదితరులు ఈయనచే ప్రభావితులైనవారు. ఈయన రచించిన సత్యార్థ ప్రకాష్ గ్రంథం సుప్రసిద్ధమైనది. మతమార్పిడిలు చేసిన వారిని తిరిగి హిందూమతంలోకి రప్పించడానికి శుద్ధిఉద్యమాన్ని ప్రారంభించారు. 30 అక్టోబరు, 1883న దయానంద సరస్వతి మరణించారు.

# పట్టణాల నుంచి పల్లెలకు పాకిన డ్రగ్స్ కల్చర్..

**నిజామాబాద్‌ప్రజాబలం ప్రతినిధి:** : జిల్లాలో విద్యార్థులే టార్గెట్ గా గంజాయి అమ్మకాలు సాగుతున్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదివే హై స్కూల్ విద్యార్థులతో పాటు కాలేజీ విద్యార్థులకు గంజాయిని పరిచయం చేస్తున్నారు. లేత ప్రాయంలోనే పిల్లలను ఈ విషపు అలవాట్లు తమకు బానిసలుగా మార్చేసుకుంటున్నాయి. కొందరు గంజాయి వ్యాపారులు మార్గమేదైనా సరే, అడ్డగోలుగా డబ్బులు సంపాదించాలనే లక్ష్యంతో పిల్లల బంగారు భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాల వ్యాపారంలోకి దిగి సమాజాన్ని నాశనం చేస్తున్నారు.

గంజాయి చాక్లెట్లు.. సిగరెట్లు..

స్కూల్ విద్యార్థులనే టార్గెట్ గా చేసుకుని చీకటి వ్యాపారులు గంజాయిని మిక్స్ చేసి తయారు చేసిన చాక్లెట్లను, సిగరెట్లను కొందరు గంజాయి విక్రేతలు స్టూడెంట్స్ కు రహస్యంగా అమ్ముతున్నారు. చదువులో వెనకబడిన వారిని, రఫ్ అండ్ టఫ్ గా ఉండి, అప్పుడప్పుడు గుట్కాతింటూ మొరటుగా కనిపించే కొంతమంది స్కూల్ విద్యార్థులను గుర్తించి వారిని ముందుగా ఈ గంజాయిని అలవాటు చేసేందుకు సెలెక్ట్ చేసుకుంటున్నారు. వారితో స్నేహం పెంచుకుని మెల్లిగా వారికి మందును అలవాటు చేయడం, దావత్ లతో వారితో పాటు కూర్చోనివ్వడం చేస్తారు. తరువాత నెమ్మదిగా వారి ఎదుటే గంజాయిని స్టయిల్ గా గంజాయిని పీలుస్తూ వారిలో ఆసక్తిని కలిగిస్తారు. వారి ఆసక్తిని గమనించాక కొద్దికొద్దిగా గంజాయిని వారికి అలవాటు చేస్తారు. ఇక అంతే కొద్దిరోజుల వరకు గంజాయిని ఫ్రీగా ఇచ్చి బాగా అలవాటయ్యాక డబ్బులుంటేనే ఇస్తామంటారు. దీని కోసం పిల్లలు ఇళ్లలో దొంగచాటుగా డబ్బులు తీసుకుని వచ్చి కొంటారు. కొద్ది రోజులు పోయాక మీకు గంజాయి ఫ్రీగా దొరకాలంటే మీలో కొందరికి అలవాటు చేయాలని, వారితో వ్యాపారం చేయాలని చిట్కాలు నేర్పుతారు. ఇలా ఈ అలవాటును పరిచయం చేసి వ్యసనంగా మార్చడమే కాకుండా వ్యాపారంలోకి కూడా దింపి పిల్లల భవిష్యత్తును నాశనం చేస్తున్నారు.

యువకులను దందాలోకి దింపుతున్న వ్యాపారులు..

చలాకీగా మాట్లాడి మాటలతో ఆకర్షించే లక్షణాలున్న 20 నుంచి 25 ఏళ్ల వయస్సులోపు యువకులను గంజాయి వ్యాపారులు ఈ దందాలో దింపుతున్నారు.

తమకు నమ్మకంగా పనిచేస్తాడన్న నమ్మకమున్న కొందరిని కొద్ది నెలల పాటు గమనించి వ్యాపారులకు వారి మీద నమ్మకం కలగగానే ఈ దందాను వారికి పరిచయం చేసి వారికి వచ్చే లాభాలను వివరిస్తున్నారని తెలుస్తోంది. దందాలో దిగగానే టార్గెట్ లు ఫిక్స్ చేసి టార్గెట్ రీచ్ అయిన వారికి ఆకర్షణీయమైన ప్యాకేజీలతో కట్టిపడేస్తున్నారని సమాచారం. వీరు చేస్తున్న దందాను రహస్యంగా వీడియోలు తీసి, కస్టమర్లతో మాట్లాడుతున్న కాల్స్ ను రికార్డ్ చేసి వీరికి తెలియకుండానే దందా నిర్వహిస్తున్న ప్రధాన సూత్రధారులు తమ వద్ద భద్రంగా ఉంచుకుంటున్నట్లు తెలుస్తోంది. ఎప్పుడైనా వీరి వ్యాపార సంబంధాలు చెడి దందాను వదిలి వెళతానన్నా, లేదంటే దందా గురించి పోలీసులకు, మీడియాకు సమాచారం ఇద్దామనే ఆలోచన చేసినా వీరి వద్ద భద్రపరుచుకున్న వీడియోలు, కాల్ రికార్డ్ లతో బ్లాక్ మెయిల్ చేసి తమ గుప్పిట్లోనే ఉంచుకునేలా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. ఒక్కసారి ఈ దందాలో చిక్కుకున్నా, అలవాటుకు గురైనా బయట పడటం చాలా కష్టమని ఈ దందా గురించి బాగా తెలిసిన కొందరు చెపుతున్నారు.

మెదడు పై ప్రభావం చూపుతున్న గంజాయి మత్తు..

ఎండు గంజాయి నింపిన సిగరెట్లను తాగే అలవాటు చేసుకున్న విద్యార్థులు చదువులో పూర్తిగా వెనకబాటుకు గురై చాలా మంది పరీక్షల్లో ఫెయిలై భవిష్యత్తును నాశనం చేసుకున్నట్లు తెలుస్తోంది. చాలా మంది సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు కూడా ఈ వ్యసనానికి బానిసలై జీవితాలు పాడు చేసుకున్న వారు ఉమ్మడి జిల్లాలో అధిక సంఖ్యలో ఉన్నట్లు తెలుస్తోంది. గంజాయి, డ్రగ్స్ అలవాటున్న వారికి దీని ప్రభావం నేరుగా మెదడు పై చూపిస్తుందని, మత్తులోకి దిగాక తామేం చేస్తున్నామో, తమ హోదా, స్టేటస్, కుటుంబం, పరువు అన్నీ మరిచిపోయి ఓ ట్రాన్స్ లో ఉంటారని, వారేం చేస్తున్నారో వారికే తెలియని స్థితిలో దారుణాలు చేస్తారని నిపుణులు చెపుతున్నారు.

నిజామాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో..

డ్రగ్స్ కు బాగా బానిసైన నగరానికి చెందిన ఓ 30 ఏళ్ల గొప్పింటి సాఫ్ట్ వేర్ ఇంజనీర్ కొద్ది నెలల క్రితం ప్రైవేట్ హాస్పిటల్ లో హంగామా క్రియేట్ చేశారు. ఇన్ పేషెంట్ గా చికిత్స పొందుతున్న ఆయన హాస్పిటల్ లోని సీజర్ ను చేతిలో పట్టుకుని అందరినీ బెదిరిస్తూ, హాస్పిటల్ లోని అద్దాలు ధ్వంసం చేసి నడిరోడ్డుపైకి పరుగెత్తాడు. సుమారు గంటన్నర పాటు నడిరోడ్డుపైనే హాస్పిటల్ సిబ్బందికి, పోలీసులకు, వారి కుటుంబ సభ్యులకు చుక్కలు చూపించాడు. ఇలాగే బయటికి కనిపించని దృశ్యాలు ఎన్నో కుటుంబాల్లో వారికి కంటికి కునుకు లేకుండా చేస్తున్నాయి. మానసిక ప్రశాంతతను దూరం చేస్తున్నాయి. నగరంలో గ్యాంగ్ వార్ లో కత్తులు దూసుకుంటున్న వారిలో కూడా చాలా మంది యువకులు ఈ గంజాయి అలవాటుకు బానిసలైన వారున్నారని, ఆ మత్తులోనే చిన్న పాటి గొడవలకు సైతం కత్తులతో దాడులు చేసుకుంటున్నారని, ఒకరినొకరు పొడుచుకునే స్థాయికి వెళుతున్నారని తెలుస్తోంది. గంజాయి నియంత్రణకు ఎక్సైజ్, పోలీస్, టాస్క్ ఫోర్స్ అధికారులు చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఇంకా పూర్తి స్థాయిలో గంజాయి పై నియంత్రణ సాధించలేకపోతున్నారు. దీంతో గంజాయి స్మగ్లర్లు తమదైన శైలిలో వ్యాపారం కొనసాగిస్తుండటం సమాజానికి ప్రమాదకరంగా మారిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# ఫైళ్ల క్లియరెన్సులో వేగం పెరగాలి

## ×ఆర్థికేతర ఫైళ్లు పెండింగ్లో ఉండకూడదు

## అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశం




అమరావతి ఈ-ఆఫీసులో ఫైళ్ల క్లియరెన్సు ప్రక్రియ వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో జరిగిన మంత్రులు, కార్యదర్శుల సదస్సులో భాగంగా వివిధ శాఖల్లో ఈ-ఆఫీసు ఫైళ్ల క్లియరెన్సు జరుగుతున్న క్రమం గురించి ఆర్టీజీఎస్ సీఈఓ కె. దినేష్ కుమార్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ-ఆఫీసులో ఫైళ్లు క్లియరెన్సులో వేగం పెరగాలన్నారు. ఫైళ్లు ఎక్కడ క్లియర్ కాకుండా ఆగిపోతున్నాయనేదానిపైన కార్యదర్శులు, శాఖల విభాగాధిపతులు సమీక్ష చేసుకుని, ఆలస్యానికి గల కారణాలు తెలుసుకుని వాటిని తొలగించి ఫైళ్లు త్వరితగతిన పరిష్కారం చేయాలని సూచించారు. ఫైళ్లలో ఆర్థిక, ఆర్థికేతర అనే రెండు రకాల ఫైళ్లుంటాయని, ఆర్థికేతర ఫైళ్ల పరిష్కారంలో ఫైళ్లు ఎట్టి పరిస్థితిలోనూ పెండింగ్లో ఉండకూడదన్నారు. ఆర్థిక పరమైన ఫైళ్లు అయితే ఆయా శాఖల్లోని బడ్జెట్ తదితర అంశాలను సమీక్షించుకుని ఫైళ్లను త్వరితగతిన సమీక్షించాలన్నారు. కొన్ని శాఖల్లో కొంతమంది అధికారులు తమ వద్ద ఫైళ్లను ఆరు నెలలు, సంవత్సరం వరకు ఉంచుకుంటున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు.కొన్ని ప్రభుత్వ శాఖల్లో సగటు మూడు రోజుల్లోనే ఫైళ్లు క్లియరెన్సు అవుతున్నాయని ఆర్టీజీఎస్ సీఈఓ తెలిపారు. మరికొన్ని శాఖల్లో ఫైళ్లు ఆలస్య అవుతున్నాయని చెప్పారు.

## భక్తులకు అల్పాహారం అందించిన మక్కపేట గ్రామస్తులు

పెనుగ్రంచిప్రోలు పవిత్ర మునేటి తీరాన గోపయ్య సమేత తిరుపతమ్మ పుణ్యక్షేత్రం లో పెద్ద తిరునాళ్ళు, శ్రీ తిరుపతమ్మ అమ్మవారి వార్షిక కళ్యాణ మహోత్సవానికి వస్తున్న గోపయ్య స్వాములు, భక్తులకు మక్కపేట గ్రామస్తులు అల్పాహారం అందిస్తున్నారు . అల్పాహారం గా ఉప్మా, గారెలు ఉదయం 7.00 నుండి మధ్యాహ్నం 12:00 వరకు భక్తులు కు అందించారు.ఏటా మాఘ శుద్ధ పౌర్ణమి నుంచి ఐదు రోజులు పెద్ద తిరునాళ్లు, అమ్మవారి కల్యాణం (11.02.2025న మంగళవారం సుముహూర్తం రాత్రి గం 9:30 ని..లకు) కనుల పండుగగా నిర్వహిస్తారు.

## జీవితంలో ఇన్ని సవాళ్లు ఎదుర్కోవడం ఇదే తొలిసారి

విజయవాడ, ఫిబ్రవరి 11 ఈ-ఆఫీసులో ఫైళ్ల క్లియరెన్సు ప్రక్రియ వేగవంతం చేయాలని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో మంగళవారం జరిగిన మంత్రులు, కార్యదర్శుల సదస్సులో భాగంగా వివిధ శాఖల్లో ఈ-ఆఫీసు ఫైళ్ల క్లియరెన్సు జరుగుతున్న క్రమం గురించి ఆర్టీజీఎస్ సీఈఓ కె. దినేష్ కుమార్ ప్రజెంటేషన్ ఇచ్చారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. రేపటికి తాను ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి 8 నెలలు పూర్తవుతోంది. మనపై విశ్వాసం ఉంచి, ఐదేళ్ల వైసీపీ పరిపాలనను ప్రజలు అంగీకరించలేదు. సాధారణంగా ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడు ఏదో ఒక సవాలు ఉంటుంది. కానీ, అధికార మార్పిడి అనంతరం నా జీవితంలో ఇన్ని సవాళ్లు ఎదుర్కోవడం ఇదే తొలిసారి. ఏపీలో వైసీపీ పాలనలో నిర్వీర్యమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు కూటమికి ప్రజలు భారీ మెజార్టీతో అధికారమిచ్చారు.గవర్నమెంట్ ఈ-ఆఫీసులో ఫైళ్ల క్లియరెన్సులో వేగం పెరగాలి. ఫైళ్లు ఎక్కడ క్లియర్ కాకుండా ఆగిపోతున్నాయో దానిపైన కార్యదర్శులు, శాఖల విభాగాధిపతులు సమీక్ష చేసుకోవాలి. ఆలస్యానికి గల కారణాలు తెలుసుకుని వాటిని తొలగించి ఫైళ్లు వెంటనే పరిష్కారం చేయాలని సూచించారు. ఫైళ్లలో ఆర్థిక, ఆర్థికేతర అనే రెండు రకాల ఫైళ్లుంటాయి. ఆర్థికేతర ఫైళ్ల పరిష్కారంలో ఫైళ్లు ఎట్టి పరిస్థితిలోనూ పెండింగ్‌లో ఉండకూడద?. ఆర్థిక పరమైన ఫైళ్లు అయితే ఆయా శాఖల్లోని బడ్జెట్ తదితర అంశాలను పరిశీలించి ఆ ఫైళ్లను సాధ్యమైనంత త్వరగా సమీక్షించాలి. కొన్ని శాఖల్లో కొంతమంది అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కొందరు ఆరు నెలలు, సంవత్సరం వరకు తమ వద్ద ఫైళ్లను ఉంచుకుంటున్నారని ఇది సరైన పద్ధతి కాదని చంద్రబాబు సూచించారు. కొన్ని ప్రభుత్వ శాఖల్లో సగటున 3 రోజుల్లోనే ఫైళ్లు క్లియరెన్సు అవుతున్నాయని ఆర్టీజీఎస్ సీఈఓ సీఎం చంద్రబాబుకు తెలిపారు. మరికొన్ని శాఖల్లో ఫైళ్లు ఆలస్య అవుతున్నాయని, ఇకనుంచి త్వరగా ఫైళ్లు క్లియర్ చేయాలని మంత్రులు, అధికారులకు దిశానిర్దేశం చేశారు.

1. ప్రాజెక్ట్ మానిటరింగ్ గ్రూప్ (ఖఓఉ)

మౌలిక సదుపాయాలు, నిర్మాణ ప్రాజెక్టుల పరిష్కారం, వాటి ప్రస్తుత స్థితిని నిర్ధారించడంలో ప్రాజెక్ట్ మానిటరింగ్ గ్రూప్ (ఖఓఉ) కీలక పాత్ర పోషిస్తుంది. దీని ద్వారా ప్రాజెక్ట్ అమలును క్రమబద్ధీకరించడానికి వీలు కలుగుతుంది. ఖఓఉ ప్లాట్‌ఫామ్ ద్వారా ఇన్వెస్టర్లు ఎంట్రీ ఇచ్చి, తరువాత రెగ్యులర్ ట్రాకింగ్, సమస్య పరిష్కారం, ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయడం వంటి కీలక అంశాలపై ఇది పనిచేస్తుంది.

2. చిష్ట్రజీబిబంజూజూ గవర్నెన్స్ – మన మిత్ర ఇనిషియేటివ్

జనవరి 30న ఏపీ ప్రభుత్వం అధికారికంగా 161 ప్రభుత్వ సేవల ప్రారంభ సెట్‌తో వాట్సప్ గవర్నెన్స్ మన మిత్ర ప్లాట్‌ఫామ్ ప్రారంభించింది. దీని ద్వారా అదనపు సేవలను అందించడానికి ప్లాట్‌ఫామ్‌ను విస్తరించాలని చర్చించారు. తిరుమల తిరుపతి దేవస్థానం (బఆ) సేవలను కూడా చేర్చాలని భక్తులు కోరుతున్నందున, దేవాదాయ నుంచి మరిన్ని సేవలను ఇందులో అందుబాటులోకి తేవాలని ఐటీ మంత్రి నారా లోకేష్ నొక్కి చెప్పారు. సర్టిఫికెట్లు, ప్రభుత్వ పత్రాలను గవర్నమెంట్ ఆఫీసులకు వెళ్లకుండా వాట్సాప్ లో అందిస్తున్నారు. ఒఖూఖీఅ బస్ ట్రాకింగ్ ఫీచర్ ను అనుసంధానం చేయనున్నారు. సినిమా టికెట్లతో పాటు ఇతర సర్వీసులపై ప్రభుత్వం ఫోకస్ చేస్తోంది. సమర్థవంతమైన డిజిటల్ గవర్నెన్స్ లో భాగంగా వాట్సాప్ గవర్నెన్స్ తెచ్చి ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందుబాటులోకి తేవడంపై మంత్రులతో చంద్రబాబు చర్చించారు.

# సంగారెడ్డి అంబేద్కర్ స్టేడియం అభివృద్ధికి 32 కోట్లు మంజూరు చేయండి



**సంగారెడ్డి ప్రజాబలం ప్రతినిధి:**సంగారెడ్డి బి ఆర్ అంబేద్కర్ స్టేడియం అభివృద్ధి కొరకు 32 కోట్ల రూపాయలు మంజూరు చేయించాలని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డికి తెలిపిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్టేడియం కు సంబంధించిన ప్రతిపాదనలు అందచేయడం జరిగింది అందులో ఇండోర్ స్టేడియంలో బాస్కెట్ బాల్ ,కబ్బడ్డి,షటిల్, చెస్,హ్యాండ్ బాల్,వాలీ బాల్, జిమ్,మరియు ఔట్ డోర్ లో సింథటిక్ 800 మీటర్స్ రన్నింగ్ ట్రాక్,ఫూట్ బాల్,హాకీ,ఖో ఖో,బాక్స్ క్రికెట్ అన్ని క్రీడలను అభివృద్ధి చేయుటకు గాను సుమారు 32 కోట్ల రూపాయల ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ గ్రంధాలయా చైర్మన్ తోపాజి అనంత్ కిషన్ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ రామచందర్ నాయక్ కంది మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతి లాల్,యూత్ కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# కుల గణనపై మాట్లాడే నైతిక అర్హత బిఆర్ఎస్, బిజెపిలకు లేదు

**ప్రజాబలం ప్రతినిధి:**కరీంనగర్ లో మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన దేశానికే మార్గదర్శకం. భారత్ జూడో యాత్రలో రాహుల్ గాంధీ ఎప్పుడో స్పష్టం చేశారు ఎవరి లెక్క ఏంటో తేలాలని. బిఆర్ఎస్ బిజెపి దొందు దొందే రాంగ్ డైరెక్షన్ లో పోయేలా లాగ ఈ రెండు పార్టీలు ప్రవర్తిస్తున్నాయని అన్నారు. బిఆర్ఎస్ బిజెపిలకు కుల గణనపై మాట్లాడే నైతిక అర్హత లేదు.బిజేపి కులగణనను వ్యతిరేకిస్తు అపిడపిట్ ధాఖలు చేసింది.మొన్నటి సర్వేలో పాల్గొనని వారు కేసిఆర్ కేటీఆర్ హరీష్ రావు కు ఫామ్ లు పంపుతున్నాం.మేము ప్రణాళిక సంఘం ఆద్వర్యంలో కులగణన సర్వే చేశాం. మీ వివరాలు ఇప్పుడైనా ఇవ్వండి...అప్పుడే మీకు మాట్లాడే అవకాశం ఉంటుంది. సర్వేలో పాల్గొనని వారికి మాట్లాడే అర్హత హక్కు లేదు . బిజేపి కి చేతనైతే దేశవ్యాప్త సర్వే చేయడానికి కేంద్రంపై ఒత్తిడి తెచ్చి అనుమతి తీసుకోండి. నిర్ణయం నుంచి నివేదిక దాకా నివేదిక నుంచి నిధుల దాకా ఎలా అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది. కాంగ్రెస్ పార్టీ బిసిలకు న్యాయం చేసేలా కృషి చేస్తుంది. మేదావులు, అన్ని కులాల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తాం. ప్రజల్ని తప్పుదారి పట్టించే ప్రయత్నం చేయవద్దని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.

బిసి లలో ముస్లీం మైనారిటీ అనేది ఇప్పుడు కొత్తతి కాదు.అర్బన్ నక్సల్స్ పేరుతో ఒక సెక్షన్ క్రిందకు నెట్టవద్దు.ఎర్ర చొక్కా వెసుకున్న వాళ్ళంతా నక్సల్స్ అనడం సరైన పద్దతి కాదు.ప్రగతిశీల భావాలు కలిగిన తాను నిన్న నామినేషన్ సందర్భంగా ఎర్ర చొక్కా వేసుకున్నా.అంతమాత్రాన నేను నక్సలైట్ ను

# కుంభమేళా యాత్రలో విషాదం తిరుగు ప్రయాణంలో ప్రమాదం..ఏడుగురు మృతి

**మేడ్చల్ ప్రజాబలం ప్రతినిధి:**జిల్లా నాచారం నుంచి కుంభమేళాకు వెళ్లిన భక్తులు రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. కుంభమేళ ప్రయాగరాజు నుండి తిరుగు ప్రయాణం లో ఘటన జరిగింది. మధ్యప్రదేశ్ జబల్పూర్ శిరోహి ప్రాంతంలో మంగళవారం ఉదయం 9 గంటల పది పది నిమిషాలకు సంఘటన జరిగింది. ప్రమాదంలో ఏడుగురు మృతి చెందారని వార్త. ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి. వారికి స్థానిక ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. వీరంతా నాచారం రాఘవేంద్ర నగర్, కార్తికేయ నగర్ కు చెందిన వారు. రాఘవేంద్ర నగర్ చెందిన శశికాంత్ కుటుంబసభ్యులను మేడ్చల జిల్లా కలెక్టర్, బీజేపీ నేతలు ఫోన్ లో పరామర్శించారు. మృతులు ఆనంద్ కన్సారి, శశి కాన్సారి, రవి విశ్వనాథన్, టీవీ ప్రసాద్ , మల్లారెడ్డి, బాలకృష్ణ శ్రీ రామ్, రాజు.

# 2027లో జమిలీ ఎన్నికలు చింతా మోహన్

న్యూఢిల్లీ దేశ రాజధాని న్యూ ఢిల్లీలో దాగివున్న రాజకీయ రహస్యాన్ని కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ బయటపెట్టారు. 2027లో పార్లమెంట్, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి జమిలీ ఎన్నికలు రాబోతున్నాయని వెల్లడించారు.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇద్దరూ జాగ్రత్త పడాలని తెలియజేస్తున్నాను. నిన్న నేను ఢిల్లీ వచ్చాను. కాసేపు అటూ, ఇటూ, తిరిగాను. ఢిల్లీలో దాగివున్న రాజకీయ రహస్యం తెలిసిపోయిందని అన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి కావాల్సింది రుణాలు, ప్యాకేజీలు కాదు. శాశ్వత గనులు కావాలి. బళ్లారిలో వున్న ఇనుప ఖనిజ గనుల్లో ఒకటి విశాఖ ఉక్కుకు కేటాయించాలి. జార్ఖండ్ రాష్ట్రంలో వున్న బొగ్గు గనుల్లో ఒకటి వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు ఇవ్వాలి. కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఈ మధ్య కాలంలో ఉత్తుత్తి మాటలు మాట్లాడుతున్నాడు. కిషన్ రెడ్డి గారూ... ఉత్త మాటలు ఆపండి. మా ఏపీ ప్రయోజనాలను కాపాడండి. ఉక్కు ఫ్యాక్టరీ పై ఆధారపడ్డ వేలాది మంది కార్మికుల కుటుంబాల ప్రయోజనాలను కాపాడే విధంగా శాశ్వత ఘనులు వెంటనే కేటాయించాలని కోరుతున్నానని అన్నారు.

ఒక ముఖ్యమంత్రి పోలవరంలో 6000 కోట్లు అక్రమంగా సంపాదించాడు. ఆయన పేరు నేను చెప్పదలుచుకోలేదు. పోలవరం అవినీతిపై విచారణ జరిపించాలని ఢిల్లీ నుంచి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును డిమాండ్ చేస్తున్నాను. చంద్రబాబు నాయుడు చాలా భయస్తుడు. కాస్తో... కూస్తో... భయం, నీతి ఉంది. చాలా జాగ్రత్త పరుడు. పార్టీలు వేరైనా, మా ఇద్దరిదీ ఒకటే ప్రాంతం. చంద్రబాబు గురించి నాకు బాగా తెలుసుని అన్నారు.

# అర్చకులపై దాడి చేయడం హేయమైన చర్య -ఖండించిన వి.హెచ్.పి అర్చక పురోహిత్ సహా ప్రముఖ్ ఓరుగంటి సురేష్

బూర్గంపాడు చిలుకూరు ఆలయంలోని ప్రధానార్చకులు రంగరాజన్ పై జరిగిన హత్యాయత్నాన్ని విశ్వ హిందూ పరిషత్ (వి.హెచ్.పి) అర్చక పురోహిత్ సహా ప్రముఖ్ ఓరుగంటి సురేష్ కుమార్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం మండలంలోని సారపాక ప్రధాన కేంద్రంలో గల సాకేతపురి ఆంజనేయ స్వామి వారి ఆలయంలో విలేకరులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ అర్చకులపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. రంగరాజన్ పై జరిగిన దాడిని దేవాలయ వ్యవస్థపై, అర్చక వ్యవస్థపై, సామాజిక సంస్కరణ వ్యవస్థపై, యావత్ హిందూ సమాజంపై జరిగిన దాడిగా వి.హెచ్.పి భావిస్తుదని తెలిపారు. దాడికి పాల్పడ్డ సంఘవిద్రోహ శక్తులను చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. సనాతన ధర్మపరంపరకు అవమానం కలిగించిన దోషులను హిందూ సమాజం ఏనాటికి క్షమించదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇటీవల శ్రీ సీతారాముల పుణ్య క్షేత్రం అయిన భద్రాచలంలో పి.డి.ఎస్.యు విద్యార్థి సంఘం నిర్వహించిన సమావేశానికి ఆంధ్రప్రదేశ్ కు చెందిన రమేష్ పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర సభల్లో శ్రీరాముని, రామాయణాన్ని కించపరిచే విధంగా మాట్లాడితే నోరు మెదపక పోవడం బాధాకర విషయమన్నారు. రంగరాజన్ పై జరిగిన హత్యాయత్నం పై ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేసి పూర్తి స్థాయి విచారణ జరిపించాలని, నింధితుల వెనకాల ఉన్న సంఘ విద్రోహ శక్తులను చట్టప్రకారం ఉక్కుపాదంతో అణిచివేసే చర్యలు పోలీసులు వెంటనే తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రంగరాజన్ తగిన భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని విశ్వ హిందూ పరిషత్ తరుపున కోరారు.

# పరవళ్లు తొకుతున్న కాళేశ్వర జలాలు... కాల్వల వద్ద ఆనందం తో పరవశించిన హరీష్



**సిద్దిపేట ప్రజాబలం ప్రతినిధి:**సిద్దిపేట చిన్నకోడూరు మండలం సలేంద్రి గ్రామంలో రంగనాయక సాగర్ కాలువను పరిశీలించిన మాజీ మంత్రి హరీష్ రావు, కాలువలో ప్రవహిస్తున్న గోదావరి జలాలను చూసి సంతోషించారు. రైతులకు సాగునీరు అందడంపై హర్షం వ్యక్తం చేస్తూ, కాలువ పక్కన ఆగి సెల్ఫీ దిగారు. అనంతరం స్థానిక రైతులతో ముచ్చటించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

తరువాత మెట్టుపల్లి గ్రామంలోని పొద్దుతిరుగుడు (సన్ఫ్లవర్) తోటలను సందర్శించి, అక్కడి రైతులతో ముఖాముఖి చర్చించారు. రైతులు మార్కెటింగ్ సమస్యలను, పంటకు సరైన ధర లేకపోవడం వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించగా, తక్షణమే ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.



సన్ఫ్లవర్ పంటకు తగిన మద్దతు ధర (ఓాఖ) కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని హరీష్ రావు స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే ప్రత్యేక కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతులకు గిట్టుబాటు ధర అందించాలన్నారు. రైతుల అవగాహన కోసం పంట వివరాలను ఆన్లైన్లో పొందుపరిచి, మార్కెట్ పరిస్థితుల గురించి ముందస్తు సమాచారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

సాగునీరు అందించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించడం వల్లే ఇప్పుడు పంట పొలాలకు గోదావరి జలాలు అందుతున్నాయని చెప్పారు. నిత్యం నీటి కొరతతో తిప్పలు పడే ఈ ప్రాంతాలు సాగునీటి సౌకర్యంతో పచ్చగా మారాయని, ఇది కెసిఆర్ గారి దూరదృష్టితోనే సాధ్యమైందని హరీష్ రావు గుర్తు చేశారు.కానీ ప్రస్తుత ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితో రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని హరీష్ రావు విమర్శించారు. రైతుల కోసం నిరంతర పోరాటం కొనసాగిస్తామని, రైతుల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు

# తిరుపతిని టూరిజం హబ్ గా తీర్చిదిద్దుతాం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

తిరుపతిని టూరిజం హబ్ గా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అభివృద్ధి పరుస్తోందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. తిరుపతి - ప్రయాగ్ రాజ్ ప్యాకేజి టూర్ బస్సును మంగళవారం ఉదయం అలిపిరి గరుడా సర్కిల్ వద్ద జెండా ఊపి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. మహాకుంభమేళలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించే విధంగా మంగళవారం, బుధవారంతో పాటు ఈనెల 18వ తేదీ పర్యాటక శాఖ బస్సులను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. 144 ఏళ్ళకు ఒకసారి వచ్చే మహాకుంభమేళను ప్రధానమంత్రి నరేంద్ర మోది ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఏర్పాట్లు చేశారని ఆయన చెప్పారు. మహాకుంభమేళలో పవిత్ర పుణ్య స్నానాలు ఆచరిస్తే మోక్షం లభిస్తుందని భక్తుల విశ్వామని ఆయన తెలిపారు. ప్రయాగ్ రాజ్ వెళ్ళేందుకు విమాన, రైలు సౌకర్యం ఉన్న భక్తులకు అందుబాటు ధరల్లో టూరిజం శాఖ బస్సు ప్యాకేజీలను ఏర్పాటు చేసిందని ఆయన చెప్పారు. ఈ అవకాశాన్ని భక్తులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. తిరుపతిని టూరిజం హబ్ గా నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్ కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. మహాకుంభ మేళలో 45కోట్ల మంది భక్తులు ఇప్పటి వరకు పుణ్యస్నానాలు ఆచరించారని టిటిడి పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి తెలిపారు. సామాన్య భక్తులకు మహాకుంభమేళలో పాల్గొనే అవకాశం తొమ్మిది రోజుల టూర్ ప్యాకేజిగా టూరిజం శాఖ కల్పించడం అభినందనీయమని ఆయన చెప్పారు. టిటిడి సైతం మహాకుంభమేళలో భాగస్వామ్యమై సేవలందిస్తున్నదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టూరిజం రీజనల్ డైరక్టర్ రమణ ప్రసాద్, డివిఎం శ్రీనివాసులు జనసేన నాయకులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, యువరాజ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నాగార్జున రావు, ఆముదాల వెంకటేశ్, మునస్వామి, శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్కూలు లో డ్రగ్స్ పై అవగాహనా సదస్సు

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**సమాజంలో మాదకద్రవ్యాలు మరియు మాదకద్రవ్య దుర్వినియోగాన్ని నియంత్రించే చర్యలు కోసం మంగళవారం నాడు బండ్లగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో లోన్ని గౌస్ నగర్ వా ప్రభుత్వ స్కూల్ లో పోలీసులు అవగాహనా సదస్సు నిర్వహించారు. డ్రగ్స్ రహిత తెలంగాణ రాష్ట్రం కోసం గా ప్రభుత్వం సహకారం తో పోలీస్ లు విశేషంగా నిర్వహించడం జరగండంతో పిల్లను విశేషంగా అక్కటుకుంది. డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించిన బండ్లగుడ పోలీసులు డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ సబ్ ఇన్స్పెక్టర్ నాగ రాజ్ రెడ్డి , ఎసిపి చాంద్రాయణ గుట్ట మనోజ్ కుమార్ ఆధ్వర్యం లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ యాంటి నార్కోటిక్స్ డైరెక్టర్ సందీప్ శాండిల్యా తో పాటు నార్కోటిక్స్ ఎసిపి సుబ్బరామి రెడ్డి, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ లు విచ్చేశారు. సందీప్ షిండాల్య స్కూల్ పిల్లలతో మాట్లాడుతూ డ్రగ్స్ వాడటం వల్ల కలిగే నష్టాలను తెలియ చేశారు. పిదప పిల్లలకు డ్రగ్స్ కు సంబందించి నా వీడియోలు చూపించి మీరు బాగుంటే దేశం బాగుంటుంది అని అన్నారు

# తహశీల్దారుపై చర్యలకు లోకాయుక్త ఆదేశాలు

## -పట్టా రద్దుకు లోకాయుక్త సిఫారసు.

## -ప్రభుత్వ భూములను ఆన్ లైన్ ఎక్కించుకున్న వ్యక్తులపై క్రిమినల్ కేసులు

బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల మండలం తహశీల్దారు కార్యాలయంలో గతంలో తహశీల్దారుగా విధులు నిర్వర్తించిన శేషారామ్ సింగ్, మండల రెవిన్యూ ఇన్ స్పెక్టర్ ఎం.దక్షిణామూర్తి, గ్రామ రెవిన్యూ అధికారులు ఎస్. రామకృష్ణారెడ్డి, కె. ఓబులయ్యల పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని లోకాయుక్త ఆదేశించినట్లు ప్రముఖ న్యాయవాది, సామాజిక కార్యకర్త పోతుగంటి సయ్యద్ హుస్సేన్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. వీరితో పాటుగా ప్రభుత్వ భూములను అక్రమంగా ఆన్ లైన్ ఎక్కించుకున్న పువ్వాడి క్రిష్ణమూర్తి, ఎం.గురవయ్య కె. వెంకటరామయ్య, ఎస్. రామమూర్తి లపై క్రిమినల్ కేసులు నమోదుకు లోకాయుక్త ఆదేశించినట్లు తెలిపారు. 2023లో రంగసముద్రం రెవిన్యూ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 1188-2 ఇ, లోని విస్తీర్ణం 3 ఎకరాలు ప్రభుత్వ భూమిని పువ్వాడి కృష్ణమూర్తికి వెబ్ లాండ్ ఆన్ లైన్ నందు నమోదు చేసి పట్టాదార్ పాస్ బుక్ మంజూరు చేశారని తెలిపారు.

సర్వే నెంబర్ 1188-6 లోని, విస్తీర్ణం య 11-50 సెంట్లు ప్రభుత్వ భూమిని డబ్బు, రాజకీయ పలుకుబడి కలిగిన ఎం.గురవయ్య,

కె. వెంకటరామయ్య, ఎస్ రామమూర్తి ల పేరుతోటి వెబ్ లాండ్ ఆన్ లైన్ నందు నమోదు చేసి పట్టాదారు పాస్ బుక్ లు మంజూరు చేశారని తెలిపారు. ప్రభుత్వ ఆస్తులు, ప్రజల ఆస్తులకు నష్టం కలిగించి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడిన తహశీ ల్దారు తో పాటుగా, రెవిన్యూ అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆస్తులు, ప్రజల ఆస్తులను కాపాడవలసినదిగా కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ లోకాయుక్తలో ఫిర్యాదు చేశానన్నారు. దీనిపై స్పందించిన లోకాయుక్త జడ్జి వారు విచారణ చేపట్టి అక్రమాలకు పాల్పడిన అప్పటి తహశీల్దారు శేషారామ్ సింగ్, రెవిన్యూ ఇన్ స్పెక్టర్ ఎం. దక్షిణామూర్తి, గ్రామ రెవిన్యూ అధికారులు రామక్రిష్ణారెడ్డి, కే. ఓబులయ్యలపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కడప జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. అదేవిధంగా అక్రమంగా ప్రభుత్వ భూములను ఆన్ లైన్ ఎక్కించుకున్న పువ్వాడి క్రిష్ణమూర్తి, ఎం.గురవయ్య, కె. వెంకటరామయ్య, ఎస్ రామమూర్తి ల కు మంజూరు చేసిన పట్టాదార్ పాస్ బుక్ లు రద్దుపరచి, వెబ్ లాండ్ ఆన్ లైన్ నమోదులు తొలగించి, ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ఆదేశాలు జారీ చేయటంతో పాటుగా అక్రమంగా ప్రభుత్వ భూములు ఆన్ లైన్ ఎక్కించుకున్న ప్రైవేట్ వ్యక్తులపై తక్షణం క్రిమినల్ కేసులు నమోదు కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

# నడిరోడ్డుపై ప్రయాణికులను వదిలేసిన శ్రీకృష్ణ ట్రావెల్స్



**రంగారెడ్డి ప్రజాబలం ప్రతినిధి:** శంషాబాద్ మండలం లోని పాల్మాకుల్ వద్ద శ్రీకృష్ణ ప్రైవేట్ ట్రావెల్స్ సిబ్బంది ప్రయాణికులను అర్థాంతరంగా దింపి వెళ్లిపోయారు. ఆర్టీఏ అధికారుల తనిఖీల తో ప్రయాణికులను నడిరోడ్డు మీద దింపేసారు. బస్సు ఫిట్నెస్, పర్మిట్ లేకపోవడంతో బస్సు చెడిపోయింది అంటూ ప్రయాణికులను తప్పుదోవ పట్టించి పాల్మాకుల్ వద్ద దింపేసారు. శ్రీకృష్ణ ట్రావెల్స్ బస్సులో తిరుపతి నుండి హైదరాబాద్ 43 మంది ప్రయాణికులు వస్తున్నారు. నడిరోడ్డుపై దింపేయడంతో వృద్ధులు, మహిళలు పసిపిల్లల



అవస్థలు పడ్డారు. సమయానికి హైదరాబాద్ చేరుకోకపోవడంతో ఉద్యోగుల అవస్థలు పడ్డారు. శంషాబాద్ పరిధిలోని తొండుపల్లి వద్ద హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై ఆర్టీఏ అధికారుల తనిఖీలు నిర్వహిస్తున్న సమయం లో ఇది జరిగింది..

## రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కలిసిన సర్పంచుల సంఘం నేతలు

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటై పద్నాలుగు నెలలు గడుస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో ప్రభుత్వం కాలయాపన చేస్తూ, క్లిష్టమైన పరీక్షల సమయంలో ఎన్నికలు నిర్వహించడం విడ్డూరమని రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అన్నారు. సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్ మరియు తాజా మాజీ సర్పంచులతో కలిసి హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘానికి పలు అంశాలపై విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎన్నికల సంఘం సంయుక్త కార్యదర్శి జయసింహా రెడ్డికి వినతి పత్రం అందజేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు తొలి మెట్టైన పదవ తరగత,ఇంటర్ పరీక్షల సమయంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించవద్దని కోరారు. గ్రామీణ ప్రాంతాలలో ఎన్నికల నిర్వహణతో విద్యార్థులు విద్యాభ్యాసంపై ఏకాగ్రత కోల్పోతారని మరియు తీవ్ర ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉన్నందున పరీక్షలు ముగిసిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని అభ్యర్థించారు. అదేవిధంగా గడిచిన ఐదు సంవత్సరాలలో గ్రామపంచాయతీలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి , వాటి తాలూకు బిల్లులు అందక సర్పంచులు ఆర్థికంగా కుదేలైపోయారని అన్నారు. వెంటనే సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించి, ఎన్నికలు నిర్వహించాలని ఈసీని కోరుతూ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సంఘం నేతలు మాట్లాడుతూ బిల్లులు చెల్లించకుండా రేవంత్ సర్కార్ సర్పంచులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని, ఎన్నికల ముందు సర్పంచులను ఆదుకుంటామని హామీ ఇచ్చిన రేవంత్ సర్కార్ ఎన్నికలయ్యాక మాట తప్పడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని,ఖచ్చితంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఎన్నికలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి, ఎస్సీ వర్గీకరణలో తగు న్యాయం చేసి ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల

## మినీ మేడారం జాతరకు అంతా సిద్ధం

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో ఫిబ్రవరి 12 నుండి 15 వరకు నిర్వహించే మినీ మేడారం జాతర సర్వం సిద్ధమైంది. మేడారం సమ్మక్క- సారలమ్మ వనదేవతల మినీ జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తుల సౌకర్యార్థం మినీ మేడారం జాతర విజయవంతం చేయడానికి ముందు నుంచే ప్రత్యేక ప్రణాళికతో అన్ని శాఖల అధికారులు, పూజారులు సమన్వయంతో ముమ్మరంగా పనులు చేపట్టి, భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. గురువారం తాడ్వాయి మండలం లోని మేడారం లో పలు శాఖల అధికారులతో కలిసి వైద్య శిబిరం, జంపన్న వాగు వద్ద స్నాన ఘట్టాలను,మహిళలు బట్టలు మార్చుకోవడానికి ఏర్పాటు చేసిన గదులను పరిశీలించిన అనంతరం గద్దెల ప్రాంతంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతరకు 10 నుండి 20 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉండడంతో దానికి అనుగుణంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని, నాలుగు రోజులపాటు జరిగే జాతర సందర్భంగా నిరంతరం విద్యుత్ సరఫరా చేయడమే కాకుండా వైద్య సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని తెలిపారు. వైద్య శాఖ సిబ్బంది అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని,అత్యవసర సమయాలలో ఇబ్బందులకు గురయ్యే వారిని జిల్లా కేంద్రానికి తరలించడానికి వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. గద్దెల ప్రాంతంలో క్యూలైన్ల వద్ద తొక్కిసలాట జరగకుండా చోరీ సంఘటన జరగకుండా పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జంపన్న వాగు, గద్దెల ప్రాంతం, మేడారం పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య కార్మికులచే నిరంతరం శుభ్రం చేయించాలని డిపిఓను ఆదేశించారు. భారీ సంఖ్యలో వాహనాలు వచ్చిన పక్షంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలలో వాహనాలు నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలని, నిరంతరం పోలీస్ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రస్తుతం ఎండలు మండిపోతున్న సందర్భంగా గద్దెల ప్రాంతంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా చలువ పందిర్లను ఏర్పాటు చేయడమే కాకుండా మ్యాట్లను ఏర్పాటు చేయాలని దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు.

దాదాపు 5 కోట్ల 30 లక్షల రూపాయలతో వివిధ పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు.

జాతరను పురస్కరించుకొని పలుచోట్ల ప్రత్యేకంగా మరుగుదొడ్లను ఏర్పాటు చేశామని, త్రాగునీటి కొరత ఏర్పడకుండా నిరంతరం నీటిని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. నాలుగు రోజుల పాటు జరిగే జాతరను పురస్కరించుకొని ఆర్టీసీ అధికారులు హనుమకొండ జిల్లా కేంద్రం నుండి నిరంతరం బస్సులను మేడారం నడిపించనున్నారని, జాతరకు వచ్చే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు. వనదేవతలను దర్శించుకోవడానికి వచ్చే సందర్శకులు తమ మొక్కులను చెల్లించుకొని తిరుగు ప్రయాణం కావాలని ఆయన సూచిం

## ఎల్వోసి మంజూరు చేయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

### -చిక్సిత కోసం రెండు లక్షల యాభై వేల ఎల్వోసి చెక్కు అందజేత

మంథని పట్టణానికి చెందిన మంథని ప్రభాకర్ గుండె బైపాస్ సర్జరీ సమస్యకి సంబంధించి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతు సహాయం కొరకు తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు తెలుపగా వెంటనే స్పందించిన ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తనీ వీరికి రెండు లక్షల యాభై వేల ఎల్వోసి మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు మంగళవారం వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎల్వోసి పత్రాలను అందజేశారు. రెండు లక్షల యాభై వేల రూపాయల ఎల్వోసి మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కు ప్రభాకర్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# సోఫా రిపేర్ దుకాణంలో అగ్ని ప్రమాదం



**వికారాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** సోఫా రిపేర్లు చేసే దుకాణంలో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ సంఘటన మంగళవారం తాండూరు పట్టణంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని శివాజీ చౌక్ నుంచి మల్ రెడ్డిపల్లి వెళ్లే మార్గంలో మహమ్మద్ అబ్దుల్ రెహమాన్ అనే వ్యక్తి సోనియా రెగ్జిన్, సోఫా ఫర్నీచర్ రిపేరు దుకాణం నిర్వహిస్తున్నారు. మంగళవారం ఉదయం వేళ షాపులో అకస్మాత్తుగా మంటలు అంటుకున్నాయి. చూస్తుండగానే మంటలు షాపు మొత్తం వ్యాపించాయి.దాదాపు 15 నిమిషాల పాటు మంటలు చెలరేగాయి. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. వార్డు మాజీ కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్ కూడా సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక సేవలు అందించారు. ప్రమాదం జరిగిన దుకాణానికి పక్కనే ప్రైవేటు స్కూల్ కొనసాగుతుంది. ప్రమాదం జరిగిన వెంటనే యజమాన్యం అప్రమత్తమై పిల్లలను స్కూలు నుంచి బయటకు తరలించారు. మరోవైపు అగ్ని ప్రమాదానికి యజమాని నిర్లక్ష్యమే కారణమని స్థానికులు ఆరోపించారు. ఈ అగ్ని ప్రమాదంతో యజమానికి సుమారు రూ. 2లక్షల వరకు ఆస్థినష్టం జరిగినట్లు తెలిసింది.స్థానికంగా ఈసంఘటన

## పిల్లలకు విషం తాగించి తానూ తాగి?

మహబూబాబాద్ డోర్నకల్ మండలం జోగ్య తండలో విషాదం నెలకొంది. ఓ తల్లి తన బిడ్డలకు శీతలపానీయంలో విషయం కలిపి తాగించింది. తరువాత తానూ ఆత్మహత్యకు యత్నించింది. విషం తాగిన ఆ చిన్నారులు చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు. జోగ్య తండా గ్రామానికి చెందిన వెంకటేష్ ఆటో నడిపి జీవనోపాధి పొందుతున్నాడు.ఈ క్రమంలో గత మూడు నెలల క్రితం మృతి చెందాడు.అతనికి భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఏమైందో ఏమో నాలుగైదు రోజుల క్రితం ఇద్దరు పిల్లలకు తల్లి విషమిచ్చిందని ప్రచారం జరుగుతుంది.ఆ చిన్నారులు హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలుస్తోంది.ఆ తల్లి సైతం ఆత్మహత్యయత్నానికి పాల్పడినట్లు సమాచారం.పిల్లల పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెబుతున్నారు

## ఆర్టీసీ బస్సులో మంటలు

పల్నాడు అమరావతి నుండి క్రోసూరు వెళ్తున్న ఆర్టీసీ బస్సులో మంటలు చేలరేగాయి. తురగావారిపాలెం సమీపంలోకి వచ్చిన సమయంలో ఒక్కసారిగా బస్సు ఇంజిన్ లొ మంటలు వచ్చాయి. అప్రమత్తమైన బస్ డ్రైవర్ బస్సును నిలిపివేసాడు. ప్రమాదం సమయంలొ బస్సులో పది మంది ప్రయాణికులున్నారు. ప్రయాణి కులుఅందరూసురక్షితంగా బయట పడ్డారు.స్థానికులుమంటలను అర్పివేసారు.

## నిజాంపేటలో అక్రమ కట్టడాల కూల్చివేతలు

**రంగారెడ్డి ప్రజాబలం ప్రతినిధి:** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట సర్వేనెంబర్ 334 ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలను రెవెన్యూ అధికారులు కూల్చివేతలు చేపట్టారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి నిర్మించిన కట్టడాలను భారీ పోలీసుల బందోబస్తు మధ్య జే సి బీ సహాయంతో కూల్చివేశారు. కూల్చివేతలు కొనసాగించకుండా స్థానికంగా ఉన్న కాంగ్రెస్ నాయకులు కోరడంతో అధికారులు కూల్చివేతలను తాత్కాలికంగా నిలిపి వేశారు.

## బాసర ఆలయంలో త్రిపుర గవర్నర్ ప్రత్యేక పూజలు

**నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:** త్రిపుర గవర్నర్ ఇంద్ర సేనా రెడ్డి బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోదావరిలో పుణ్యస్నానం ఆచరించి అమ్మవారిని దర్శించుకున్నారు. అయన ఆలయ అధికారులు,అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. వేద పండితులు అమ్మవారి హారతి, తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. తరువాత అయన బాసర ఆలయ సమీపంలో ప్రతి సంవత్సరం నిర్వహించే బ్రహ్మీ తీర్థం లో పాల్గొన్నారు.

# మల్లారెడ్డి యూనివర్సిటీ లో మేడ్చల్ రెవెన్యూ అధికారుల సర్వే

**మేడ్చల్ ప్రజాబలం ప్రతినిధి:** జిల్లా మైసమ్మగూడ మల్లారెడ్డి యూనివర్సిటీ లో మేడ్చల్ రెవెన్యూ అధికారుల సర్వే నిర్వహించారు. సర్వే నంబర్ 641,642,643,644,641/౦౦ లో మొత్తంగా 7 ఎకరాల భూమిని కబ్జా చేసి మల్లారెడ్డి యూనివర్సిటీ నిర్మించాడని కోర్టుకు వెళ్ళారు బహదూర్ పల్లి గ్రామానికి చెందిన పిట్ల యాదగిరి, పిట్ల సత్తెమ్మ. తమకు వంశ పారపర్యంగా వస్తున్న భూమిని చామకూర మల్లారెడ్డి,అధికారం అడ్డు పెట్టుకొని కబ్జా చేశాడని,తమకు న్యాయం కావాలని 2014 నుండి అధికారుల చుట్టూ తిరుగుతున్నామని ఆరోపించారు. ఫిబ్రవరి 2వ తారీకు కోర్టు ఉత్తర్వుల ప్రకారం భూమిని సర్వే చేయాలని, మల్లారెడ్డి యూనివర్శిటీలోని భూమి కబ్జాకు గురైందా లేదా అనేది సర్వే చేసి రిపోర్ట్ ఇవ్వాలని రెవెన్యూ అధికారులను కోర్టు ఆదేశించింది. కోర్టు ఆదేశాలతో మల్లారెడ్డి యూనివర్సిటీ కి చేరుకున్న మేడ్చల్ మండల రెవెన్యూ సిబ్బంది,సర్వే పూర్తి చేసి రిపోర్టును అడ్వకేట్ కమిషనర్ అందజేస్తామని తెలిపారు.

అయితే సర్వే చేసేందుకు వచ్చిన అధికారులను మొదట కళాశాల లోనికి అనుమతించకుండా సిబ్బంది ఇబ్బందులకు గురి చేశారు.తర్వాత మల్లారెడ్డి

# దేవుని పేరు, రాముని పేరు మీద దాడులు చేయడం దురదృష్టకరం.

### -రంగరాజన్ పై దాడి అమానవీయ చర్య, తీవ్రంగా ఖండిస్తున్నాం

### -తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



మంథనిదేవుని పేరు, రాముని పేరు మీద దాడులు చేయడం దురదృష్టకరమని, రంగరాజన్ పై దాడి అమానవీయ చర్య అని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్ పై దాడి జరగగా జిల్లా ఇన్చార్జి ఐటీ, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మంగళవారం ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వి హనుమంతరావు లతో కలసి రంగరాజన్ దగ్గరికి వెళ్లి పరామర్శించారు. సౌందర్య రాజన్ ను కలిసి ఆరోగ్య పరిస్థితిని మంత్రి శ్రీధర్ బాబు, మహేందర్ రెడ్డి ఆరా తీసిశారు. దాడి ఘటనను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాముని పేరు పై దాడులు చేస్తే సహించేది లేదన్నారు. నిందితుల్లో ఇప్పటికే కొందరిని పోలీసులు అరెస్టు చేశారన్నారు రామరాజ్యం పేరా అరాచకాలు సాగిస్తే సహించేది లేదన్నారు. చిలుకూరు బాలాజీ దేవాలయం వద్ద భద్రత పెంచమని ఆదేశిస్తున్నామన్నారు.

## సుప్రీంకోర్టులో విచారణకు వచ్చిన న్యాయవాద దంపతుల హత్య కేసు

### -ఈ కేసు విచారణను సిబిఐ కి అప్పగించడానికి తమకు అభ్యంతరం లేదన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది

### -కోర్టు ఆదేశిస్తే ధర్యాప్తు చేయడానికి తమకు అభ్యంతరం లేదన్న సిబిఐ న్యాయవాది

### -ఈ కేసులో ఏమి జరుగుతుందో అని ఉత్కంట గా ఎదురు చూస్తున్న మంథని నియోజకవర్గ ప్రజలు

మంథని దాదాపు నాలుగేళ్ల క్రితం మంథని నియోజకవర్గం కమాన్ పూర్ మండలంలో దారుణ హత్యకు గురయిన న్యాయవాద దంపతులు గట్టు వామన్ రావు -నాగమణి ల హత్య కేసుపై మంగళవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. మంథని మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన గట్టు కిషన్ రావు తన కొడుకు వామన్ రావు, కోడలు నాగమణిల హత్య కేసులో విచారణ పారదర్శకంగా జరగలేదని, అసలు నిందితులను తప్పించారంటూ ఆయన తండ్రి గట్టు కిషన్ రావు సుప్రీం కోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా పిటిషనర్ తరపు న్యాయవాదులు హత్య ఘటనలో పుట్ట మధుకర్ హస్తం ఉందని గట్టు వామన్ రావు మరణ వాంగ్మూలం లో ఆయన పేరు ఉందని వాదించగా, డిఫెన్స్ న్యాయవాదులు పుట్ట మధుకర్ కు సంభందం లేదని, కక్ష పూరితంగా ఆయన పేరును ఇరికించారని వాదించారు. ఈ కేసు విచారణను సిబిఐ కి అప్పగించడానికి తమకు అభ్యంతరం లేదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది కోర్ట్ కు తెలుపగ, కోర్టు ఆదేశిస్తే ధర్యాప్తు చేయడానికి తమకు అభ్యంతరం లేదని సిబిఐ న్యాయవాది తెలిపారు. దీనిపై డిఫెన్స్ వారి కౌంటర్ కు రెండు వారాలు గడువు ఇస్తూ కేసును వాయిదా వేశారు. కాగా మరో వారం రోజుల్లో హత్య జరిగి నాలుగు ఏండ్లు గడుస్తున్న సందర్భంగా ఈ కేసులో ఏమి జరుగుతుందో అని మంథని నియోజకవర్గ ప్రజలు ఉత్కంట గా ఎదురు చూస్తున్నారు.

## కులగణన టాప్...

**నల్గోండ ప్రజాబలం ప్రతినిధి:** ఫిబ్రవరి 11 దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా తెలంగాణలో సామాజిక , ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన సర్వే నిర్వహించడం చారిత్రాత్మకం అని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో ఓటర్ల జాబితాకు, కుల గణన సర్వేలో తేలిన సమగ్ర సర్వేలో తేలిన లెక్కలకు అసలు పొంతన లేదన్నారు. కొందరికి రెండు చోట్ల ఓట్లు ఉండటం, కొందరు సర్వేలో పాల్గొనకపోవడం అందుకు కారణమన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని తన నివాసంలో గుత్తా సుఖేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఏ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించని విధంగా 94, 863 ఎన్యుమరేటర్స్ , 9 628 సూపర్ వైజర్స్, 76,000 డేటా ఎంట్రీ ఆపరేటర్లు 50 రోజుల్లో తెలంగాణలో సమగ్ర సర్వేను నిర్వహించారు. ఈ సర్వేలో 97 శాతం రాష్ట్ర ప్రజలు పాల్గొని తమ వివరాలు నమోదు చేసుకున్నారు. ఓటర్ల జాబితా ఆధారంగా చేసుకుని సర్వే లెక్కలు సరిగ్గా లేవనడం కరెక్ట్ కాదు. ఎందుకంటే ఓటర్ లిస్టుకి , సమగ్ర సర్వే లెక్కలకు కచ్చితంగా వ్యత్యాసం ఉంటుంది. కొందరు వ్యక్తులు 2 చోట్లా ఓటు హక్కు కలిగి ఉన్నారు. ఓటర్ లిస్ట్ ఆధార్ కి అనుసంధానం చేస్తే లెక్కలు కాస్త మ్యాచ్ అవుతాయి. రాజకీయ ప్రయోజనాల కోసం సమగ్ర, కులగణన సర్వే లెక్కలు తప్పుడు జాబితా అని విమర్శలు చేయడం సరికాదు.

# జలమండలి ఏం.డి నీ కలసిన మణికొండ నాయకులు



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 11 ఫిబ్రవరి 2025** మణికొండ భారత రాష్ట్ర సమితి నాయకులు మరియు కార్యకర్తలు ప్రజాభిప్రాయ సేకరణ కార్యమంలో ఇప్పటి వరకూ సేకరించి, డివిజన్ 18 జలమండలి అధికారులకు ఇచ్చిన పిర్యాదు కాపీలను సదరు ఖైరతాబాద్ జలమండలి ఆఫీసు సందర్శించి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డిని మర్యాద పూర్వకంగా భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఆధ్వర్యంలో కలసి తత్వార మణికొండ పురపాలక సంఘ పరిధిలో నెలకొన్న మంచినీటి సమస్య గురించి వివరించి వారికి పార్టీ తరపున ఒక మెమొరండం సమర్పించడం జరిగింది. మెమరీండంలోని ప్రధాన అంశాలు

1. మణికొండ పురపాలక సంఘం పరిధిలో భూగర్భ జలాలు అడుగంటిన కారణంగా బోర్లు ఎండి పోవడం పురజనులంతా కేవలం జలమండలి సరఫరా చేసే నీటి మీద ఆధార పడటంతో, రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఇప్పటి నుంచే తగినన్ని ట్యాంకర్లు ఏర్పాటు చేయడం.

2. నెమలి నగర్ లో స్థలం కేటాయించిన చోట 0.5 ఎం.ఎల్.డి నిర్మించడం మరియు గోల్కొండ హిల్స్ కాలనీ వారు రిజర్వాయర్ నిర్మించుట కొరకు తగినంత స్థలం కేటాయించుట కొరకు ముందుకు వచ్చిన కారణంగా ఆ స్థలంలో కూడా రిజర్వాయర్ నిర్మిస్తే చుట్టు పక్కన ఉన్న కాలనీలు అన్నిటికీ మంచినీటి సదుపాయం కలుగుతుంది.

3. ప్రస్తుతం నీటి కనెక్షన్ల కొరకు అర్జీ పెట్టుకొని సాంకేతిక కారణాల వల్ల జలమండలి వారు కనెక్షన్ ఇవ్వలేని కారణంగా వారికి టెంపరరీ క్యాన్ నంబర్లు ఇవ్వాల్సిందిగా కోరడమైనది.

4. మణికొండ మున్సిపాలిటీ పరిధిలో కొన్ని గేటెడ్ కమ్యూనిటీలకు డిస్ట్రిబ్యూషన్ లైన్ వేయకుండా మెయిన్ లైన్ నుంచి కనెక్షన్ ఇచ్చిన కారణంగా రాబోవు కాలంలో మణికొండ నివాసస్తులు మంచినీటి ఎద్దడి ఎదుర్కొనే అవకాశం ఉంది. దీని కారణంగా డిపార్ట్మెంట్కు ఆదాయ వనరుల్లో కోతపడుతుంది కావున డిస్ట్రిబ్యూషన్ లైన్లు వేయమని మనవి.

4. పంచవటి మరియు ఇతర కాలనీలలో ఒక గంట సమయము నీటి సరఫరా చేయవలసి ఉండగా 40 నుంచి 45 నిమిషాలు మాత్రమే మంచినీరు వస్తున్న కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.

కావున పైన తెలిపిన విషయాలపై తక్షణమే స్పందించి జలమండలి వారు తగు చర్యలు తీసుకోగలరని పార్టీ తరపున అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్ రావు, ఉపేందర్నాధ్ రెడ్డి, ఎర్పుల శ్రీకాంత్, సంగం శ్రీకాంత్, గోరుకొంటి విఠల్, రామసుబ్బ రెడ్డి, భాను చందర్, ఆరీఫ్ మొహమ్మద్, బొడ్డు శ్రీధర్ తది తరులు మనవి చేయడం జరిగింది.

# విజయవంతంగా ప్రధానమంత్రి విశ్వకర్మ శిక్షణ తరగతులు.




**గజ్వేల్ నియోజకవర్గం ఫిబ్రవరి, 11 ప్రాజబలం ప్రతినిధి** :-దేశం లోని విశ్వకర్మలకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెద్దపీట వేసి ఆర్థికంగా, సామాజికంగా ప్రోత్సహిస్తుందని బిజెపి సోషల్ మీడియా ఇన్చార్జి, ఐటి సెల్ కన్వీనర్ వెంకట చారి తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని విశ్వకర్మ లకు కామారెడ్డి లో గత సోమవారం నుండి ఈ సోమవారం వరకు జరిగిన శిక్షణ తరగతులు విజయవంతం అయినాయని భారతీయ జనతా పార్టీ ఐటి సేల్ కన్వీనర్, సోషల్ మీడియా ఇన్చార్జి వెంకట్ చారి తెలిపారు. ప్రధానమంత్రి విశ్వకర్మ ట్రైనింగ్ సెంటర్ లో నైపుణ్యత తో కూడిన పలు అంశాలపై థిరి క్లాస్ చెప్పడమే కాకుండా ప్రాక్టికల్ గా అనేక పని ముట్ల తయారి విధానం ను నేర్పించిన శ్రీమతి రుచిత మేడం ను శాలువా తో ఘనంగా సన్మానించి సత్కరించినట్లు వెంకటచారి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగలక్ష్మి, నిరజ, మహేష్ తదితరులు శిక్షణ ఇచ్చినట్లు వెంకట్ చారి తెలిపారు. ఈ సందర్భంగా వెంకటచారి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాతనే తమ వృత్తిని గౌరవంచి అన్ని విధాల చైతన్య పరుస్తూ ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. కుల వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న విశ్వకర్మ లకు సమాజంలో సముచిత స్థానం కల్పించి ప్రాధాన్యత కల్పించిన ఘనత ప్రధాని నరేంద్రమోడీ కే దక్కుతుందన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

## -టిడిపి పట్టణ అధ్యక్షులు వాసాల సంపత్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ పిబ్రవరి 11**:కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో చెప్పిన విధంగా 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని టిడిపి పట్టణ అధ్యక్షుడు వాసాల సంపత్ డిమాండ్ చేశారు మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన వెంటనే మహిళలకు 2500 రూపాయలు, 2000 ఉన్న ఆసరా పింఛన్లు 4000. గ్యాస్ సిలిండర్ 300.సబ్సిడీ 200 యూనిట్ల ఫ్రీ కరెంటు ఇస్తామని నమ్మబలికిందని ఆయన పేర్కొన్నారు ఇప్పటికీ అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందడం లేదని అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు, డిగ్రీ చదువుకున్న యువతకు 4000 నిరుద్యోగ భృతి రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం ఇస్తానని ఇవ్వకపోవడం దారుణం అన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చెప్పి ప్రజలను పట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరంన్నర అయినా గాని వీటిపై ప్రభుత్వానికి ఊసే లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన పథకాలు అమలు చేయాలని లేని పక్షంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ మహిళా అధ్యక్షురాలు ఆర్. జయ, సుకన్య. పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి జూపాక సంధ్య, పారుపల్లి శీను, చోటు, అభిబ్, లక్ష్మణ్, భాగ్యలక్ష్మి, మంజుల, జ్యోతి, అహల్య రాణి, రాజేశ్వరి, పుష్ప, అరుణ, రాజేశ్వరి వరలక్ష్మి, రమ, సుగుణక్కలు పాల్గొన్నారు.

# జిల్లాలో విస్తరిస్తున్న బర్డ్ ఫ్లూ

**కామారెడ్డి ప్రజాబలం ప్రతినిధి:**బాన్స్ వాడ మండలం బోర్లామ్ లో ఒకే రోజు 8 వేల కోళ్లు మృతి చెందాయి. సుమారు 18 లక్షల నష్టం వాటిల్లింది. బాన్స్ వాడ, బీర్కూర్ నస్రుల్లాబాద్ మండలాల్లోని పౌల్ట్రీ ఫామ్ లలో కోల్లు భారీ గా మృత్యు వాత పడుతున్నాయి. ఆందోళనలో పౌల్ట్రీ రైతులు వున్నారు.

# నకిలీ సర్టిఫికెట్లతో టీచర్ ఉద్యోగాలు!

### అడ్డదారుల్లో దక్కించుకున్న కొందరు డీఎస్సీ అభ్యర్థులు
### వారికి ఒంట్లో వణుకు
### భరతం పట్టే పనిలో విద్యాశాఖ నిమగ్నం
### జిల్లాల్లో ఫేక్ బోనాఫైడ్స్ గుర్తింపు
### స్పోర్ట్స్ కోటాలోనూ బోగస్ ధ్రువపత్రాల సమర్పణ
### విద్యాశాఖ, డీఎస్సీ బోర్డుపై వెల్లువెత్తుతున్నవిమర్శలు
### 2008 డీఎస్సీ అభ్యర్థులకు 17లోగా అపాయింట్మెంట్

**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 11 (ప్రజాబలం)** ఖమ్మం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలు వుదీరిన తొలి ఏడాదిలో 11 వేల టీచర్ ఉద్యోగాలను భర్తీ చేయగా.. అందులో కొందరు అనర్హులు నకిలీ ధ్రువపత్రాలు సమర్పించి ప్రభుత్వ కొలువులు కొట్టేసినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే విషయాన్ని రాష్ట్ర ఇంటెలిజెన్స్ విభాగం సైతం ధ్రువీకరించినట్టు తెలిసింది. దీంతో దొడ్డిదారిన టీచర్ ఉద్యోగాలు సాధించిన వారి భరతం పట్టేందుకు ప్రభుత్వ ఆదేశాలతో విద్యాశాఖ అడుగులు వేస్తున్నది. పలు వురు అనర్హులు దొడ్డిదారిన ప్రభుత్వ వర్గాలను మాయచేసి ఉద్యోగాలు పొందినట్లు తృటిలో ఉద్యో గాలు మిస్సయిన డీఎస్సీ అభ్యర్థులు పెద్దఎత్తున ఆరోపించారు వారిలో వణుకు మొదలైనట్టు టాక్. గతేడాది రాష్ట్ర సర్కార్ మెగా డీఎస్సీ ద్వారా 11 వేల టీచర్ ఉద్యోగాలను భర్తీ చేసింది. 60 రోజుల్లోనే ఈ ప్రక్రి యను వేగంగా పూర్తిచేసింది. క్షేత్ర స్థాయిలో అధికారులు అభ్యర్థుల ధ్రువ పత్రాలను పరిశీలించకుండా ఉద్యోగా లు ఇచ్చారని విద్యాశాఖ, డీఎస్సీ బోర్డుపై ఆరోపణలు వెల్లువెత్తున్నాయి

**ఇంటెలిజెన్స్ నివేదికలతో గుట్టురట్టు**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగాలు భర్తీ చేయడంలో నిర్లక్ష్యం చేసిన విషయం తెలిసిందే. దీంతో, రేవంత్ రెడ్డి సర్కార్ మాత్రం ఏడాదిలోనే 55 వేల ఉద్యోగాలను భర్తీ చేసింది. అందు లో ప్రభుత్వ టీచర్ కొలువులు 11వేలు ఉన్నాయి. చాలా జిల్లాల్లో అర్హులకు వచ్చిన ర్యాంకుల ప్రకారం ఉద్యోగాల భర్తీ జరగలేదని, పలువురు డీఎస్సీ అభ్యర్థుల నుంచి ఫిర్యాదులు అందా యి. కొన్ని చోట్ల డీఎస్సీ అభ్యర్థులు ఆయా జిల్లాల కలెక్టర్లను నిలదీసిన ఘటనలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో ప్రభుత్వ వర్గాలు జోక్యం చేసుకున్నాయి. మెగా డీఎస్సీ లో చాలామంది ఫేక్ సర్టిఫికెట్లతో ఉద్యోగాల్లో చేరినట్టు ఇంటెలిజెన్స్ నివే దికలు ప్రభుత్వానికీ చేరాయి. దీంతో విద్యాశాఖ అధికారులు అప్రమత్తమై.. గత రెండు, మూడు నెలలుగా డిపార్ట్మెంటల్ విచారణ చేపట్టారు. కొత్తగా టీచర్ ఉద్యోగాల్లో చేరిన వారి వద్దకు వెళ్లి.. వారి సర్టిఫికెట్లను పరిశీ లిస్తున్నారు

**నకిలీ బోనాఫైడ్తో వెలుగులోకి..**

మెగా డీఎస్సీలో కొందరు ఫేక్ స్పోర్ట్ సర్టిఫికెట్స్ పెట్టి ఉద్యోగాలు పొందితే, మరికొందరు నకిలీ బోనాఫైట్లతో జాబ్స్ దక్కించుకున్నారని తేలినట్టు సమాచారం జిల్లాల్లో ఎక్కువగా నకిలీ బోనాఫైడ్ సర్టిఫికెట్ల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఇక మరికొందరైతే డీఎడ్, బీఎడ్ ధ్రువపత్రాలు సైతం నకిలీవి సృష్టించి వాటితో ఉపాధ్యాయ కొలు వులను సంపాదించారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు చేసేవారు సైతం ఫేక్ సర్టిఫికెట్లతో టీచర్ కొలువును దక్కించుకున్నారు. వీరే కాదు, ఈడ బ్ల్యూఎస్ సర్టిఫికెట్లలోనూ కొన్ని బోగస్ ఉన్నట్లు విద్యాశాఖ అధికారుల దృష్టికి రావడంతో క్షేత్ర స్థాయిలో అధికా రులు రంగంలోకి దిగి అభ్యర్థుల సర్టి ఫికెట్లను పరిశీలిస్తున్నారు. ఈ బాధ్యత లను జిల్లాలో ఉండే డిప్యూటీ డీఈఓలు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్ అధికారులకు విద్యాశాఖ అప్ప గించింది. ఇప్పటికే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు పొందిన వారి సర్టిఫికెట్లను హైదరాబాద్ పిలిపించుకుని విద్యాశాఖ అధికారులు బోనాఫైడ్ సర్టిఫికెట్ల విషయంలో కూడా ఆయా స్కూళ్లకు, కాలేజీలకు వెళ్లి ఎంక్వయిరీ చేస్తున్నారు. వారు చదివే సమయంలో ఆ స్కూల్ వుందా? లేదా.. ఉంటే దానికి అనుమతి ఉందా? లేదా అని వివరాలను సేకరిస్తున్నారు. ఎక్కడైనా చిన్న అనుమానం వచ్చినా.. కొత్తగా ఎంపికైన టీచర్లను వెంటనే పక్కన పెడుతున్నారు. ఈ ప్రక్రియ అంతా. స్కూల్ ఎడ్యుకేషన్ విభాగం అధికా రులు రహస్యంగా చేపడుతున్నారు

**ఎంఈఓలు, హెడ్ మాస్టర్ల సస్పెన్షన్..**

డీఎస్సీ-2024 ఎఫెక్ట్ ఇప్పటికే విద్యాశాఖ అధికారులపై పడింది. టీచర్ ఉద్యోగాల భర్తీ టైంలో సర్టిఫికె ట్లను సరిగ్గా పరిశీలన చేయలేదని ఆరోపణలు రావడంతో ఖమ్మం, హైద రాబాద్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాల్లోని ఎంఈవోలను, హెడ్ మాస్టర్లను ఆయా జిల్లా కలెక్టర్లు సస్పెండ్ చేశారు. అక్కడితో ఆగకుండా కొత్తగా నియమితులైన ప్రతి టీచర్ సంబంధించిన సర్టిఫికె ట్లను రహస్యంగా పరిశీలిస్తున్నారు. దీంతో టీచర్లకు, విద్యాశాఖ అధికారు లకు కంటి మీద కునుకు లేకుండా పోయింది. ఇప్పటికైనా అనర్హులను గుర్తించి వారి స్థానంలో అర్హులైన వారిని భర్తీ చేసి అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు

# సివిల్స్ అభ్యర్థులకు మాక్ ఇంటర్వ్యూలు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్పిబ్రవరి 11**పతిష్టాత్మక సివిల్ సర్వీసెస్ మౌఖిక పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థుల కోసం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శాంతి కుమారి పర్యవేక్షణలో మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో మాక్ ఇంటర్వ్యూలను నిర్వహించారు. సింగరేణి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం కింద సివిల్స్ ప్రిలిమినరీ పాసైన వారికి లక్ష రూపాయల ప్రోత్సాహం, మెయిన్స్ లోనూ విజయం సాధించిన వారికి మరో లక్ష రూపాయల ప్రోత్సాహాన్ని అందించిన విషయం తెలిసిందే. ఈ పథకంలో భాగంగానే ఇంటర్వ్యూలకు ఎంపికైన వారికి మాక్ ఇంటర్వ్యూలను నిర్వహించి వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఇందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మార్గనిర్దేశంలో సీనియర్ అధికారుల నేతృత్వంలో నమూనా మౌఖిక పరీక్షలను నిర్వహిస్తున్నారు. అభ్యర్థుల నుంచి వస్తున్న విజ్ఞప్తుల మేరకు గత 15 రోజుల నుంచి ఆన్లైన్ పద్ధతిలో మాక్ ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నారు. వీటిల్లో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, కామారెడ్డి ఎస్పీ శ్రీమతి సింధూ శర్మ ప్యానెల్ సభ్యులుగా వ్యవహరించారు.

మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, తెలంగాణ ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ ఫారూఖీ, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్యానెల్ లో మాక్ ఇంటర్వ్యూలు జరిగాయి. ప్యానెల్ సభ్యులు ఒక్కొక్క అభ్యర్థిని వివిధ అంశాలపై ప్రశ్నలు అడిగారు. అనంతరం తుది ఇంటర్వ్యూను ఎలా ఎదుర్కోవాలి ? అన్న అంశంపై పలు కీలకమైన సూచనలు చేశారు. ఆత్మ విశ్వాసంతో సిద్ధం కావాలని, సందేహాలను నివృత్తి చేయడానికి తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని భరోసా ఇచ్చారు. అభ్యర్థుల విజ్ఞప్తుల మేరకు రానున్న రోజుల్లో మరిన్ని మాక్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు.

ఈ సందర్భంగా మాక్ ఇంటర్వ్యూల్లో పాల్గొన్న అభ్యర్థులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తమను ప్రోత్సహించడం కోసం రెండు విడతలుగా ఆర్థిక సాయం చేయడమే కాకుండా ఇప్పుడు మాక్ ఇంటర్వ్యూలను నిర్వహించడం, అలాగే తెలంగాణ భవన్ లో ఉండటానికి ఏర్పాట్లు చేయడానికి ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# సి.ఎం రేవంత్ రెడ్డిని కలిసిన సునార్కర్ రాంబాబు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ పిబ్రవరి 11** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని హైదరాబాదులో ఆయన నివాసంలో మంగళవారం నేతకాని మహార్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సునార్కర్ రాంబాబు నేతకాని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్సీ వర్గీకరణలో భాగంగా నేతకాని కులస్తులకు న్యాయం చేసే విధంగా చూడాలని ఈ సందర్భంగా ఆయన కోరినట్లు తెలిపారు.

# చిరు ఫ్యాన్స్ కు పూనకాలే...

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** ఫిబ్రవరి 11,విశ్వంభర షూటింగ్ చివరిదశకు వచ్చేసింది.. పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నారు దర్శకుడు వశిష్ట. మరోవైపు విశ్వంభర పూర్తి కాగానే.. రెండు సినిమాలు లైన్లో పెట్టారు చిరంజీవి. అనిల్ రావిపూడి రేసులో ముందున్నారు.మే నుంచే ఈ కాంబినేషన్ సెట్స్పైకి రానుందని నిర్మాత సాహు గరపాటి క్లారిటీ ఇచ్చారు. సంక్రాంతికి సినిమా రిలీజ్ అంటూ కన్ఫర్మ్ చేసారు. చిరంజీవితో ఎప్పట్నుంచో సినిమా కోసం ప్లాన్ చేస్తున్నారు అనిల్.నిజానికి సంక్రాంతికి వస్తున్నాం కథ ముందుగా చిరుకే చెప్పారు అనిల్. అయితే అది మెటీరియలైజ్ కాలేదు. ఇప్పుడన్నీ కుదిరాయి.. బాస్తో పక్కా మాస్ సినిమా చేయబోతున్నారు అనిల్ రావిపూడి.విశ్వంభర విడుదలైన ఆర్నెళ్ళలోపే అనిల్, చిరు సినిమా కూడా రానుంది. అంటే ఫ్యాన్స్కు డబుల్ బొనాంజా అన్నమాట. 2025 సెకండాఫ్లో విశ్వంభర.. 2026 సంక్రాంతికి అనిల్ సినిమాలతో రానున్నారు చిరంజీవి.శ్రీకాంత్ ఓదెల సినిమా సైతం వచ్చే ఏడాదే రానుంది. నానితో ప్యారడైజ్ సినిమా చేస్తున్న ఓదెల.. దీని తర్వాత మెగా ప్రాజెక్ట్ను పట్టాలెక్కించబోతున్నారు. అంటే ఏడాదిన్నర గ్యాప్లోనే 3 సినిమాలతో రాబోతున్నారు మెగాస్టార్. పైగా మూడు కుర్ర దర్శకులతోనే..

# రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ వ్యక్తికి ఆర్థిక సహాయం



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జనవరి 11 :** మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలంలోని తాళ్లపేట గ్రామానికి చెందిన బోడకుంటి చిన్న రాయమల్లు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి,హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు మాజీ వైస్ యంపిపి ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ఫోన్ పే,గూగుల్ పే ద్వారా జమచేసిన 1,28,000/-(ఒక లక్ష ఇరవైఏనిమిది వేలు) రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేసిన తాజా మాజీ ఉపసర్పంచ్ పుట్టపాక తిరుపతి ఈ కార్యక్రమంలో పెరిక సంఘం అధ్యక్షుడు బోడకుంట కిషన్, ఆర్యవైశ్య సంఘం మండల ప్రధాన కార్యదర్శి అడ్డగూరి వెంకటేష్ నాయకులు ఇండ్ల నగేష్,లక్కాకుల రాజశేఖర్,ఎర్రం మల్లేష్,ముత్తె కుమార్,గోల్ల శ్రీకాంత్,అర్శం రమేష్,గోల్ల తిరుపతి, మొండి పాల్గొన్నారు మీరు చేసిన ఆర్థిక సహాయం రాయమల్లు ప్రాణం నిలబెడుతుంది అని ఆశిస్తూ ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

# తల్లిదండ్రుల ఆశయాలను విద్యార్థులు నెరవేర్చాలి

## జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవిబాబు

## ఘనంగా సాహితి జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు




**ఖమ్మం ప్రతినిది ఫిబ్రవరి 11(ప్రజాబలం)** ఖమ్మం స్థానిక బురాన్ పురంలోని సాహితి జూనియర్ కాలేజి 9వ వార్షికోత్సవం శనివారం ఐ ఎం ఎ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ముఖ్య అతిధిగా ఖమ్మం డి.ఐ.ఇ.ఓ కే.రవిబాబు , డి ఇ సి మెంబెర్ సింహచలం ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రిన్సిపాల్ వెంకన్న స్వాగతోపన్యాసంతో విద్యాసంవత్సరంలో సాధించిన ప్రగతి నివేదికను సమర్పించారు ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కె.రవిబాబు మాట్లాడుతూ.. విద్యతో పాటు నైతిక విలువలు బోధించాలని, చదువు తో పాటు క్రీడలు, ఇతర రంగాలలో కూడా ప్రావీణ్యం కల్పించి వారిని ఉత్తమములుగా తయారు చేయటానికి లెక్ష రర్స్, యాజమాన్యం పాటుపడాలని అన్నారు. సాంకేతిక రంగంలో వస్తున్నా విప్లవత్మాకమైన మార్పులకు




అనుగుణముగా అదునాతన పద్ధతులను అవలంభించి విద్యా బుద్దులు నేర్పించాలని సూచించారు. విద్యార్థులు మత్తుపదార్థాలకు బానిస కావద్దని మంచి భవిష్యత్ ను ఆగం చేసుకోవద్దని, విద్యా ర్థులందరు ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు కృషి చేయాలనీ, చదువు తో పాటు తమలో దాగి ఉన్న ప్రతిభను చూపాలని తల్లిదండ్రులను మోసం చేయద్దు అని వారి కష్టాలను తీర్చటం కోసం కృషి చేయాలి అని అన్నారు అనుకున్న లక్ష్యాల సాదన కోసం కృషి చేయాలని మొబైల్ ఫోన్ అనే మహామరి నుండి బయటకు రావాలి అని బండి నడిపేటప్పుడు జాగ్రతలు తీసుకోవాలని కష్టపడి ఇష్టంతో చదవాలని కోరారు ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు అతిథి చేతులమీదుగా మేమోంటో లను బహుకరించటం జరిగింది. కాలేజీలో సీనియర్ వాణిజ్య శాస్త్రం లెక్చరర్ అయిన పద్మారావును అథిదుల చేతులమీదగా సన్మానించటంజరిగింది ఈ కార్యక్రమంలో చైర్మన్ నాగేశ్వరరావు, సెక్రటరి కరస్పాండెంట్ శ్రీనివాస రావు, ప్రిన్సిపాల్ , డైరెక్టర్ కొండె వెంకన్న, డైరెక్టర్ తిరుపతయ్య, అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థిని, విద్యార్థులు పాల్గోన్నారు

# బాధితులకు సాయం అందించండి

విజయవాడ, ఫిబ్రవరి 11 మధ్యప్రదేశ్‌లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఏడుగురు తెలుగు యాత్రికులు మృతి చెందారు. ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. సచివాలయంలో మంగళవారం సెక్రటరీల సమావేశంలో పాల్గొన్న సమయంలో సీఎం చంద్రబాబుకు ఘటనపై అధికారులు సమాచారం ఇచ్చారు. ప్రమాదం జరిగి, హైదరాబాద్ వాసులు మృతిచెందడంతో చంద్రబాబు తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదానికి గురైన వాహనం నెంబర్ ఏపీ29 చి 1525 కావడంతో మినీ బస్సు ఏపీకి చెందినదిగా భావించారు. గాయపడిన వారిని సంప్రదించిన పోలీసులు వారిని హైదరాబాద్ వాసులుగా నిర్ధారించారు.తెలంగాణ లోని హైదరాబాద్ నుంచి ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాకు ఓ మినీ బస్సులో కొందరు భక్తులు వెళ్లారు. ప్రయాగ్ రాజ్ నుంచి భక్తులు తిరిగి వస్తున్న సమయంలో వారు ప్రయాణిస్తున్న మినీ బస్సు ప్రమాదానికి గురైంది. మధ్యప్రదేశ్ ప్రభుత్వం, అధికారులతో మాట్లాడి గాయపడిన వారికి అన్ని విధాలుగా సాయం అందేలా చూడాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఏడుగురు చనిపోయారని అందిన వార్తపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆ ప్రయాణికుల పరిస్థితి, వారికి అందుతున్న సాయంపై తనకు ఎప్పటికప్పుడు నివేదించాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు.

### అసలేం జరిగిందంటే..

హైదరాబాద్ లోని నాచారానికి చెందిన కొందరు భక్తులు 144 ఏళ్లకు జరుగుతున్న మహా కుంభమేళాకు వెళ్లారు. ప్రయాగ్ రాజ్ లోని త్రివేణి సంగమంలో ఏపీ వాసులు పుణ్యస్నానాలు ఆచరించారు. అక్కడి పూజలు చేసిన అనంతరం, పర్యాటక ప్రదేశాలు దర్శించుకుని తెలంగాణకు తిరుగు ప్రయాణమయ్యారు. ఈ క్రమంలో మధ్యప్రదేశ్ లోని జబల్‌పూర్ జిల్లాలోని ఔఊ-30పై సిహోరా సమీపంలో భారీ రోడ్డు ప్రమాదం జరిగింది. భక్తులు ప్రయాణిస్తున్న మినీ బస్సును ఓ ట్రక్కు ఢీకొట్టడంతో విషాదం నెలకొంది. ఈ ఘటనలో హైదరాబాద్‌కు చెందిన భక్తులు ఏడుగురు మృతిచెందగా, మరికొందరు గాయపడ్డారు. వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందగానే జబల్‌పూర్ కలెక్టర్, జిల్లా ఎస్పీ ఉన్నతాధికారులతో కలిసి ప్రమాదం జరిగిన ప్రదేశానికి వెళ్లి పరిశీలించారు. ఈ రోడ్డు ప్రమాదం వల్ల సిహోరా బైపాస్ వద్ద 10, 15 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ కావడంతో వేల వాహనాలు రోడ్డు మీద నిలిచిపోయాయి.

# తెలుగు రాష్ట్రాల నుంచి రాఘవ్ కు నిధులు

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** ఫిబ్రవరి 11 మ్యూజిక్ టీచర్‌గా కెరీర్ మొదలుపెట్టిన వీరరాఘవ రెడ్డి ఒక పద్ధతి ప్రకారం తన ప్లాన్ అమలు చేసేందుకు ప్రైవేట్ ఆర్మీని రెడీ చేసుకున్నాడు.. కోసలేంద్ర ట్రస్ట్ పేరుతో రామరాజ్యం ఆర్మీ ఏర్పాటు చేసి మొదటి స్లాట్‌లో 5 వేల మందిని రిక్రూట్ చేసుకోవాలని టార్గెట్‌గా పెట్టుకున్నాడు. 20 నుంచి 50 ఏళ్ల లోపు వయస్సు ఉన్నవాళ్లను రిక్రూట్ చేసుకుంటున్నాడు. కనీసం 5 కిలోమీటర్లు నడిచే శక్తి ఉండి తాను చెప్పించి చెప్పినట్టు చెస్తే చాలు.. అలాంటి వాళ్లకు జీతాలిచ్చి తన వెంట తిప్పుకుంటున్నాడు.రామరాజ్యంలో చేరిన వారికి ప్రతి నెల 20 వేల జీతంతో పాటు వసతి కల్పిస్తామని హామీ ఇస్తున్నాడు ఈ వీర రాఘవరెడ్డి. 350 రూపాయల రుసుముతో గత ఏడాది సెప్టెంబర్ 1నుంచి డిసెంబర్ 31వరకు కొన్ని రిజిస్ట్రేషన్లు కూడా చేశారు.. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఇప్పటి వరకు రామరాజ్యం ఆర్మీకి 1 లక్ష 20వేల 599 రూపాయలు విరాళంగా వచ్చాయి. ఐతే.. అంతకు కొన్ని రెట్లు మొత్తం దందాలతో లాక్కున్నట్టుగా అనుమానిస్తున్నారు. అందుకు పూర్తి ఆధారాలు సేకరించే పనిలో ఉన్నారు పోలీసులు. అఖీఖఅ సెక్షన్ 340ని న్యాయ వ్యవస్థలోని కొందరు నిర్లక్ష్యం చేశారని.. దీని ద్వారా ఆలయాలకు చెందిన లక్షల ఎకరాల భూములు కబ్జాకు గురవుతున్నాయని రామరాజ్యం ఆర్మీ ఏర్పాటు చేసిన వీర రాఘవరెడ్డి వాదనగా ఉంది. తానేదో హిందూధర్మం ఉద్ధరణకు పనిచేస్తున్నట్టు బిల్డప్ ఇస్తూ.. కొన్ని ఆలయాలకు వెళ్లి అక్కడి అర్చకుల్ని బెదిరించడం వాళ్ల నుంచి డబ్బులు లాక్కునే ప్లాన్‌లు వేయడం రాఘవరెడ్డికి పరిపాటిగా మారింది.- చిలుకూరు ఆలయ ప్రధానార్చకులు రంగరాజన్‌పై దాడితో ఒక్కసారిగా వీర రాఘవరెడ్డి వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఆయన ఇచ్చిన ఫిర్యాదుతో దాడి చేసిన బ్యాచ్‌ను గుర్తించి ఒక్కొకరినీ అరెస్టు చేస్తున్నారు.చిలుకూరు ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై దాడి కేసులో ప్రధాన నిందితుడు వీర రాఘవరెడ్డితో పాటు మరో ఐదుగురిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కి తరలించారు. వీర రాఘవరెడ్డిని 5 రోజులు కస్టడీ కోరుతూ ఉప్పరపల్లి కోర్టులో మొయినాబాద్ పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. దాడి చేసిన మొత్తం 25 మందిని గుర్తించారు.. వాళ్ల కోసం ఏపీలో తెలంగాణ పోలీసులు గాలిస్తున్నారు. రంగరాజన్‌పై దాడి కేసులో ౦1 వీర రాఘవరెడ్డి ఉన్నాడు.. ఇతను మ్యూజిక్ టీచర్.. ౦2 సాయన్న.. ఇతను ఓ మెడికల్ షాప్ ఓనర్. ౦3గా ఉన్న భూక్య గోపాలరావు డైలీ లేబర్‌గా చెప్తున్నారు.. ఈ కేసులో ౦4గా భూక్య శ్రీను ఉన్నాడు. అతను టైలర్.. మిగిలిన వారి వివరాలు తెలియాల్సి ఉంది.

# స్టాక్ మార్కెట్ క్రాష్...

ముంబై, ఫిబ్రవరి 11 దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలతో దేశీయ మార్కెట్లు వరుసగా నాలుగో రోజూ నష్టాలు చవిచూశాయి. దలాల్ స్ట్రీట్ స్టాక్ మార్కెట్ 5 రోజుల్లో తన మెరుపును పూర్తిగా కోల్పోయింది. సెన్సెక్స్, నిఫ్టీ రెండూ 3 శాతానికి పైగా క్షీణించాయి. మంగళవారం రెండు సూచీలు ఒకటిన్నర శాతం క్షీణతను చవి చూశాయి. మంగళవారం మార్కెట్ ముగిసేలోపు పెట్టుబడిదారులు రూ.10 లక్షల కోట్లు, ఫిబ్రవరి 4 నుండి రూ.17.76 లక్షల కోట్లకు పైగా నష్టపోయారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, స్టాక్ మార్కెట్లో ఈ క్షీణత జనవరిలో కంటే ఎక్కువగా కనిపించింది. ఫిబ్రవరి నెలలో సగం కూడా గడిచిపోలేదు. ఇప్పటికే 2,400 పాయింట్లకు పైగా క్షీణత కనిపించింది.ఇప్పుడు అతిపెద్ద ప్రశ్న ఏమిటంటే స్టాక్ మార్కెట్లో ఈ క్షీణత ఎందుకు కనిపిస్తోంది? కాబట్టి దీనికి సమాధానం ట్రంప్ బెదిరింపులే అంటున్నారు ఆర్థిక నిపుణులు. ట్రంప్ మొత్తం ప్రపంచానికి సుంకాల భయాన్ని చూపించి భయపెడుతున్నారు. దీని ప్రభావం ప్రపంచ స్టాక్ మార్కెట్లపై స్పష్టంగా కనిపిస్తోంది. భారతదేశం కూడా దీనికి అతీతం కాదు. ట్రంప్ ఇటీవల స్టీల్, అల్యూమినియంపై 25 శాతం అదనపు సుంకాన్ని విధిస్తున్నట్లు ప్రకటించారు. దీని కారణంగా స్టాక్ మార్కెట్ వేగంగా క్రిందికి కదులుతోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, స్టాక్ మార్కెట్ నరేంద్ర మోదీ, ట్రంప్ మధ్య సమావేశంపై కన్నేసి ఉంచుతుంది. దానిలో ఎలాంటి విషయాలు బయటకు వస్తాయి? ఆ తరువాత, స్టాక్ మార్కెట్ కదలికలో కొంత మార్పు సాధ్యమే అనిపిస్తుంది..!మంగళవారం స్టాక్ మార్కెట్లో భారీ క్షీణత కనిపిస్తోంది. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ కీలక సూచీ సెన్సెక్స్ ట్రేడింగ్ సెషన్‌లో 1,281.21 పాయింట్లు పడిపోయి, ఒక రోజు కనిష్ట స్థాయి 76,030.59 పాయింట్లకు చేరుకుంది. కాగా, ఒక రోజు ముందు సెన్సెక్స్ 77,311.80 పాయింట్ల వద్ద ముగిసింది. ప్రస్తుతం, అంటే మధ్యాహ్నం 2.15 గంటలకు, 1,116 పాయింట్ల క్షీణతతో 76,195.89 వద్ద ట్రేడవుతోంది.ప్రత్యేకత ఏమిటంటే ఫిబ్రవరి 4 నుండి స్టాక్ మార్కెట్ నిరంతర క్షీణతను చూస్తోంది. ఈ కాలంలో సెన్సెక్స్ 3.25 శాతం క్షీణతను చూసింది. మనం డేటాను పరిశీలిస్తే, ఫిబ్రవరి 4న సెన్సెక్స్ ముగిసిన తర్వాత, అది 78,583.81 పాయింట్ల వద్ద కనిపించింది. అప్పటి నుండి, ఇది 2,553.22 పాయింట్ల క్షీణతను చూసింది.

**నిఫ్టీ కూడా క్రాష్..!**

మరోవైపు, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ప్రధాన సూచిక నిఫ్టీ కూడా నష్టాల్లో కూరుకుపోతోంది. ట్రేడింగ్ సెషన్‌లో నిఫ్టీ 394.95 పాయింట్లు తగ్గి 22,986.65 పాయింట్లకు చేరుకుంది. కాగా, ఒక రోజు ముందు నిఫ్టీ 23,381.60 పాయింట్ల వద్ద ముగిసింది. మధ్యాహ్నం 2:15 గంటలకు నిఫ్టీ 362 పాయింట్ల లాభంతో 23,019.80 పాయింట్ల వద్ద ట్రేడవుతోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, రాబోయే రోజుల్లో నిఫ్టీ మరింత క్షీణించవచ్చు.నిఫ్టీలో ఈ క్షీణత 5 రోజులుగా కొనసాగుతోంది. ఫిబ్రవరి 4 నుండి, నిఫ్టీ నిరంతరం నేల చూపులు చూస్తోంది. ఈ కాలంలో నిఫ్టీ 3.17 శాతం పడిపోయింది. నిఫ్టీ డేటాను పరిశీలిస్తే, ఫిబ్రవరి 4న అది 23,739.25 పాయింట్ల వద్ద ముగిసింది. దీని అర్థం నిఫ్టీ 752.6 పాయింట్లు క్షీణించింది. ఇది మరింత కొనసాగే అవకాశం ఉంది.

**పెట్టుబడిదారులకు భారీ నష్టం..!**

స్టాక్ మార్కెట్ పతనం కారణంగా, స్టాక్ మార్కెట్ పెట్టుబడిదారులు భారీ నష్టాలను చవిచూశారు. పెట్టుబడిదారుల నష్టం బాఇ మార్కెట్ క్యాప్ పెరుగుదల లేదా తగ్గుదలపై ఆధారపడి ఉంటుంది. ఒక రోజు ముందు, బాఇ మార్కెట్ క్యాప్ రూ. 4,17,82,573.79 కోట్లుగా ఉంది. ట్రేడింగ్ సెషన్‌లో ఇది రూ.407 లక్షల కోట్ల దిగువకు పడిపోయింది. అంటే ప్రస్తుత ట్రేడింగ్ సెషన్‌లో పెట్టుబడిదారులు రూ.10 లక్షల కోట్లకు పైగా నష్టపోయారు. ఫిబ్రవరి 4 తర్వాత కాలం గురించి మాట్లాడుకుంటే, పెట్టుబడిదారులు 5 ట్రేడింగ్ సెషన్లలో ఇంకా పెద్ద నష్టాలను చవిచూశారు. బిఎస్ఇ మార్కెట్ క్యాప్ రూ.4,25,50,826.11 కోట్లుగా ఉంది. ఇందులో ఇప్పటివరకు రూ.17.76 లక్షల కోట్లకు పైగా నష్టం వాటిల్లింది.

# చినజీయర్ ను టార్గెట్ చేసిన వీరరాఘవ రెడ్డి

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 11** చిలుకూరు బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకులు రంగరాజన్ పై దాడి చేసారంటూ ఆరోపణలు,కేసులు ఎదుర్కొంటున్న "రామరాజ్యం" వీర రాఘవరెడ్డి గతంలో చేసిన వీడియోలన్నీ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. తమ ఆలయానికి కొచ్చే వాళ్ళ నుంచి "రామరాజ్యం " సంస్థకు సైనికులు వచ్చేలా ప్రభావం చూపాలని అలాగే ఆలయ భూములను ఆలయాన్ని తమకు అప్పజెప్పాలంటూ రంగరాజన్ పై దాడి చేశారనేది "రామరాజ్యం " వ్యవస్థాపకుడు వీర రాఘవ రెడ్డిపై ఉన్న ప్రధాన ఆరోపణ. ఈ విషయంలో ఇప్పటికే పోలీసులు అతడ్ని అదుపులోకి తీసుకున్నారు.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా "అనపర్తి " ప్రాంతానికి చెందిన వీర రాఘవరెడ్డి పై గతంలో కూడా పోలీస్ కేసులు నమోదు అయినట్లు చెబుతున్నారు. ఇప్పుడు రంగరాజన్ పై దాడితో ఒక్కసారిగా జనానికి తెలిసిన వీర రాఘవరెడ్డి గతంలో చేసిన వీడియోలన్నీ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. వాటిలో చిన్న జీయర్ స్వామిని కూడా టార్గెట్ చేస్తూ వీరరాఘవ రెడ్డి మాట్లాడిన వీడియో ఇప్పుడు తెరపైకి వచ్చింది." గోత్రాలను సంకరం చేస్తారా చిన్న జీయర్ "అంటూ వీడియో చేసిన వీర రాఘవ రెడ్డి అతిపెద్ద రామానుజ స్వామి విగ్రహాన్ని తెలంగాణలో ఏర్పాటు చేసిన చిన్న జీయర్ గోత్రాలను కలిపేస్తున్నారనేది "రామరాజ్యం" వీర రాఘవరెడ్డి ఆరోపణ. తన దగ్గరకు వచ్చే వారిని "రామానుజ " గోత్రీకులుగా చిన్న జీయర్ పిలుస్తారని దానివల్ల గోత్రాలన్నీ మారిపోతున్నాయని రాఘవ రెడ్డి వీడియో చేశారు. "మహిపాల" గోత్రానికి చెందిన తాము వివాహాలు చేసుకోవడానికి కొన్ని గ్రోత్రాలు ఉన్నాయని అలాంటిది చిన్న జీయర్ గోత్రాలన్నీ కలిపేస్తే ఎలా "

అనేది రాఘవరెడ్డి వాదన. మూడు నెలల క్రితం చేసిన ఈ వీడియో ఇప్పుడు తాజా వివాదం నేపథ్యంలో చూసేవాళ్ళు సంఖ్యను పెంచుకుంటోంది. దానితో " రామరాజ్యం " రాఘవరెడ్డి టార్గెట్ లో చిన్న జీయర్ స్వామి కూడా ఉన్నారా అని నెటిజెన్స్ చర్చించుకుంటున్నారు. ఈ వివాదంపై చిన్న జీయర్ స్వామి కూడా స్పందించారు. " రామ రాజ్యం " సాధించడం పెద్ద కష్టమేమి కాదని అందరూ తలుచుకుంటే సులభమే అని ఆయన అన్నారు. అయితే ఇలా హింసాత్మక ధోరణులతో సాధించేది రామరాజ్యం కాదని ఆయన హితువు పలికారు.

అసలు ఎత్తుగడ ఆలయ భూముల కోసమేనా? ఏపీ తెలంగాణలో కలిపి 27,800 గ్రామాలు ఉన్నాయని ఒక్కొక్క ఊరు నుంచి కనీసం ఒక్కొక్క సైనికుడు తనతో కలిసి వచ్చినా రామరాజ్య స్థాపన సాధ్యమంటూ వీర రాఘవరెడ్డి గత కొంతకాలంగా ప్రచారం చేస్తున్నాడు. ఆ కోణంలోనే ఆయన పలు వీడియోలు కూడా తన యూట్యూబ్ ఛానల్ లో పోస్ట్ చేసారు. అయితే ఆయన ప్రసంగాలను పరిశీలించిన వారు ఇదంతా ఆలయాల పేరుతో ఉన్న భూముల పై అజమాయిషీ కోసం దేవాలయాలపై ఆధిపత్యం కోసం వీర రాఘవ రెడ్డి చేస్తున్న ప్రయత్నాలని ఇందులో భాగంగానే చిలుకూరు బాలాజీ టెంపుల్ రంగరాజన్ పై ఈ నెల 7న బెదిరింపులకు పాల్పడ్డారని సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. ఇప్పుడు పోలీస్ పరిధిలో ఈ కేసు ఉండడంతో రానున్న రోజుల్లో మరెన్ని సంచలనాత్మక విషయాలు బయట పడతాయో అని సామాన్యులు ఎదురు చూస్తుంటే.. మరోవైపున హిందూ భక్తుల నుండి ప్రముఖుల నుండి రంగరాజన్ కు పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోంది. ఇలా దాడులకు దిగడం హిందూ ధర్మ లక్షణం కాదంటూ " రామరాజ్యం" వీర

# 30 మందిపై తేనెటీగలు దాడి..

## తీవ్ర గాయాలు

పెద్దపల్లి జిల్లా మంథని జూనియర్ కళాశాల మైదానంలో సుమారు 30 మంది కరాటే నేర్చుకునే పిల్లలు, వాకర్స్, క్రీడాకారుల పై తేనెటీగలు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డారు.కళాశాల మైదానంలో చెట్లపై తేనెటీగల స్థావరం ఉండగా, ఏమైందో ఏమో కానీ ఒకసారిగా తేనెటీగలు, కరాటే నేర్చుకోవడం కొరకు వచ్చిన బాలుడు పై దాడి చేశాయి. అదే సమయంలో చుట్టుపక్కల ఉన్నవారు బాలుడిని కాపాడడానికి ప్రయత్నం చేయగా వారిని కూడా తేనెటీగలు గాయపరిచినట్లు బాధితులు తెలిపారు.తేనెటీగల దాడిలో గాయపడిన వారిని వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

